శ్రీరస్తు

శ్రీమత్పరాభట్టారికాయై నమః

- తారకమ్ -

బ్రహ్మశ్రీ శ్రీమదజ్జాడాదిభట్ల నారాయణదాస
మహాకవి విరచితమ్

(సవ్యాఖ్యానమ్)

భావార్థదీపికా

వ్యాఖ్యాతా
బ్రాహ్మీభూషణ
రాంభట్ల లక్ష్మీనారాయణశాస్త్రి
విశాఖపత్తనమ్.

దాసభారతీ ప్రచురణలు-21

ప్రొఫెసర్ గెల్డ్నర్ మార్బుర్గ్ యూనివర్శిటీవారు శ్రీ నారాయణ
[illegible] శతకగ్రంథముపై పంపించిన అభిప్రాయముకూడ
ఇందు పొందుపరచబడినది.

జానంతి యన్న చంద్రార్కౌ జానతే యన్నయోగినః
జానీతే యన్న భర్గోఽపి తజ్జానాతి కవిః స్వయం.

[illegible] కావ్యం పీత్వాహం తృప్తమానసః
[illegible] తం కవిశేఖరమ్.

Year
1939

Prof. GELDNER
Marts Burg University.
West Germany.

[illegible] ప్రింటింగ్ ప్రెస్
[illegible] లైను,
[illegible]

భూమిక

సంగీతసాహిత్యములు రెండింటిని సమానస్థాయిలో [illegible]చు కొని సాక్షాత్కరించిన సరస్వతియే శ్రీ మదజ్జాడ [illegible] దాసు మహాశయుడు. వైణికశ్రేష్ఠునిగా, [illegible] పితామహునిగా లోకమాతని. [illegible] బహుభాషా [illegible] అతడు మహాపండితుడు మహాకవి. తత్వకవి. [illegible] సామాన్య వచోవిలాస సంతో[illegible] [illegible]

ఈ మహాకవి పెక్కు [illegible] [illegible] [illegible] ములోను రచించెను. అముద్రితములైన [illegible] [illegible] ంచి, సవరించి, ముద్రింపజేసి పారలౌకికమున [illegible] అతని కృతులయిన కాశీరామచంద్రశతకములు గూడ [illegible] [illegible] చింపబడినవి. పారశీకభాషనుండి సంస్కృతములోని [illegible] ంపబడిన "ఉమర్ ఖయ్యాం" అనుదానినే ఆ మహాకవియే [illegible] తెనుగున [illegible] ంచిరి. ఇంతవరకాతని గ్రంథము లేదో విధముగ [illegible] కం [illegible] కాని "సంస్కృతభాషలో రచింపబడిన "[illegible] మహా కావ్యముమాత్రము అల్లేయుండిపోయినది. మూలగ్రం[illegible] తెలుగు లిపిలోనికి ముద్రించినంత [illegible] ప్రయో[illegible] అనల్పకల్పనలతో, అపూర్వ [illegible] ప్రయోగములతో [illegible] రచింపబడిన ఆమహాకావ్య [illegible] గావిం[illegible] [illegible] [illegible] సర్వసమర్థుడైన సంస్కృతపండితుల [illegible] వనిని నెర వేర్పజాలరు. [illegible] తురా[illegible] "బ్రాహ్మీభూషణ శ్రీ కాంభట్ల [illegible] నారా[illegible] [illegible] కంట బడిరి. ఈమహాకార్యభారము వహింపుడని [illegible] [illegible] స్వాగతీకరించి, రెండుమూడు సార్లు గ్రంథము [illegible] [illegible] నాశ్రయించుకొని ఆశ్చర్యజనకముగ, "వ్రాసిన [illegible] [illegible] వ్యాఖ్యానము రచింపవలెను. సామాన్యగ్రంథము [illegible] [illegible] కించి త్కరము" అని భావించి సంస్కృతములోనే వ్యాఖ్యా[illegible] [illegible] చిరి.

అంతనాగక ప్రతిశ్లోకమునకు తెనుగున తాత్పర్యముగూడ వ్రాసి యచిరకాలములోనే నాకందించిరి. నా మనోరథము నెరవేరినదని సంతసించితిని. వ్రాతప్రతి నెలరోజులలోనే నాకందచేసిరి.

పిమ్మట, దీనిని 'కళాప్రపూర్ణ'-విద్వాన్-శ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రిగారికిచ్చి, దీనిపై వారి యభిప్రాయమునడిగితిని. వారుకూడ పరమానందభరితులై మంచి యభిప్రాయమును వ్రాసిరి. పిమ్మట "వ్యాకరణ సార్వభౌమ శ్రీ పేరి సూర్యనారాయణశాస్త్రి గారికి, "వ్యాకరణాలంకారచక్రవర్తి"-శ్రీ అప్పల సోమేశ్వరశర్మగారికి, "సాహిత్యాలంకార"-శ్రీమాన్-కోగంటి సీతారామాచార్యులవారికి నందించితిని. వారుకూడ మిక్కిలి సంతోషముతో మంచి అభిప్రాయముల నిచ్చిరి.

ఇట్లు, దాసభారతిని పరిపూర్తిగావించితి. ఇదియే చివరిగ్రంథము. చివరిదైననూ అన్నింటికంటె ముందుదనియే చెప్పవచ్చును.

సకల జగత్ప్రసిద్ధుడైన ఆ మహాత్మునికి ఈ మాత్రపు సేవ గావించితిని, నాజీవితము సార్థకమైనదని భావింతును.

ఇట్టి, గ్రంథమునకు వ్యాఖ్యానము వ్రాసిన బ్రాహ్మీభూషణులకు, దీనిపై సదభిప్రాయముల నొసంగిన కళాప్రపూర్ణులకు, వ్యాకరణ సార్వభౌములకు, వ్యాకరణాలంకార చక్రవర్తులకు సాహిత్యాలంకారులకు నాహృదయపూర్వక నమోవాకములు.

ఇట్టి బృహద్గ్రంథమును ముద్రించుటకై తగిన ఆర్థిక సహాయము నందించిన శ్రీ శ్రీ శ్రీ తిరుపతి దేవస్థానములవారికి నా మనఃపూర్వక నమస్సుమాంజలులు. దాసభారతీ పరిష్కరణలకు సహకరించిన శ్రీ బొల్లేపల్లి సత్యనారాయణరావుగారు కూడ అభినందనీయులు.

గుంటూరు

1-10-87

ఇట్లు

కర్రా ఈశ్వరరావు

దాసభారతీ పరిష్కరణకర్త.



దాసభారతీ ప్రచురణకర్తా: శ్రీ కర్రా ఈశ్వరరాయః

అచలితమైన దీక్ష హృదయమ్మున మెచ్చుచు దాసభారతీ
ప్రచురణకర్త ఈశ్వరుడు భావము నిర్మలవృత్తి చేకురం
త చతురతన్ సభాస్థలి విదండిక శాస్త్రపురాణభక్తి భా
షి చనదు పేరుగా, కడు కడింది యశోధన జీతదారయున్.

- ప్రతిజ్ఞా -



అస్మిన్గ్రన్థే శ్లోకేషు పాదపూరణ ప్రయోజనక పద మనుపసర్గస్య వోపసర్గ సమానాకారస్య పునరుక్తి రప్రసిద్ధోపసర్గ ఉతాప్రసిద్ధోపసర్గ సమానాకారో భిన్నలింగవచన పదమపి లోకాతీత పదార్థవాచక శబ్దో పినా ద్ధాతోః ఘటితం నాస్తి. లఙ్. లఙ్. లిట్ లోట్ ఇతి క్రియాస్త్వేకశః ప్రథమ ద్వితీయ తృతీయ సర్గేషు ద్వితీయ తృతీయ సర్గయో ర్భూతార్థేతర క్రియావాచక తిఙన్తరూపం నాస్తి. పాణినీయ సూత్రాణా మవైదికానా ముదాహరణ మేతత్కావ్యమ్.

ప్రతిన



ఈ తారకయను గ్రంథము నందలి శ్లోకములందు, పాదపూరణమే ప్రయోజనముగాఁగల తు-హి-చ-స్మ-హ-వై అనుపదములుండవు. ఉపసర్గములకుగాని, వానితో సమానమైన రూపముగల పదములకుగాని, పునరుక్తులు లేవు. అప్రసిద్ధములగు నుపసర్గలుగాని, యప్రసిద్ధములై యుపసర్గలవలెఁ గనబడు పదములుగాని, లేవు. భిన్నలింగములును, భిన్నవచనములును గల యుపమానములుండవు. లోకాతీతములైన వస్తువులను చెప్పు శబ్దములు లేవు. ఒక్క ధాతువుతోఁ గూడిన పదములు గలవు. ఒకటి రెండు మూఁడు సర్గలందు వరుసగా లఙ్ లఙ్ లిట్ క్రియాపదములు వాడఁబడినవి. రెండు మూఁడు సర్గలందు భూతకాలమును బోధింపని క్రియాపదములు లేవు. ఈ కావ్యము వైదికేతరములగు పాణినీయసూత్రములకు నుదాహరణము.

కథా సంగ్రహము



భరతవర్షమున వింధ్యపర్వతమునకు దక్షిణముగఁ బంచనది ప్రవహించుచున్నది. తన్నదీతీరమున సంశ్రితకల్పమను పేరుగల యొకగ్రామమున్నది. అందు విద్వాంసుఁడు తపోధనుఁడునగు మహేశ్వరుఁడను బ్రాహ్మణోత్తముఁడు గలఁడు. అతని భార్యయు నాతనివలె విదుషీమణి. పతివ్రత. సన్మార్గగ్రాహిణి. ఆ పుణ్యదంపతుల సంతానములోఁ గనిష్ఠ పుత్రుఁడు వరదేవతాంశమున జన్మించెను. ఆ బాలుఁడు మాతృగర్భమందు వసించుకాలమందే, దేవతలా భగవద్గాత్రుని నుతించి, వాని యవతారప్రయోజనమును విని యానందించిరి. ఆ బాలునిపేరు తారకుఁడు. ఆతఁడు సార్థకనాముఁడు.

ఆ తారకుఁడు బాల్యమందే తన సహజప్రజ్ఞాపాటవమునఁ బ్రతిభావంతుఁడై, యా గ్రామమునకు సమీపముగా నున్న విబుధనగర మాహాత్మ్యమును వృద్ధులవలన విని, యొకనాఁడా పట్టణమును బ్రవేశించెను, తన నిశితమనీషా మహిమంబున నాపత్తనమందలి యనాచారములను గ్రహించి, యిప్పుడీపత్తనమునఁ బూర్వపు వైభవమంతరించి, దురాచారములు ప్రబలి యున్నవని చింతించెను.

ఒకనాఁడాతఁడటునిటుఁ దిరుగుచు రాజోద్యానసమీపమున కేఁగి, యన్యాపదేశముగ నానగరచరిత్రమును గూర్చి మధురముగఁ బాడుకొనుచుండెను. అదే సమయమున నా యుద్యానవనమున విహరించుచున్న రాజకుమారుఁ డాగానమునకు, నాపద్యములందలి యర్థవిశేషమునకు ముగ్ధుఁడై, తనభటునిద్వారా యా తారకుని బిలిపించి, నవయౌవనముతో జగన్మోహనాకారముతో నున్న యా తారకుని జూచి, పరమానందభరితుఁడై, యాతని నాదరించి, తన తండ్రికడకుఁ దోడు

కొనిపోయి, వానిని దన దండ్రికిఁజూపెను. అవ్వృభువుకూడ, ఁదారకుని గానమాధుర్యమునకుఁ గవితాధారకుఁ గల్పనాశక్తికి, దివ్యరూపమున కుఁ బరవశుఁడై, తన కుమారునితో పాటాతనిని తనసౌధమున నుండ నియమించెను. కొలఁదికాలములోనే యీ తారకరాజకుమారు లిరువురును బ్రాణమిత్రులయిరి. వారిరువురును మాసము దినములలోనే యన్ని దేశభాషలను, ఆదేశములందలి యాచారములను, సుకరముగ గ్రహించిరి. గురూత్తముల కడకేగి వారివలన నన్నివిద్యల రహస్యముల నెఱింగిరి. ఇట్లు సకలకళాపరిపూర్ణులై సర్వవిద్యావిశారదులై వారిరువురును, స్వతంత్రజీవనమును గావింప సంకల్పించి, రాజానుమతిని సార్వభౌమనివాసస్థానమైన పాశ్చాత్యదేశమున కొకదినమునఁ బోవ నిశ్చయించుకొనిరి,

ధూమనౌకలో సముద్రమునఁ బ్రయాణముఁ గావించుచు, వారి రువురు నందలి వింతలను జూచుచు [illegible] గొలదిదినములకుఁ బాశ్చాత్య దేశమందలి చంద్రద్వీపమునుఁ జేరిరి. క్రమముగ నాద్వీపమందు చంద్రకాంతానదీతీరమందున్న చంద్రమతి యను రాజధానిని జేరిరి.

అచ్చట తమ్ము ప్రజ్ఞాకౌశలములచేఁ బ్రజల యాదరము నార్జించు కొని, మంచిసమయమున చంద్రద్వీపసార్వభౌముని దర్శించిరి. ఆ చక్ర వర్తియు, వీరి ప్రవర్తనాదికమును జక్కఁగఁ బరిశీలించి, వీరి యమా నుష కృత్యముల కానందించి వీరిని తన సైన్యమున కధిపతులనుగాఁ జేసెను. మాసముదినములయిన పిదప నొకనాఁడు సార్వభౌమునిసోదరుఁ డొకచోట శత్రువులచే నాక్రమింపఁబడి నిర్బంధితుఁడయ్యెనను విషాద వార్త హఠాత్తుగ వినఁబడెను,

అంత వీరిరువురును [illegible] సమర్థ మైన సైన్యమును [illegible] శత్రు వుల రహస్యములను [illegible] వారి [illegible], వారిని సర్వ

నాశన [illegible] [illegible] బంధ [illegible] క్తు గావించి. యా శత్రు సేనాధిపతి [illegible]

విజయ [illegible] రాజధా [illegible] సార్వభౌముఁడు సకలవైభవములతో [illegible] తన సోదరునితోట నా [illegible] యానందించెను. మఱు నాఁడు [illegible] వానికి ధర్మాధికా [illegible] తన ప్రాణమిత్త్రునిఁగ బహిర్గతించెను, [illegible] వివాహముఁ గావించి భరతవర్ష సార్వభౌ [illegible] తన సోదరునితోఁ జెప్పి, [illegible]

తా [illegible] ప్రతిజ్ఞా [illegible] స్వీకరింపఁబడిన వివాహసమునధిష్ఠించి, నూతనదంపతులును, తా [illegible], [illegible] రాజుతోఁ గూడి, త్వరితముగ [illegible] రాజపుత్త్రిని సకల భారతవర్ష [illegible] సార్వభౌ [illegible] పట్టాభిషిక్తుఁ జేసి సార్వభౌమ సోదరుఁడు [illegible] రాజపుత్త్రుఁడు సార్వభౌముఁడై నిరాతంకముగ రాజ్యమేలెను. తాపసుఁడు గూడ మిత్త్రునిచే గౌరవింపఁబడి గృహస్థుఁడై సన్తానవంతుఁడై సుఖ [illegible] డెను.



రచయితా : శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసః

అహో ఽహం తు చతుర్ముఖః త్వమపి మా హేతోన్ముఖీ చుంబసి
పంచాస్యో ఽనంత ముఖం కథం త్వమపి మాం చుంబేరితి వ్యాహరన్
శ్రీ నారాయణదాసతా ముఖగతం దృష్ట్వైవ వాక్ క్రీడితా
తద్వక్త్రప్రతిభా మహోజ్జ్వల మతి స్సోయం కవీనాం [illegible]

బ్రహ్మశ్రీ ఆ. నారాయణదాసుగారిమీద

ఆచార్య : యస్వీ జోగారావుగారి పద్యము

నాయవి నాల్గు మోములవునా యెటు ముద్రిత, దంచు నల్వయూ
హ్యాయముగా హసింపఁగ 'అనంతముఖున్ నను నెట్లు ముద్రితం
బోయెదొ; యంచు జెల్వనగ - 'ముద్రితదేవ్ గను' మంచు నల్వ నా
రాయణదాసు గాఁగఁ దరిపినందు సరస్వతిదేవి ననుప్రహసత్.

కవి వ్యాఖ్యాతృ సన్నిహిత సంబంధము



కవిగారిది	సువర్ణముఖీ నదీతీరము.
వ్యాఖ్యాతది	వేగవతీ నదీతీరము.
వారి గ్రామము	అజ్జాడ
వీరి గ్రామము	గుడివాడ
వారింటి పేరు	ఆదిభట్లవారు
వీరింటి పేరు	రాంభట్లవారు
వారి పేరు	సూర్యనారాయణదాసు
వీరి పేరు	లక్ష్మీనారాయణశాస్త్రి
వారు	హరికథా పితామహులు.
వీరు	బ్రాహ్మీభూషణులు.
వారు	హరికథాప్రవచన పటువులు
వీరు	పురాణ ప్రవచన సమర్థులు
వారు	స్వతన్త్ర జీవనులు
వీరు	అస్వతన్త్ర జీవనులు
వారు	మహాకవులు
వీరు	అనువాదకులు
వారు	ఆటపాటమాటల మేటి
వీరు	ఉపన్యాసక మూర్ధన్యులు
వారు	జగద్గురువులు
వీరు	ఆచార్యపర్యులు
వారు	పేరూరు ద్రావిడులు
వీరును	పేరూరు ద్రావిడులే
వారు	తాతలు
వీరు	మనుమలు

వ్యాఖ్యాత్రు మాతామహులు, మహాకవిదాసుగారు అక్క చెల్లె
లు గారలు. కాన మాతామహుని కావ్యమునకు దౌహిత్రుని వ్యా
ఖ్యానము. ఇదియే కవి వ్యాఖ్యాత్రు సన్నిహితసంబంధము.

కవి సర్వజ్ఞుఁడు. వ్యాఖ్యాత కించిత్ జ్ఞుఁడు.

మాయోపహిత చైతన్యము ఈశ్వరుఁడు. ఆ ఈశ్వరునకుమాయ
అధీనమైయుండును. అవిద్యోపహిత చైతన్యము జీవుడు. ఈజీవుఁ
మాయకుబద్ధుఁడై యుండును, కాని యీ జీవేశ్వరులిద్దరును మాయ
కల్పితులే, ఉపాధిభేదముచే భేదముగాని వాస్తవిక భేదములేదు
ఉపాధి నశించిన మిగిలినదాత్మయే కదా!

కావున పై వారిరువురకును బాహ్యలక్షణములను విడిచి
నారాయణత్వము సమానమే.

కావ్యప్రశంస

తారకము మహాకావ్యము. రచయిత మహాకవి. హరికథా పితామహుఁడు. వాగ్గేయకారకుఁడు. లయబ్రహ్మ. ఆటపాటలందు మేటి. పూర్ణపురుషుఁడు. శ్రీ మదజ్జాడాదిభట్ల నారాయణదాస మహోదయుఁడు, సకలకలాప్రపూర్ణుఁడు.

పరిమాణములోఁ జిన్నదయ్యును ప్రౌఢతలో మిక్కిలి మిన్నయీకావ్యము. ఇందు భారవికవి యర్థగాంభీర్యము, మాఘకవి సర్వంకష పాండిత్యము, శ్రీహర్షుని గ్రన్థగ్రన్థి విన్యాసములును సర్వతోముఖముగఁ గానవచ్చును.

ఇది, భాషాపరిణతిలో, భావవిన్యాసములో, నలంకారచమత్కృతిలో, ధాతుప్రయోగపద్ధతిలో సర్వోత్కృష్టమై నానృతోదర్శనీయమై యున్నది.

ఆలంకారికులు నిర్దేశించిన మహాకావ్యలక్షణము లిందన్నియు పరిపక్వములై యొప్పుచున్నవి. ఒకటి రెండు తప్ప సర్వరసము లిందు సరసమధురముగ నిరూపితములు. ఇదియాఖ్యానము. రాజపుత్రుఁడు నాయకుఁడు, తారకుఁడు ప్రతినాయకుఁడు. ఇదియొక అమూల్యకావ్యబంధము. దీనికిదియే సాటి.

మహోపకార స్మృతిః

"వ్యాకరణ సార్వభౌమ"
పేరి సూర్యనారాయణశాస్త్రి
రాజమహేంద్రవరము
1-3-1984

గురవే సర్వలోకానాం భిషజే భవ రోగిణామ్
నిధయే సర్వ విద్యానాం దక్షిణామూర్తయే నమః.

శ్రీమద్భారతీయాలంకారికాణాం మూర్ధన్యః, సకలదార్శనికసిద్ధాన్తవేత్తా, జగన్నాథ పణ్డిత నరేన్ద్రః రమణీయార్థ ప్రతిపాదకశ్శబ్దః కావ్య, మితి కావ్యలక్షణం వ్యరూపయత్. ఇదమేవ లక్షణముద్యతనైరాద్రియతే. తస్యచలక్షణస్య శ్రీమతాం జన్మసిద్ధ సకలవిద్యానాం పుంభావ సరస్వతీనాం సర్వవేదవేదాఙ్గశాస్త్రార్థపారదృశ్వనా మజ్జాడాదిభట్ట నారాయణదాస మహాకవీనాం ప్రబన్ధాస్సర్వాత్మనా ఉదాహరణం భవితుమర్హన్తి. యతఃపణ్డితరాజేన కావ్యస్య తద్ఘటనానుకూలశబ్దార్థోపస్థితి రూపా కవిగతా కేవలా ప్రతిభా కారణత్వేన ప్రత్యపాది. తేనైవ మహాశయేన దేవతా మహాపురుష ప్రసాదాది జన్యమదృష్టం ప్రతిభాయా హేతుత్వేన ప్రాదర్శిచ. నారాయణదాస మహోదయానాం వినైవ గురోస్సకాశాదధ్యయనం వరదేవతా ప్రసాదజన్యేన అదృష్టేనవ కావ్యకరణానుకూలా ప్రతిభా సముదపాది. ప్రతిజ్ఞాతఞ్చ నారాయణదాసమహాకవినా స్వీయ తారక కావ్యప్రారమ్భే.

"స్వభావ పాండిత్యబలేన కుర్వే" ఇతి ఏవమేవ కాశీశతకేపి.
"వ్యరచీత్థం మయా కాశీశతకం నైజధీమతా
శ్రీనారాయణదాసేన కవితాగాన శాలినా" ఇతి.

యద్వశేన ఏతే మహోదయా న్యాయవ్యాకరణాలఙ్కారవేదాన్తమీమాంసాది శాస్త్రపారదృశ్వనామపి విస్మయజనకాన్ నవరసభరితాన్

ప్రబంధరాజాన్ నిరమాసిష్ట. తేచ ప్రబన్ధా ఆంధ్ర, ఆంగ్ల, సంస్కృత భాషాసు విరాజన్తే. తద్గ్రన్థావలోకనే శ్రీమతాం మహాకవీనాం కియతీ వ్యాకరణమర్మజ్ఞతా? కియతీ అలంకార విన్యాసపద్ధతిః? కియద్వా వేదాన్తశాస్త్ర వైదుష్యమ్? కీదృశో వా భారతీయమతకులాదితత్త్వేషు విశ్వాసః? కియాన్వా భావావిష్కరణ పథః? కియద్వా వ్యంగ్యార్థ ప్రకాశనమ్? ఇత్యాది. సర్వం స్పష్టీభవతి విశ్వేషాం విపశ్చి దపశ్చిమానామ్.

ఏవం స్థితే మహాత్మనశ్చరితే "తదీయ ప్రబన్ధానాం మధ్యే తారకాఖ్యం మహాకావ్యంప్రతి కిఞ్చిదవలోకయామః - పాణిని మహర్షిణాలౌకికానాం వైదికానాఞ్చ శబ్దానాం సాధుత్వంప్రతిపాదితమ్. తేషాం మధ్యేలౌకిక శబ్దానాంసాధుత్వ ప్రతిపాదకానియాని సూత్రాణి తేషా ముదాహరణతయా కావ్యమిదం మయా నిర్మీయతే. ఇతి ప్రతిజ్ఞాఽకారి. "అనేన జ్ఞాయతే' ఇదం కావ్యం వ్యాకరణశాస్త్రోదాహరణ భూతమితి. సాచ ప్రతిజ్ఞా పఞ్చసర్గాత్మకే అత్రకావ్యే సాకల్యేన మహాకవినా నిర్వ్యూఢా. పాణినీయే సనాదయః-12 వికరణాః-28, లకారాః-10, తజః-18, కృతః ప్రాయేణ శతం-100 సుపః-21 టాబాదిస్త్రీ ప్రత్యయాః-9 తద్ధితాః ప్రాయేణ ద్విశతం-200 ఇత్యాహత్య అష్ట విధాః ప్రత్యయా తృతీయచతుర్థపఞ్చమాత్మకే ఽ అధ్యాయత్రయే పాణిని కవినా ఉపాదిశ్యన్త.

ఏతేషాం ప్రత్యయానాం ప్రకృత్యా సంయోజనే ప్రయోగార్హా శ్శబ్దా నిష్పాద్యన్తే. ప్రకృతిశ్చ ధాతు ప్రాతిపదికరూపేణ ద్వేధా ప్రాదర్శి మునినా" ప్రకృతిప్రత్యయ సంయోజనేఽపేక్షితం కార్యజాత మతిరిక్తమధ్యాయ పఞ్చకంబోధయతి. నిరుక్తాష్ట విధ ప్రత్యయాన్తైర్నిష్పన్న శబ్దా అత్రకావ్యే ప్రాదర్శిషత, తేషాం సర్వేషాం శబ్దానామత్ర ప్రదర్శనే పౌనరుక్త్యభియా విరమ్యతే, పరన్తు ఇదమేక మవశ్యం వక్తవ్యమస్తి-వ్యాకరణ శాస్త్రే

లిజ్ ప్రకియా బహులా దురవగాహాచ, తత్రాపిలుజ్, లిటోః ప్రక్రియా దుర్ధరా దురవబోధాచ "భూతే కాలే లుజ్" అనద్యతన భూతేలజ్, భూతానద్యతన పరోక్షేలిట్ ఏషా ప్రకిరయా అతిక్లిష్టేతి మన్యానా స్తత్ప్రియోగేణైవ మమ పాణ్డిత్య ప్రకర్షావిష్కరణ మావశ్య కమిత్య వగచ్ఛన్తశ్చ నారాయణాచార్య మహాకవయః ప్రాథమికేసర్గత్రయే లుజ్, లజ్, లిడంతాని శబ్దరూపాణి ప్రాయుజ్ఞత ఇతి తైః ప్రథమత ఏవ ప్రతిజ్ఞా కృతా.

1. సర్గే, లుఙ్ ప్రయోగాః

పాణినీయే-లుజి శబ్దాద్యాకారాదతయా లాఘవేన క్రియా నిర్వహణాయ 'చ్లి' ప్రత్యయో విశేషేణ విహితః సచ క్వాపి నశ్రూయతే. తస్యస్థానే పఞ్చ ప్రత్యయా ఆదేశా ఉకితాః.

1. చ్లేః సిచ్ - ఏష్వ చ అనేకధ విపరిణమితః

(1) క్వచిల్లుగాదినా లుప్తః

శ్లో. 1. పసర్గే 20. అభూత్ 28. అగాత్ 32. అశక్త.

(2) క్వచిత్తస్య ఇడాగమః-

శ్లో, 1-18 అరోచిష్ట, 36. అలోకిష్ట-4 అజనిష్ఠాః 31 అకటీత్.

(3) క్వచిదిడ భావః-

శ్లో. 1-4 అవాత్సీత్ 8 అన్వసార్షీత్

(4) క్వచిత్సిచ ఇట్ ధాతోఃసక్

శ్లో, 1-54 అహాసీత్

2. క్సోఽపవాదతయా చ్లేశ్చ్లిణ్

శ్లో. 1-7, అనాయి 10 అభ్రాజి

3. తథా, చజ్

శ్లో. 1-18 అజీజనః 58 అ॰ [నుదత్, అచ[కిశత్

4. తథా అజ్

శ్లో. 1-30 అవ [ప్తత్ 9 అశ [ఀత్ 30 అరుదత్

5. తథా శ్లో౽పి విహితః పర స్తు స [వకృతే నోవ యుయుజే.

3. సర్గే లి[ట్ప్ర]యోగాః

ధాతోః స్వైయత్యేన ద్విత్వం లిటివ్యథాయి
త[త విచిత్రాః [వకియాః కల్పితాః

1) లిటి పరతః క్వచిత్ 'ఆమ్' వికరణః లిటోలుకి తతః లిజ్పరకాణాం కృభ్వస్తీనా మను[పయోగః

సర్గ-1 శ్లో-1 కోలాచ[కతుః 2. [పబోధయామాస 3. వైద్యా మాస ఏషు ఆమన్తం భిన్నం పద[మి]స్గ్యుమ్.

2) ఆకారాన్తధాతోః పరస్మైప [ద] [లి]టి 3 ఔకారః

4శ్లో. అన్తర్దధౌ 7. ఆబభౌ [..] [..]ధితస్థౌ

అన్యత్ర అకారః 6. జగామ [..] [..]

ఆత్మనే పదే ఏకారః 2 నిన్యే

3. అదధాతోః 'ఘస్లాదేశః' స. 1-20 జఘాస

శ్రీమతాం మహాకవీనామేష స్వభావః- యత్ స్వపరిచితానాం పదార్థానాం తత్స్వరూపేణైవ స్వకావ్యేషూప నిబంధనమ్. తేచ పదార్థాః లౌకికాః శాస్త్రైకగమ్యా వా భవన్తునామ. తత్రాపిద్వయీ గతిః స్వాభ్యస్తానాం శాస్త్రాణాం తద్రూపేణైవ ప్రదర్శనేన స్వకావ్య శోభా జననమిత్యేకా రీతిః. శాస్త్రార్థాన్ స్వస్వరూపేణాప్రదర్శ్య కేవలం తద్విషయ సంయోజనమాత్రేణ కావ్యస్య శోభాజనన మిత్యన్యా రీతిః

ఆద్యారీతి: మురారి శ్రీహర్షాదేః అన్యారీతిః కాళిదాసాదేః ఆద్యాంరీతిం పరిశీలయామః. అనర్ఘరాఘవే" - శూర్పణఖామాల్యవతోస్సంవాదే "నహిస్థానివద్భావేన జహాతి క్షత్రియత్వమ్" చంద్రోదయవర్ణనే 'జయతి జనికర్తుః ప్రకృతితా".

శ్రీహర్షం పశ్యామః.

1) సమవాయి కారణగుణాః కార్యేసంక్రామన్తిన, నిమిత్తకారణగుణా।
ఇతినైయాయిక సమయః, వ్యభిచరితో వా? ఇత్యుత్ప్రేక్షతే
దమయన్తీ స్తనవర్ణనే,

కలశే నిజహేతుదణ్డజః కిముచక్రభ్రమకారితాగుణః,
సతదుచ్చ కుచౌభవన్ ప్రభాఝర చక్రభ్రమ మాతనోతి యత్,
చక్రభ్రమః - చక్రస్యభ్రమణమ్ చక్రవాక భ్రాన్తిశ్చ.

2) అధరబిమ్బ మిత్యాదయ ఉపమితసమాసా అసమర్థా ఇతి, ఉపమానాని సామాన్యవచనైః ఇతి సూత్రేమహాభాష్యకారీయ సిద్ధాన్తోవిలసతి. తత్రచ హేతుః సాధారణధర్మస్య ఉపమానోపమేయయోరుభయత్రాపి శాబ్దాన్వయేన ఉపమేయస్య సవిశేషణత్వేన అసామర్థ్యమేవ. ఏవంస్థితే 'అధరబిమ్బ' మిత్యత్ర అధరం బిమ్బమివేతి కిమర్థ మసామర్థ్యేపి సమాస స్వీకరణమ్? అధరం బిమ్బం యస్మాదితి వ్యధికరణ బహువ్రీహిణా తస్య సమర్థత్వమేవ సిద్ధ్యతి. లోకే ఉపమానభూతం బిమ్బఫలం బైమ్బ్యధరోష్ఠాత్ అధరం=నీచ మితి కావ్యశాఖాపి సమ్భవతీతి వర్ణయతి శ్రీహర్షః.

"అధరం కిల బిమ్బనామకం ఫలమస్మాదితి భవ్యమన్వయమ్
లభతేఽధరబిమ్బ మిత్యదః పదమస్మార దనచ్ఛదం వదత్.

తమో నాతిరిక్తః పదార్థః. కిన్తు తేజోఽభావరూపమేవ. నీలం తమ
శ్చలతీతి ప్రతీతిః దీపాపసరణోపాధికే భ్రాన్తిరేవ. ఇతి వైశేషిక
సిద్ధాన్తః. తమువనిబధ్నాతి శ్రీహర్షః.

"ధ్వాన్తస్య వామోరు విచారణాయాం వైశేషికం చారుమతం
మతం మే.

ఔలూకమాహుః కిల దర్శనం తత్ క్షమం తమస్తత్త్వ నిరూపణాయ

కణాద శాస్త్రస్య వైశేషికమితి, ఔలూకమితి వ్యవహారః, తదపి
యచ్చక్షుః పదార్థాన్ విశేషరూపేణ గృహ్ణాతి తదేవోత్కృష్టం
ఖలు. తచ్చ దివాన్ధస్య చక్షుః రాత్రౌ వామయోరూర్వోః
విశేషేణ చక్షుషా ప్రత్యక్షీకరణం సర్వాభిమతమితి సార్వజనీన
స్సముదాచార ఇతి కావ్యశోభా. ఏషాచ వామోరు పదేన ధ్వన్యతే
కవినా.

ఏవం నారదం ప్రతి ఇన్ద్రస్యవచనే ఉపేన్ద్రస్య జైమిని మునిత్వముప
దీతమితి వర్ణయతి కవిః.

"విశ్వరూప కలనాదుపపన్నః తస్య జైమిని మునిత్వముదీయే
విగ్రహం మఖభుజామసహిష్ణుః వ్యర్థతాం మదశనిం సవినాయః"

జైమినిర్మహర్షిః విశ్వరూపాణి = మీమాంసా సూత్రాణి రచయా
మాస. ఉపేన్ద్రోఽపి విశ్వరూపాణి = దశావతారాన్ దధార.
జైమినిః దేవానాం శరీరాది పఞ్చకం నిషేధ నవమే, 'వజ్ర
హస్తః పురన్దరః' 'సహస్రాక్షో గోత్రభి ద్వజ్రబాహుః' ఇత్యా
దీనా మర్థవాదత్వమఙ్గీచకార. ఉపేన్ద్రోఽపి దేవానాం విగ్రహం
శాత్రవైస్సహ విరోధం న సేహే. అత ఏవ మనువజ్రాయుధస్య

విజయ స్త్వయి సేనాయాః సాక్షిమాత్రేఽపదిశ్యతామ్
ఫలభాజి సమీక్ష్యోక్తే బుద్ధేర్భోగ ఇవాత్మని.

శాపితే త న్త్రే బుద్ధిరేవ సర్వాణ్యపి కర్మాణి నిర్వర్తయతి, ఫలన్తు పురుషో భుఙ్క్తే, ఇతి సిద్ధాన్తః, ప్రత్యపాది ఏవం సాక్షిమాత్రే భవతి (కృష్ణే) సేనయా కృతో విజయోఽ అపదిశ్యతే.

తథా:- అవ్యనారభమాణస్య విభోరుత్పాదితాః పరైః
ప్రజన్తి గుణతా మర్థాః శబ్దా ఇవ విహాయసః

ఆకాశోవిభుః భేరీదణ్డ సంయోగాదిభిః జనితాశ్శబ్దా ఆకాశస్య గుణతాం యాన్తి. తద్వత్ కిఞ్చిదప్య కుర్వాణస్య విభోః సమర్థస్య ప్రయోజనాని స్వాధీనాని భవన్తి.

తథా: 'ధాతులీన ముపసర్గ ఇవార్థమ్' ఇత్యాహామాఘః.

ఏవ మనేకత్ర మహాకవయః శాస్త్రసమ్మతానర్థాన్ ప్రాదర్శయన్ ఏవం శాస్త్రవిషయే కవీనాం ద్వయీగతిః ప్రాదర్శి. ఆద్యారీతిః న సర్వానుగమా. పరన్తు కవేః పాణ్డిత్య ప్రకర్షః ప్రతిభాతి. ఏతావతా నాన్యేషు న్యూనతా సమాపాదనీయా' ప్రకృతిః ఖలు సాతేషామ్'. ద్వితీయా రీతిస్తు సర్వేషాం హృదయఙ్గమా సుబోధాచ యద్యపి కావ్యమార్గే శాస్త్రాణాం స్వస్వరూపేణ ప్రదర్శనం రసాస్వాదస్య విచ్ఛేదకారి తథాపి సంయోగే నఖణ్డితానీవ రసాస్వాదముత్తేజయన్తి ఇతి సార్వలౌకిక మేతత్.

ద్వితీయాం రీతి మాశ్రియతాం మహాకవీనాం విషయే విదితా గమనికా పరిశీలనీయా. యత్-ఆముఖే కేచనశబ్దా అసాధుత్వేన భాసన్తే సమ్యక్పరిశీలనేన సాధవో భవన్త్యేవ. తాదృశ శబ్దానాం ప్రయోగేణైవ స్వకీయః శాస్త్రపటిమా ప్రతిభాతి. యథా- అధికరణే శేషః '3-2-15 ఇతి సూత్రే 'గిరాడశ్ఛందసి' ఇతి వార్తికేన గిరిశబ్దే

ఉపపదే శీఙః ఛందసి డో విహితః, గిరౌ శేతే ఇతి గిరిశః - ఏతద్రీత్యా శ్రియణే గిరిశ శబ్దస్య లోకే అసాధుత్వమేవ ఏవం స్థితే కాళిదాసః-

1) గిరిశముపచార ప్రత్యహం సా సుకేశీ

2) ఆరోపితం యద్గిరిశేన పశ్చాత్

3) శుశ్రూషమాణాం గిరిశోఽనుమేనే.

4) అథోపనిన్యే గిరిశాయ గౌరీ' ఇతి గిరిశ శబ్ద మసకృత్ ప్రాయుఙ్క్త. పూర్వోక్తరీత్యా లోకే గిరిశశబ్దోఽసాధురితి స్పష్టమేవ ప్రతిభాతి హి. వస్తుతస్తు అయం శబ్దః లోకేపి సాధురేవ గిరిరస్యాస్తీతి విగ్రహే 'లోమాది పామాది పిచ్ఛాదిభ్యః శనేలచః' ఇతి సూత్రేణ లోమాదిత్వాత్ మత్వర్థీయశ్శః గిరిశః. ఇయఞ్చ ప్రక్రియా 'తద్ధితో వా' ఇతి వార్తికే మహాభాష్యకారైరేవ ప్రాదర్శి

ఏవం ఞి ఫలా ధాతోః నిష్ఠాయా మనుపసర్గాత్ ఫుల్లక్షీబకృశోల్లాఘాః (7-2-55) ఇత్యనేన ఫుల్ల శబ్దో నిపాతితః. తేన ఉపసర్గరహితస్యైవ సాధుత్వమ్ పరన్తు కాళిదాసః

1) లోధ్రద్రుమం సానుమతః ప్రఫుల్లమ్

2) ప్రఫుల్ల రాజీవ మివాఙ్క మధ్యే

3) ఉషసి సర ఇవ ప్రఫుల్ల పద్మమ్.

ఇత్యాది ప్రాయుఙ్క్త ఫుల్ల = వికసనే ఇతి ధాతోః పచాద్యచి ప్రఫుల్ల మితి సాధురేవ భవతి.

ఏవం మహాకవీనాం గ్రన్థేషు విచిత్రాశ్శబ్దాః ప్రాయుజ్యన్త, తేహి పదశాస్త్ర మర్మజ్ఞాః "ఉదయతి వితతోర్ధ్వ రశ్మిరజ్జా" వితి మాఘః

"పరివిఘాటయితా సముత్పత''స్నితి భారవిః

"రక్షాంసీతి పురాపి సంశ్రుణుమహే" ఇతి మురారిః

హంసం తనౌ సన్నిహితం చరన్తమ్
మునేర్మనోవృత్తిరివ స్వికాయామ్' ఇతి శ్రీహర్షశ్చ.

ఏవం శ్రవణ మాత్రేణ అసాధుత్వేన భాసమానానాం సమ్యక్పరిశీలనే సాధూనామేవ సతాం శబ్దానాం ప్రయోగమాత్రేణ స్వీయం పాణ్డిత్యం మావిశ్చక్రుర్మహాకవయః. ఇయఞ్చ రీతిః ప్రకృత తారక గ్రన్థేఽపి దృశ్యతే. అత్ర చ ... త్ శాస్త్రార్థ ప్రదర్శనం శ్వాచిత్కమ్. ప్రకృతగ్రన్థ నిర్మితిస్తు కేవలం స్వీయ పదశాస్త్ర పాటవ ప్రదర్శనాయైవ. అతః యే యే శబ్దా ఆముఖే అసాధుత్వేన ప్రతి భాన్తి, తే ఏవ విచారణే సాధుత్వం ప్రాప్నువన్తి తాదృశాశ్శబ్దాః మహాకవినా ప్రాయుజ్యన్త తాన్ కాంశ్చిత్ప్రకాశ్యామః.

1) ద్వితీయసర్గే 12 శ్లోకే 'అయథాతథ్య' మితి మహాకవేః నారాయణదాసస్య ప్రయోగః. అత్ర కాచిద్వ్యుత్పత్తిరస్తి, యథాతథా శబ్దాత్ బ్రాహ్మణాదిత్వాత్ భావే ష్యఞ్, నఞ్ పూర్వ కత్వే "యథాతథా శబ్దాత్ పూర్వయోః పర్యాయేణ 7-3-31 ఇతి సూత్రేణ పర్యాయేణోభయపదవృద్ధిర్విహితా. తేన 'ఆయథాతథ్యం అయాథాతథ్య' మితి హి రూపద్వయం సిద్ధ్యతి. ప్రకృతే ఏకస్యాపి పదస్య వృద్ధిర్నకృతా ఇత్యాక్షేపః ప్రతిభాతి. అత్రమహద్భిర్యత నీయమ్ మమ తు ప్రతిభాతి. తథ్యమనతిక్రమ్య యథాతథ్యమితి పదార్థా నతి వృత్తౌ వవ్యయీభావః, తతః యథా తథ్యమభావః. అయథాతథ్యమితి అర్థాభావే అవ్యయీ భావః యథావత్సం జ్ఞా సూత్రే యథాలక్షణ మప్రయుక్తే ఇతి మహాభాష్యే అవ్యయీభావద్వయమ్. న యథాతథ్యమ్ =అయథాతథ్యమితి యద్వానఞ్ తత్పురుషేఽపి తస్య సాధుత్వం సిద్ధ్యతి. 'సాయథా తథ్య వృత్తౌ' మితి మూలమ్, అత్ర స+అయథా తథ్య ఇతి చ్ఛేదమాశ్రిత్యైవ విచారః ప్రస్తుతః. యది తు స+అయథా

తథ్య ఇతి చ్ఛేదః కిం తు తేన బ్రాహ్మణాదిత్వాత్ ష్యఞి, నిరుక్త సూత్రేణ పూర్వపద స్యాత్వస్య వద్ధా, సవర్ణదీర్ఘే, సాయథాతథ్య ఇతి తద్ధితాన్తం సాధ్యేవ, తత్ర న కాపి విప్రతిపత్తిః. ఏవఞ్చ అవ్యయీభావద్వయ స్వీకారే అవ్యయీభావ నఞ్ తత్పురుషయోః తద్ధితాన్తాశ్రయణేవా తేన సహేతి తుల్యయోగే (2-2-28) ఇతి బహువ్రీహౌ, సహస్య సాదేశే సవర్ణదీర్ఘేచ సాయథా తథ్య వృత్తమితి నారాయణ దాస మహాకవేః ప్రయోగ స్సఙ్గచ్ఛతే. ఏతత్ప్రకారత్రయం మనసి కృత్వైవ ఏవ విశిష్టప్రయోగో మహాకవినాऽకారి. అత ఏవ 'స్వభావ పాణ్డిత్య బలేన కుర్వే' ఇతి ప్రతిజ్ఞా విర్యూఢా. మధ్యమపక్షమాశ్రిత్య శ్రీలక్ష్మీనారాయణశాస్త్రిభిః వ్యాఖ్యాతమ్.

2) సర్గే, 31 శ్లోకే 'వ్యపణాయదితి' శ్రీదాస మహాకవేః ప్రయోగః. విపూర్వకాత్ పణధాతోః లఙి వ్యపణయత్ ఇతి రూపమ్. అత్ర కాచన విచికిత్సా. పణధాతోః స్తుతౌ "గుపూధూప విచ్ఛిపణి పనిభ్య ఆయః" 3-1-32 ఇతి సూత్రేణ ఆయప్రత్యయే పణాయ ఇతి జాతే "సనాద్యన్తా ధాతవః" ఇతి విశిష్టస్య ధాతుత్వే తతో లఙి అడాగమే వ్యపణాయదితి రూపమ్. స్తుతావన్యత్ర తు న ఆయప్రత్యయః. అతో లఙి ఆత్మనేపదే వ్యపణత ఇతి రూపమ్ ఏవఞ్చ స్తుతౌ వ్యపణాయత్ ఇతి, అన్యత్ర వ్యపణత ఇతి భవతి. వ్యపణయదితి కథం సఙ్గచ్ఛత ఇతి హి ప్రశ్నః. ఏవం సమాధీయతే, పణతే ఇతి పణః పచాద్యచ్, తతః "ప్రాతిపదికాద్ధాత్వర్థే బహుళ మిష్ఠవచ్చ" ఇత్యనేన ఆచష్ట ఇత్యర్థే ణిచ్, ఇష్ఠవద్భావేన టేలోపః, స చ స్థానివద్భావేన నోపధావృద్ధిః తతః కర్తరి లఙి, తిపి ఇకారలోపే, శపి, గుణే - అయాదేశే, విశబ్ద యోగే యణి వపణయత్, అతః వ్యపణయదితి దాస కవి ప్రయోగ స్సాధీయానేవ.

3) 5 సర్గే, 56 శ్లోకే అర్థయస్వ అత్రాయమాక్షేపః. అర్థశబ్దాత్ ప్రాతిపదికాత్ ణిచ్ప్రత్యయే "అర్థవేదయోరాపుగ్వక్తవ్యః" ఇత్యనేన ఆపుగాగమే తతః లోటి ఆత్మనేపదే మధ్యమపురుషైకవచనే అర్థాపయస్వేతి భవితుమర్హతి. ఆగమం వినా అర్థయస్వేతి కథమ్? అత్ర సమాధీయతే. నేదమర్థశబ్దాత్ ప్రాతిపదికార్థేణిచి రూపమ్ కిన్తు అర్థ ఉపయాచ్ఞాయామ్ ఇతి చౌరాదికాద్ధాతోః ణిచి రూప "మర్థయస్వేతి భవతి. యద్వా హేతుమణ్ణ్యన్తాత్ లోటి మధ్యమపురుషైకవచనే చ అర్థయస్వేతి రూపమ్. మమ సాహాయ్యమితరైః ప్రార్థనాం కారయేదిత తాత్పర్యమ్. యది తు ఇతరానపేక్షయా స్వయమేవ ప్రార్థయస్వేత్యాశయః తర్హి తు నివృత్తప్రేషణాద్ధాతోః హేతుమణ్ణావపి ప్రకృత్యర్థ సిద్ధిః, తథా చ ప్రయోగః-

"ప్రార్థయన్తి శయనోత్థితం ప్రియాః" ఇతి

4) 4 సర్గే 35 శ్లోకే "సమచలయత్" ఇతి.

అత్రేయం శఙ్కా-చల ధాతోర్హేతుమణ్ణౌ, ఉపధావృద్ధౌ తతః కర్తరి లఙి అడాగమే సమాయోగే "సమచాలయదితి భవితుమర్హతి. అథకథం" సమచలయదితి సమాధీయతే. భ్వాదిగణే ఘటాదౌ 'కమ్పనే చలి' రితి పఠ్యతే. తస్య చలనార్థే 'ఘటాదయో మితః' ఇతి మిత్త్వే 'మితాం హ్రస్వః 6-4-92 ఇతి హ్రస్వే సమచలయదితిరూపం అకమ్పయదిత్యర్థః. విససర్జేతి తాత్పర్యమ్. కమ్పనాదన్యత్రతు న మిత్త్వమ్. "శీలం చాలయతి" అన్యథాకరోతీత్యర్థః.

5) 1 సర్గే-17 శ్లోకే. వేత్తుమితి రూపమ్ అస్య వేదితుమిత్యర్థః. అత్ర కేచిదాచక్షీరన్. విద సత్తాయాం, దైవాదికో ధాతుః అనిట్కారికాసు 'వద్యతి ద్విద్యతి ర్వినద్' ఇతి శ్యనానిర్దేశాత్ దైవాదిక

ఏవానుదాత్తః. తతః తుముని 'ఏకాచ ఉపదేశేఽ నుదాత్తాత్' (7-2-10) ఇతి ఇటో నిషేధే వేత్తుమితి రూపమ్. ప్రకృతే విదేః జ్ఞానార్థకత్వాత్ ఇటా వేదితుమితిస్యాత్ అత్ర జ్ఞానార్థకత్వాత్ కథం వేత్తుమితిరూపం? సత్యం, వేత్తుమితి రూపసిద్ధా సత్యజ్ఞానార్థకత్వం లక్షణయా స్వీక్రియతే.

ఏవం పరిశీలనే ఏతాదృశ నిగూఢ ప్రక్రియా జ్ఞానవతామేవ నారాయణదాస మహాకవి పద్యేషు పదాని సాధుత్వేన ప్రతిభాన్తి నాన్యేషామితి న వివిచ్య వక్తవ్యమ్. అత ఏవ నారాయణదాసః కాళిదాసాది ప్రబన్ధేష్విప పదరచనా మకరోత్. ఏతాదృశవ్యాకరణ పరిజ్ఞానమేవ కవేః ముఖ్యం ప్రయోజనమ్.

ఇదం త్వవశ్య మవధేయమ్ యత్. "పాణౌకృత్య జయార్థ" మితి చతుర్థసర్గే పద్యమ్.

జయార్థమ్ = జయలక్ష్మీమ్, పాణౌకృత్య = పరిణీయ. ఇతి లక్ష్మీనారాయణశాస్త్రిణో వ్యాఖ్యన్.

వెమ్పరాల సూర్యనారాయణ శాస్త్రిణస్త్వేవ మభిప్రయన్తి-జయార్థం = జయలక్ష్మీమితి వ్యాఖ్యాతుః ప్రమాదః, అతో మూలే జయార్ధిమితి పాఠస్స్యాత్ సూర్యరాయాన్ధ్ర నిఘణ్టౌ ఋద్ధిశబ్దస్య సమృద్ధిః పార్వతీ, లక్ష్మీరిత్యర్థ త్రయం కథితమ్ తద్బలాజ్జయ × ఋద్ధిమ్ = జయర్ధి = మభివృద్ధిమ్, లక్ష్మీమితి వాఽర్థోలభ్యతే. అతఏవ పాణౌకృత్య = పరిణీయేతి లక్ష్మీనారాయణ శాస్త్రిణాం వ్యాఖ్యాఽపి సఙ్గచ్ఛతే - ఇతి.

అత్రేదం బోధ్యమ్ - అర్థశబ్దో ధనవాచకః. ధనఞ్చ లక్ష్మీరూపమ్, అతో జయర్థా మిత్యస్య జయలక్ష్మీ మిత్యర్థ స్సిధ్యతీతి లక్ష్మీనారాయణ శాస్త్రిణామాశయః రూపన్మాత్రేణ జయలక్ష్మీమిత్యర్థశ్శబ్దశక్త్యైవ లభ్యతే. అతో ఋద్ధిశబ్ద ఘటితః పాఠస్స్వీకర్తవ్యః తేనార్థ సఙ్గతిరిత్యభిప్రాయో వెమ్పరాల మహోదయానామ్.

వస్తుతస్తు శాస్త్రిణో రుభయో రప్యాశయో న సమ్యక్. [illegible] - మూలే "నిత్యం హస్తే పాణావుపయమనే" 1-4-77 ఇత్య[illegible] పాణావిత్యస్యోపయమనార్థే గతి సంజ్ఞాయామ్, "కు గతిప్రాదయః" [illegible]సమాసే, క్త్వో ల్యబాదేశే పాణౌకృత్యేతి రూపమ్. ఉపయమన [illegible] వివాహార్థ కత్వాశ్రయణేనైవ విచారః శాస్త్రిభ్యామకారి. ఉప[illegible]న శబ్దస్య వివాహార్థ కత్వమాశ్రిత్య వృత్తికారః. ఏతదేవ [illegible]త్రిణోర్విచారస్య మూలమ్. తదా కథఞ్చిదపి మూలగ్రన్థో న [illegible]ష్టో భవతి. ఉపయమన శబ్దస్య స్వీకార మాత్రమర్థ ఇతి హరదత్త[illegible]తాదయో నిరణైషుః. తథా చ ప్రయోగః "పాణౌకృత్య మహాస్త్రా [illegible] జయార్థమిత్యేవ పాఠః, జయాయ ఇదం జయార్థమ్. ఏవఞ్చ జ[illegible]ర్థమ్ = జయాయ, సేనామ్ = సైన్యమ్, పాణౌకృత్య = [illegible]మాం రక్షన్తావిత్యర్థ ఏవగ్రన్థకర్తు స్సమ్మతః. ఏనమేవ సిద్ధాన్త[illegible]శిత్వ నారాయణదాస మహాకవిః పాణౌకృత్యేతి ప్రయుక్తమ్ [illegible] జయార్థ మిత్యేవ తాళకగ్రన్థే పాఠః. పాణౌకృత్యేత్యస్య పతి[illegible]త్వార్థం స్వీకృత్య తదర్థ సఙ్గమనాయ జయార్థమితి పాఠ వివరివర్త[illegible] తత్సమర్థనాయ అప్రసిద్ధ నిఘణ్టు ప్రదర్శనఞ్చ వెమ్పరాల [illegible]ోదయానామ నుచితమేవ. ప్రకృతే ఉపయమనం = స్వీకారమాత్ర[illegible] పక్ష మాశ్రిత్య ప్రకృత పద్యం నిరమాయి మహాకవి నేత్యలమతి[illegible]స్తరేణ.

ద్వితీయసర్గే అసుఖ్యదితి పదం ప్రయుక్తం మహాకవినా తద్రూప[illegible]మ్. సుఖదుఃఖ తత్క్రియాయామితి కణ్డ్వాదిగణే పాఠః, తతః "[illegible]దిభ్యో యక్" ఇత్యనేన స్వార్థే యక్ప్రత్యయః సుఖ+య[illegible]తే యక ఆర్ధా ధాతుకత్వా "దతో లోపః" ఇత్యకారలోపే సుఖ్య ఇ[illegible] జాతే సనాద్యన్తా ధాతవః. ఇతి పఠితస్య ధాతుత్వే తతః కర్తరి, లఙి. అడాగమే, తిపి. ఇకారలోపే, శపి, పరరూపే అసుఖ్యదితి-

అత్ర యకమాగమమన్వస్తే కేచన విమర్శకాః, తత్తున సమ్యక్ యకః కిత్వం దృష్ట్వాతే బభ్రముః, యక ఆగమత్వే సుఖ ఇత్యత్ర అకో లోప ఇత్యకారలోపానావత్తేః సనాద్యన్తాధాతవ" ఇత్యనేన ... ప్రత్యయాన్తత్వ నిబన్ధన ధాతుత్వానావత్తేశ్చ.

కిఞ్చ ఏతే విమర్శకా యుఙ్గుం ప్రత్యయం కంచన ప్రత్యయం మన్యన్తే, తదపి నయుక్తమ్. యుఙ్ముక్ నప్రత్యయః. కింతుయుజ్ ప్రత్యయః. తస్య యజోఽచిచేత్యనేన లుక్శబ్దేన లోపో విహితః. ఏనాం రీతిమా... యజ్ఞగన్తప్రకరణం, యఙన్త ప్రక్రియేతి వ్యవహారన్తి. ... వన్మాత్రేణ తస్య ప్రత్యయత్వం సిద్ధ్యతీతి దిక్.

వ్యాఖ్యాన రీతిః

ఏతాదృశస్య ప్రౌఢ కావ్యస్య అనుకూలా వ్యాఖ్యా అపేక్ష్యతే. వినా వ్యాఖ్యానం తారక కావ్యం న సుజ్ఞాతం భవతి. పాణినీయ తాత్త్విక సూత్రాణా ముదాహరణమే తదితి ప్రతిజ్ఞాతం కవివర్యైః. అవ... మపి కోశస్య బలం ప్రాదర్శి కావ్యే. అతః వ్యాకృతిః కోశశ్చ ఏత... వ్యార్థ పరిజ్ఞానే అత్యన్త ముపకురుతః. ఏవం స్థితే శ్రీమద్భిః కల్లూ... రాయ మహోదయైః తారక కావ్యవ్యాఖ్యాన నిర్మాణాయ శ్రీ ... భట్ట లక్ష్మీనారాయణశాస్త్రిణః ప్రేరితాః. తత్ప్రేరణా మఙ్గీకృత్య శాస్త్రిభిః భావార్థ దీపికేతి వ్యాఖ్యావ్యరచి. తేహి శాస్త్రి వర్యాః పాలూ... గ్రామే స్థాపితే వేదసమాజే సాహిత్యే అధీతినః. తేషాం కోశ ... కం జాగర్తి. తాన్ విజయనగర మహారాజ సంస్కృత కళాశాలాయాం మహామహోపాధ్యాయ తాతా సుబ్బారాయశాస్త్రిణః, మహామహోపాధ్యాయ పేరి వేంకటేశ్వరశాస్త్రిణః, మహోపాధ్యాయ ... వేంకటశాస్త్రిణః న్యాయవేదాన్త సాఙ్ఖ్యయోగాదిదర్శనాచార్య ... సూర్యనారాయణ శాస్త్రిణశ్చ శాస్త్రాణి అధ్యజీగపన్. ఏతాదృశాః లక్ష్మీనారాయణశాస్త్రిణః వ్యాఖ్యారచనే బద్ధదీక్షా ఆసన్ తేహి...

"ఇహాన్వయముఖేనైవ సర్వం వ్యాఖ్యాయతే మయా
నామూలం లిఖ్యతే కిఞ్చిత్ నానపేక్షిత ముచ్యతే."

మల్లినాథ ప్రతిజ్ఞామనురుద్ధానాః కావ్యం వ్యాకుర్వన్తి. తత్ర కావ్యార్థ పరిజ్ఞానస్య యావతీ వ్యాకృతి రపేక్ష్యతే సాన్యత్తేపి. అధిక వ్యాకృతి ప్రదర్శన స్తు తత్ర నోపయుజ్యతే ఇతి మనీషయా విస్తరేణ పద శాస్త్రం న ప్రదర్శితమ్.

"అభ్రాజి తాభ్యాం ధరణీ చిరాయ'- 'తత్రత్యకా' చలదుచ్చూడ చూడవాన్, అనువత్, తిష్టద్గు, అచ్ఛగత్య, ఇత్యాదీనాం విశిష్టశబ్దానాం విషయే వ్యాకరణ ప్రక్రియా విస్తరేణ నిరూపితా. కిఞ్చ కోశబలం వినా ప్రకృతకావ్యం నాధిగన్తుం శక్యత ఇతి సమన్తరమేవోక్తమ్.

1) నిష్కుటాస్తే
2) దివాకీర్తి
3) ఉరస్యన్తః
4) వాతదూతాః
5) విషద్యాపి
6) ప్రతోలీషు
7) సింహాసంహననో
8) హైయఙ్గవీనః
9) నిష్ఠానమ్
10) కూర్చికా
11) మస్తు
12) విశేషక
13) భ్రమరక
14) ఆప్రపదీన
15) దేవచ్ఛన్ద
16) అనుపదీన
17) నాకే
18) కోలాఞ్చక్రతుః
19) కూపకేన
20) గుణపృష్ఠకమ్
21) ఆనాయ
22) కువేణీ
23) వితర్ది
24) వప్రః
25) కేదారః
26) అవదాతః

27) ఆజ్ఞాయాః	28) కాణ్డ
29) యథాజాతః	30) తీరసః
31) శిశ్విదానం	32) తద్వదః
33) పాదాతం	35) వాత్రమ్.

ఇత్యాదీని కోశమాత్ర ప్రసిద్ధాని పదాని కవినా ప్రాయోజిషత. నామలిఙ్గానుశాసనాది కోశపరిజ్ఞానాభావే ఏతాని పదాని సంస్కృతాని భాషాన్తరాణి వేతి వ్యాముహ్యేరన్ పాఠకాః తాదృశప్రమాదో మాభూదితి లక్ష్మీనారాయణశాస్త్రివర్యాః సర్వాన్ కోశానేకముఖీకృత్య ప్రథమతః పదస్య అర్థం ప్రదర్శ్య, తస్య ప్రమాణతయా కోశం లిలిఖుః. తేన మహానుపకారః సంవృత్తః, కోశప్రదర్శనం రామభట్టానామేవ సుకరమాసీత్. నాన్యేషామిత్యత్ర న కాపి సంశీతిః. తేహి నిరుక్తరీత్యా వ్యాఖ్యానస్య యే యే అంశా అపేక్షితాస్తాన్ సర్వానపి ప్రదర్శయామాసుః. ప్రథమత స్సమన్వయం, అనంతరమ్భావం విలిఖ్య దేశభాషావశం పదాస్సన్తః సర్వేషామపి పద్యానాం స్వదేశ భాషాయామపి తాత్పర్యం ప్రోల్లిఖన్.

ఏవం మూలగ్రన్థస్య వ్యాఖ్యాగ్రన్థస్య చ సుకృతినోః స్త్రీపుంసయోరివ మహదానుకూల్యం సఞ్జాతమ్ ఇతి ఆన్ధ్రప్రదేశస్థా స్సర్వేఽపి గ్రన్థకర్త్రోః అధమర్ణా ఏవ ఆసన్నితి దృఢమహం విశ్వసిమి. ఏతద్గ్రన్థప్రచారాయ శ్రీమన్తః ధనవన్తో మహాన్తః ఉదారచరితాః కట్టా ఈశ్వరరాయ మహోదయాః బద్ధదీక్షా భావన్తీతి మహాదిదం ప్రమోదస్థానమ్. లోకానామేతాదృశ మహోపకార కారణాయ ఈశ్వరరాయ మహోదయానామాయురారోగ్యైశ్వర్య భోగభాగ్యాది జాతం శ్రియః పతిః ప్రసాదయేత్విత్యాశీరాశాసే.

శ్రీః

—: అ వ తా ర క ము :—

1. (శ్రీ నారాయణదాస కృతమైన "తారక" కావ్యానికి సమీక్ష)

2. (శ్రీ రాంభట్ల లక్ష్మీనారాయణశాస్త్రి విరచితమైన తారకవ్యాఖ్యకు అభినందనము)

అప్పల్ల సోమేశ్వరశర్మ
విశాఖపట్నం-13
24-3-1988

శ్రీః

—: అ వ తా ర క ము :—

వ్యాకరణాలంకార చక్రవర్తి, - సాహిత్య విశారద, - వ్యాకరణ విద్యాప్రవీణ, - భాషాప్రవీణ.

అప్పల్ల సోమేశ్వరశర్మ, యం. ఏ; పి. ఓ. యల్.
ఉపాచార్యుడు (విశ్రాంతుడు)
సంస్కృతవిభాగము,
ఆంధ్ర విశ్వవిద్యాలయము: (వాల్తేరు).

"తారకము" ఒక సంస్కృత మహాకావ్యం, కర్త శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారు, వ్యాఖ్యాత శ్రీ రాంభట్ల లక్ష్మీనారాయణశాస్త్రిగారు, వ్యాఖ్యానాదులకు ప్రోత్సాహకర్త శ్రీ కరా

ఈశ్వరరావుగారు, కావ్యం కష్టసాధ్యంగా ఉండి చవులూరించింది. కర్త అంతరంగంనుంచి ప్రబోధించారు. వ్యాఖ్యాత సౌహార్దంతో వెన్ను తట్టేరు. ప్రోత్సాహకర్త అన్వర్థంగా ఆదరించి వరించేరు. గుణచయం నన్ను బంధించింది. "ద్విర్బద్ధం సుబద్ధం భవతి" అన్నమాటకుబదులుగా "త్రిర్బద్ధం పరిబద్ధం భవతి" అన్నట్లయింది. నాలుగు దశాబ్దాలపాటు కావ్యాలంకార శాస్త్రపరిచయం నాకుందిగదా!" అన్న విశ్వాసం కూడా ఏర్పడింది. ఇంత తరంగం ఉన్నందువల్లనే ఈ దిగువ కొన్ని విషయాలను నేను ముచ్చటించటం జరిగింది. అవి కూలంకషాలూ కావు, తలస్పర్శులూ కావు- స్థాలీపులాకాలు మాత్రం అవుతాయి.

ఇక ఉద్దేశక్రమానుసారంగా ప్రస్తావించుకుందాము- "తారకము" అయిదుసర్గల కావ్యం మొత్తం రెండువందల తొంభైఎనిమిది శ్లోకాలు ఇందులో ఉన్నాయి. కథ చాలా చిన్నదే. అతిస్థూలంగా (పరమసంగ్రహంగా ఉంటుంది— "భారతదేశం - వింధ్యపరిదేశం - చంచన్నదీతీరం-సంశ్రితకల్పమనే గ్రామం - మహేశ్వరుడనే శ్రోత్రియ బ్రాహ్మణుడు, అతని భార్య— దంపతులకు వరదేవతాంశంగా ఒక కుమారుడు కలిగేడు - అతనిపేరు తారకుడు - పెరిగి పెద్దవాడై సకల కలాపూర్ణుడయ్యేడు-అతనికి దేశ యాత్రాభిలాష కలిగింది-ముందుగా విబుధనగరం వెళ్లేడు - అక్కడ రాజకుమారునితో పరిచయంకలిగింది- రాజున్నూ చక్కగా ఆదరించాడు- రాజకుమారుడూ తానూ కలిసి, సముద్రయానం చేసి, చంద్రద్వీపం చేరుకున్నారు- అది భారత చక్రవర్తి నివాసం - చంద్రమతీ [illegible] రాజధాని - చక్రవర్తి వీరిని చూచి సంతోషించి స్నేహ [illegible]- వీరిద్దరూ ఆపదలో చిక్కుకున్న చక్రవర్తి తమ్ముని సంరక్షిం[illegible] అందువల్ల మరీ పొంగిపోయి చక్రవర్తి తన కూతురును రాజ[illegible] [illegible]కిచ్చి, వివాహం చేసేడు- అంతే కాకుండా దానితోపాటు త[illegible] [illegible]ంతరాజ్యమైన కర్మభూమికి (భారతదేశం) స్వాతంత్ర్యం ఇచ్చి, అల్లుని కే ఆ రాజ్యాధికారం అప్పగించాడు,

తారకుని ఘనంగా సత్కరించి బ్రాహ్మణజాతికి కొన్ని వరాలిచ్చాడు. తారక రాజపుత్రులిద్దరూ స్వదేశంవచ్చి సుఖంగా ఉన్నారు.

ఈ చిన్న ఇతివృత్తం కేంద్రంగా ఒక పెద్ద కావ్యం విస్తరించింది. కస్తూరి కొంచెమయినా పరిమళ మధికం. మణి చిన్నదయినా కాంతి హెచ్చు. వజ్రం అల్పమైనా సారం అనల్పం. ఆ విధంగానే స్వరూపం లఘువుగాఉన్నా గుణగణాలనుబట్టి ఆత్మసౌందర్యాన్నిబట్టిన్నీ తారకం మహాకావ్యం అనిపించుకుంది- శబ్దార్థాలు, గుణాలంకారాలు, శయ్యాపాకాలు, రీతివృత్తులు. వ్యంగ్య వైభవం - ఆదిగా ఆలంకారికులు చెప్పిన కావ్యసంపద అంతా ఇందులో అమరిఉంది. ఏ ఒక్క పద్యం పరిశీలించినా ఈ అంశం విశదం అవుతుంది. ప్రతిపాద్యమైన విషయం, నాయకుడు రసం, అవసరమైనంతవరకు వర్ణనలు- ఇవన్నీ దీనికి మహత్వాన్ని సంపాదించాయి. రెండే రెండు సర్గలున్న కాళిదాసుని మేఘసందేశం మహాకావ్యం కాలేదా? పాడవుతున్న సమకాల సమాజాన్ని బాగుచేయాలనీ, అందుకు దేశానికి స్వాతంత్ర్యం అవసరమనీ, దాన్ని చక్రవర్తిని మెప్పించి సంపాదించడమే మంచిదనిన్నీ ఈ కావ్యంలో ప్రతిపాదితమైన విషయాలు. చరిత్ర, సమాజం, రాజకీయం - ఈ మూడున్నూ ఇక్కడ పెనవేసుకొని ఉన్నాయి. నాయకుడు తారకుడు. అతడు కుటుంబతారకుడు- సమాజతారకుడు - దేశతారకుడు-చివరకు సంసారతారకుడున్నూ అవుతాడు. ఈ ఔచిత్యాన్ని అనుసరించే"తారకము" అనే నామకరణం జరిగింది. సహనాయకుడు లేక ఉపనాయకుడు విబుధనగర రాజకుమారుడు. వీరరసం అంగిరసం. అది పాండిత్య వీరంగాను, దయావీరంగాను, యుద్ధవీరంగాను అనేకరూపాలతో కనబడుతుంది. శృంగారం, అద్భుతం, భయానకం, శాంతం, మొదలయినవి అంగరసాలుగా అక్కడక్కడ చోటుచేసుకున్నాయి. దేవతలు బాలతారకుని స్తుతించడం, తారకుని బాల్యవర్ణనం, విబుధనగర వర్ణనం, యుద్ధవర్ణనం, రాజధానీవర్ణనం మొదలయినవి కొంగ్రొత్త సోయగా

లతో నడిచేయి. ఈ విధంగా "ఉపదేశం, సద్యః పరనిర్వృతి" అని కావ్య ముఖ్యప్రయోజనాలను కూడా సహృదయులకు "తారకం" అందిస్తుంది భవతు.

ఇవన్నీ ఒక ఎత్తు. "సౌశబ్ద్యము" కేవలం ఒక ఎత్తు సామాన్యులకు సాధ్యము కానివి. వైయాకరణైక శరణ్యాలూ, ఆలోచనామృతాలూ అయిన శబ్దాలు పదేపదే ఈ కావ్యములో దర్శనమిస్తాయి. తరాత్రిపి కొన్ని క్రియాపదాలు "నభూతో న భవిష్యతి"అన్నంతగా కనిపిస్తాయి. దేవసభ, ఉన్నసమ్, సగ్ర్వేదః, తీక్ష్ణభ్యాంక్షః, గేహేశూరః, అహంయుః, ఖట్వారూఢః, కంపచానః, శిశ్విదానః, నద్వదః, భేదం భేదమ్, భావం భావమ్, అన్వాభ్యాసమ్, పిబతపిబ్రయేణ, ప్రియాకృత్యా, ద్విత్రంత్రః, గౌలక్షణికః, మదివాః, స్పృజ్యమానః మొదలగు వందలకొలది శబ్దాలు ఎడాపెడా తగులుకొని, "పాణినీయం జిహ్వాగ్రమంటున్నదా? లేదా?" అని పండితులను సైతం ప్రశ్నిస్తాయి. సమ్యచిచత్, అతితిరాయత్, అససధాత్రియత్, అశిశ్రియత్, అనుప్రసుదత్, అపప్రథత్, అదద్రఢత్, అచక్రశత్, అనుబోభూయాంబభూవే, సుఖాయతే, మొదలయిన వందలకొలది తిజంతాలు, మహావైయాకరణుని కూడా "ఖనూది"గా (వెంటనే ప్రక్రియ తోచక బుర్రగోక్కుంటూ ఆకాశంపైపు చూచేవాడు) చేయక మానవు. వీటిని వివరించడం ప్రారంభిస్తే అదొక పెద్దగ్రంథంగామారి 'పానకంలోపుడక' అవుతుందని ఊరుకోవడం జరిగింది. అయితే ఈ ప్రయోగాలు అర్థాస్వాదానికి మాత్రం అడ్డురావు "పోపులో మిరపకాయలవలె" మధ్యమధ్యను "చుర్రు"మనిపిస్తూ ఉంటాయి. కాగా ఇదొక విధంగా "భట్టి కావ్యం"వలె సాగిందనవచ్చును. అందువల్లనే "పాణినిసూత్రాణాం వైదికానాముదాహరణమేతత్కావ్యమ్" (లోకభాషను సాధించు పాణినిసూత్రాలకీ కావ్యం ఉదాహరణం) అని కవి ఆదిలోనే చేయెత్తి చెప్పేరు.

కవి శ్రీ నారాయణదాసు. నాటి కాళిదాసే నేటి నారాయణదాసయినాడని, తారకాన్ని ఆస్వాదించిన ఎవరికయినా తప్పకతోస్తుంది. అయితే ఒక విషయం:- హరికథాపితామహునిగాను, లయబ్రహ్మగాను గాయక సార్వభౌమునిగాను, గేయ కవిచక్రవర్తిగాను, నాట్యనిధిగాను ఆంధ్రమహాకవిగాను, ఆస్థాన సంపూజ్యునిగాను శ్రీ నారాయణదాసును గుర్తించినంతగా సంస్కృతమహాకవిగా ఆయనను సహృదయ లోకం చాలావరకు గుర్తించలేదు. దాని కొక్కటే కారణం. సమకాలపు రచన కావడంవల్ల తారకానికి తగినంత ప్రచారం కలగక పోవడం, కాలక్రమంలో సంస్కృత కావ్యాలను సరిగా ఆదరించకపోవడం తత్రాపి- "ఆధునిక సంస్కృత కవిత్వమా? అని చప్పరించి, పరిశీలించకుండానే సహృదయులు చప్పున ఊరుకోవడమూ కూడా సహకారి కారణం అయి ఉంటుంది. ఈ కావ్యాన్ని మాత్రమే నికషంగా ఉంచుకొని పరీక్షిస్తే దాస ప్రతిభావైభవ సువర్ణం ఎంత గొప్పదో స్పష్టం కాక తప్పదు. మణి మట్టిలో కప్పబడినా వెలికివచ్చినప్పుడు దాని మహోర్ఘత గుర్తించబడుతుంది గదా! అస్తు.

సువర్ణ కంకణం కట్టుకున్న చేయెత్తి ఒక దృఢప్రతిజ్ఞ చేసి, శ్రీ దాసకవి కావ్యాన్ని ఆరంభించేరు. "ఈ కావ్యంలో కేవలం పాదపూరణం కోసమని వ్యర్థంగా ఏ పదమూ ఉండదు. ఉపసర్గకు గాని, తత్సమానమైన దానికిగాని ప్రసక్తి లేదు. ....
...............భిన్నలింగవచన సాదృశ్యం చూపబడలేదు ......
...............లోకాతీతమైన అర్థాన్ని చెప్పే శబ్దం లేదు... ...
...............అవైదికమైనవాటి నూతనకల్పన ఉదాహరణాను."
ఈ ప్రతిజ్ఞను ఆయన అక్షరశః అమలుపరచేరు. ఏ మహాకవి కయినా ఇటువంటి ప్రతిజ్ఞ సాధ్యమయిందా? అవుతుందా? అది ఆయనవరకే చెల్లింది— సరస్వతీపుత్రులు గనుక! దాసుగారికి సంస్కృతమంటే సాటిలేని ప్రేమ - గౌరవమున్నూ. కనుకనే "సా దేవభాషాఖిల లోక

మాన్యా" (1-1) అని, కావ్యానికి శ్రీకారం చుట్టేరు. తరువాత తనది సహజపాండిత్యమని చాటుకున్నారు- "స్వభావపాండిత్యబలేన కుర్వే కావ్యమ్" (1-2) "పతత్రి సహాసేవ నీడమ్" (1-2) అన్న (పక్షి గూడు కట్టినట్లు) లోకోత్తరమైన ఉపమానాన్ని దీనికి జోడించేరు. ప్రపేదిరే ప్రాక్తనజన్మ విద్యాః" అన్న కాళిదాసుని మాట ఆనాటి పార్వతికే గాక ఈయనకున్నూ వర్తించింది. ఇది ఈయన చెప్పడమే కాదు- సమకాలికులైన ఉద్దండ కవిపండితులు చాలామంది చెప్తారు- "నారాయణదాసు ప్రత్యేకంగా ఎవరివద్దనూ ఏదీ అధ్యయనం చేయలేదు"-అని. అది వాస్తవం. "కస్యచిదేవ కదాచిత్ దయయా కరోతి సరస్వతీ విదుషః- ప్రసాదమ్" (ఎప్పుడో ఎక్కడో కోటి కొకరికి సరస్వతీ ప్రసాదం లభిస్తుంది) అని పెద్దలన్నారు. ఆకోవకు చెందినవారు శ్రీ దాసుగారు, "సదోషమప్యుత్తమకే కవిత్వం యథా కలంకాంకిత మిందుబింబమ్" (1-2) అని తరువాత ఆయన చమత్కరించారు. "దోషం ఉంటే ఉండనీ— కవిత్వంలో పసఉంటే కావ్యం రాణిస్తుంది చంద్రునికి మచ్చలేదా?' అని ఆయన ధీమా. "ఏకోహిదోషో గుణసంనిపాతే నిమజ్జతీం దోః కిరణే ష్వివాంకః" అని ప్రసిద్ధమైన కాళిదాసుని భావనకిది అనుసరణమే అయినా అంతకు మించిన పెంకితనం ఇందులో కనిపిస్తుంది. ప్రతిభతో పాటు పెంకితనం కూడా దాసుగారికి వెన్నతో అబ్బిన విద్య.

వీరి కావ్యప్రస్తారం ఇలాజరిగింది. మొదటి సర్గలో దేవతలు బాలతారకుని స్తుతించే సందర్భము, అతని శైశవ వర్ణన సందర్భమున్ను చిత్రవిచిత్రములయిన ఉపమారూపకోత్ప్రేక్షలతోను, స్వభావోక్తులతోను అద్వైతశాస్త్ర నిష్యందాన్ని బహురమ్యంగా అందిస్తాయి. అద్వైత తత్త్వం మమ దర్శయాష్వ" (1-26) అన్న వచనం కవి హృదయాన్ని ఇక్కడ కరతలామలకం చేస్తుంది. రెండవ సర్గలో విబుధ నగర చరిత్రమంతా సమకాల సమాజానికి అద్దంపట్టినట్లుగాను, కళ్ళకు

కట్టినట్లుగా వర్ణింపబడింది. మూడవ సర్గలోని నౌకాయాన వర్ణన లోకోత్తరమైన ఉపమోత్ప్రేక్షలతో ముచ్చటగొలుపుతూంది. చంద్రముఖీనగర వర్ణనము, అక్కడి జనుల స్వరూప స్వభావాది వర్ణనమున్నూ స్వభావ సుందరంగా ఉన్నాయి. నాలుగవసర్గ అంతా పద్యానికి కొక వృత్తంగా నడిచింది. ఉపస్థిత, మత్త, చంద్రలేఖ, లక్ష్మి, క్రౌంచపద, శ్యేనిక, శంభునటనం, తన్వి, మొదలయిన ఇరవై కొత్త వృత్తాలు ఇందులో విహరించేయి. ఇవి "కవీశులెరుగనివి"గా తోస్తూ కవియొక్క ఛందఃపాండిత్యాన్ని ప్రకటిస్తాయి. తారక రాజపుత్రులు చక్రవర్తి మైత్రిని సంపాదించడం, చక్రవర్తి శత్రువులతో వారు పోరాడి జయించడం, చక్రవర్తి భారత దేశానికి స్వాతంత్ర్యం ప్రసాదించడం మొదలయినవి ఇందులోని విషయాలు. విషయానుగుణంగాను, రసానుగుణంగాను శబ్దార్థ సంఘటన సాగి, కవి ప్రతిభకు నివాళులు పట్టిస్తుంది ఈ సర్గ. అయిదవసర్గ ఉపసంహారం. చక్రవర్తి కన్యాదానమూ, రాజ్యదానమూ కూడా జరిపిస్తాడు. రాజపుత్రుడు ఉభయాన్నీ స్వీకరించితిరిగి తన దేశం చేరుకుంటాడు. తారకుడు భారత తారకుడై, కుటుంబిఅయి శుద్ధశక్తో సుఖముగా జీవనం సాగిస్తాడు. ఈ సర్గ పూర్తిగా ద్రాక్షాఫల సదృశంగా నోరూరింపజేస్తుంది. నారాయణదాసు, విజయనగర నామ గర్భితమైన చక్రబంధంతో కావ్యం స్వస్తివలుకుతుంది.

పైపైని తారకం కల్పితకథా కావ్యంగా గోచరిస్తుంది. కాని అంతర్గతంగా ఇది స్వకీయచరిత నావలికమైన చరిత్రకావ్యం. అన్యాపదేశంగా తన జీవితచరిత్రను ఇందులో రంగరించేరు శ్రీ నారాయణదాసుగారు. వారి చరిత పూర్తిగా తెలిసినవారికే ఈ అంశం అర్థమవుతుంది. "సువర్ణముఖీనది - అజ్జాడ అగ్రహారం - శ్రోత్రియ బ్రాహ్మణ కుటుంబం - దివ్యప్రభావంతో దాసుగారి జననం - బాల్యంలో వారి అద్భుతకృత్యాలు - పాండిత్యపరీక్ష - విజయనగరం - రాజకుటుంబంతో పరిచయం - మొదలయినవి సంస్మరింపజేస్తూ అడుగడుగునా

చక్కగా స్ఫురిస్తునే ఉంటాయి. విదేశగమనాదులు కొన్ని భావనా తరంగాలు. శ్వేతద్వీపం అంటే "ఇంగ్లండు" దేశమనీ, చంద్రమతి అనగా "లండన్" నగరమనీ, చంద్రకాంతానది "థేమ్సు"నది అనీ, సమాజవర్ణన బ్రిటీషు పౌరుల వర్ణన అనిన్నీ ఎవరికయినా - చెప్పకుండానే - ఇట్టే తెలిసిపోతుంది. ఇక దాసమహాకవి వ్యక్తిగతమైన ఆశయాలు, ఆదర్శాలు, రాజకీయమైన, సామాజికమైన, సాంస్కృతికమైన, తాత్త్వికమైన భావాలు, అభిరుచులున్నీ కావ్యంలో గజిబిజిగా అల్లుకుని కొన్నిచోట్ల గూఢంగానూ, మరికొన్నిచోట్ల ప్రకటంగానూ దర్శనమిస్తాయి,— "అద్వైతమే తత్త్వచింతామణి - వేదమార్గమే రాజమార్గం - బ్రాహ్మము, క్షాత్రము - ఈ రెండే సనాతనంగా సకల శ్రేయస్సాధకాలు (జ్ఞానవిజ్ఞానాలకు ప్రతీకం బ్రాహ్మం. తేజః పరాక్రమాలకు ప్రతీకం క్షాత్రం) భారతదేశంలో ఒకప్పుడు గ్రామాలు, నగరాలు సర్వవైభవాలతో కలకలలాడుతూ ఉండేవి- అవిప్పుడు బాగా పాడైపోయేయి - అవి బాగుపడాలి - సమాజం పునరుద్ధరింపబడాలి- భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించాలి. అప్పుడే అన్నీ సమకూరుతాయి - చక్రవర్తికి అనుగుణంగా ఉండి సహాయంచేసి స్వాతంత్ర్యం పొందడమే మంచిది - బ్రిటీషు సమాజం అన్నివిధాలా మహోన్నతంగాఉంది - ఆవిధంగానే భారతసమాజం కూడ ఉంటే ఎంత బాగుండును! క్షాత్రమే రాజ్యమే లాలి-బ్రాహ్మం మాత్రం తత్త్వ ప్రతినిధిగా తారకంగానే ఉండిపోవాలి"— ఇవీ భావవీచికలు. ఇందులో కొన్ని ఈనాడు ఎబ్బెట్టుగా తోచవచ్చు. కాని క్రీస్తుశకం ఇరవయ్యో శతాబ్ది ఆరంభములో ఈ భావాలు ఎంత సహజమైనవో చరిత్రకోవిదులకు స్పష్టం అవుతుంది. (తారకరచన క్రీ॥ శ॥ 1910 ప్రాంతమని గుర్తుంచుకోవాలి). వీటిని గురించి తర్జనభర్జనలు జరపడం నేడు అప్రస్తుతం - అనుచితం. "టేబిలు మానర్సు" పుచ్చుకుంటున్న యువకుడు తన తాతగారి దేవతార్చనను ఆక్షేపించడం అనుచితం

కాదా! కాగా ఇటువంటి మహాకావ్యాన్ని సంతరించిన మహాకవికి 'నమోవాకం ప్రశాస్మహే'.

వ్యాఖ్యాత శ్రీ రాంభట్ల లక్ష్మీనారాయణశాస్త్రిగారు:— "శాస్త్రీయ భూషణ" బిరుదాంచితులు - కవిపండిత శిరోమణులు— సాహిత్యసారసర్వజ్ఞులు - పురాణ ప్రవచన శౌండులు_వావదూకాగ్రగణ్యులు - సత్యనిష్ఠులు - ఆత్మగుణ సంపన్నులు. వీరి కవితాపాండిత్య ప్రకర్షను, గుణసంపదను గుర్తించి సహృదయలోకం వీరిని సౌవర్ణమైన "గండపెండెరము"తోను కంకణ కుండలాలతోను సత్కరించింది. ఇందుకు మించి వీరి యోగ్యతను చెప్పడ మెందుకు! ఇదివరకే వీరు పెక్కు రచనలు చేసి, "సెబాసు" అనిపించుకున్నారు. ముఖ్యంగా కాళిదాసుని నాట్యనాటకాలను సర్వాంగసమంగా తెలుగులోనికి అనువదించారు. మురారి నాటకాన్ని శ్లోకంగా ఆంధ్రీకరించారు. ఆంధ్రశబ్ద చింతామణికి ఆంధ్రలో వ్యాఖ్యానించారు. సాహిత్య వ్యాసాలను శతశః ప్రకటించారు. ఇటువంటి శ్రీ శాస్త్రిగారు ప్రకృతం తారకమహాకావ్యానికి సంస్కృతవ్యాఖ్యనూ తెలుగు తాత్పర్యాన్నీ రచించేరు. "సాధారణోభూషణ భూష్యభావః" అన్న కాళిదాసుని పలుకు, ఇక్కడ మూలవ్యాఖ్యా గ్రంథాలకు సమంగా సరిపోయింది. సాంతరీయకంగా నా విషయం కొంచెం చెప్పవలసిఉంది. శ్రీ శాస్త్రిగారికిన్నీ నాకున్నూ సహృదయానుబంధము, సహృదయానుబంధము, సారస్వతానుబంధము మున్ను సుచిరంగానూ, అనన్యసాధారణంగానూ ఏర్పడిఉంది. అందువల్ల ఆయన సాహిత్యవ్యాసంగాన్ని సాకూతస్యంగా నాకోసారి చూపడం, నేను మెచ్చి "బుర్ర ఊపడము"న్నూ పరిపాటి. అదే తీరులో తారక వ్యాఖ్యను సాకల్యంగా చదువుమనీ, సలహాలిమ్మనిన్నీ" వారు నన్ను కోరడం జరిగింది. అదీగాక 'అల్లుల్లో మల్లుపెద్ద' అన్నట్లు, నవీనవైయాకరణుల్లో నాకొకస్థానం వచ్చింది. తారక కావ్యం విషయంలో వైయాకరణుల అవసరమున్నూ చాలాఉంది. కాగా నేను వ్యాఖ్యానాన్ని ప్రత్య

క్షరము చదవడమున్ను, 'కొరకరానికొయ్య' వంటి కొన్ని ప్రయోగాల విషయంలో నాకు తోచిన సందేహాలను చెప్పడమున్ను జరిగింది. ఈ అవకాశం కలిగినందుకు నాకున్ను ఎంతో ఆనందం కలిగింది. ఘుమఘుమలాడుతున్న కంచెడు బియ్యం పులిహోరకు కొంచెం కరివేపాకు అందించినట్లు' సంతృప్తికలిగింది. 'అమర్చినదాంట్లో అత్తగారిచెయ్యి' అనే సామెతకూడా గుర్తుకువచ్చి నవ్వుకున్నాను, సరే - దానికేమి !

ఇందులో ప్రతిశ్లోకానికిన్ని స్వాదుమధురమైన సంస్కృత భాషలో వ్యాఖ్యానము - తాత్పర్యమున్ను—చివరను ముచ్చటయిన తెలుగులో తాత్పర్యమున్ను, కూర్చబడినాయి. వ్యాకరణాలంకార చ్ఛందో విశేషాలు అవసరమైనంతవరకు సూచనగా చోటుచేసుకున్నాయి. విమర్శలు, వాదోపవాదాలు, శాకదంత పరీక్షలున్ను— పూర్తిగా కాలానుగుణంగా [illegible]బడినాయి. ఈ కాలంవారికి అవి సహించవుగదా! మొత్తం మీద వ్యాఖ్యానం సహృదయరంజకంగాను బాలప్రౌఢ సామాన్యంగాను, సముచితంగాను సాగిందనడంలో సందేహంలేదు. ఇది నా సంపూర్ణానుభవం.

ఇక ప్రోత్సాహకర్త (శ్రీ) శర్మా ఈశ్వరరావుగారు:— (శ్రీ) నారాయణదాసుగారికి దగ్గరబంధువు. (అల్లునికి అల్లుడు), దాసభారతికి ఆత్మబంధువు వాణిజ్యవిశారదులయినా వాణీవిశారదులు కూడా, సహృదయ చక్రవర్తి, సరస్వతీవరివస్యయందాసక్తి గలవారు. అందువల్లనే "దాసభారతీ ప్రకాశ" మహాశతయాగానికి దీక్షితులయ్యారు. సంవత్సరాలతరబడి నిర్విరామంగా దాన్ని జరిపిస్తున్నారు. తగిన యుక్తియుక్తులను పఠించి, సాధనసామగ్రిని సంపాదించి, లోపాలు లేకుండా చూచుకుంటున్నారు. మహాయజ్ఞం పూర్తికావస్తున్నది. అవభృతం సమీపిస్తుంది. అందులో ఒక భాగమే ఈ తారక వ్యాఖ్య. నేనుకూడా

శ్రీదాసుగారి 'జగజ్జ్యోతి'ని సంస్కరించి సారస్వతనీరాజనములో తారకాన్ని సమీక్షించి ఈ అవతారకము రచించి, ఏదో కొంత ఆర్త్విజ్యాన్ని వహించేనని చెప్పడానికి గర్విస్తున్నాను- 'ఆచార్య' యస్. వి. జోగారావువంటివారు 'అధ్వర్యులు' యితే, మావంటి వారు 'ఉద్గాతలు' కావడం పరిపాటి. అదే జరిగింది ఇదంతా జరగటానికి నిదానం శ్రీ ఈశ్వరరావుగారి ప్రోత్సాహం అది లేకపోతే యజ్ఞమూ లేదు-ఋత్విక్కులూ లేరు. 'నిరాలంబా దాస సరస్వతి' అయిఉండేది. 'ఈశ్వరుని సామర్థ్యం' అందరికీ ఉంటుందా - మరి!! కాగా శ్రీ ఈశ్వరరావుగారు సర్వదా సర్వథా సహృదయుల అభినందనాలకు ఆశీస్సులకున్నూ అర్హులు.

చివరగా — ఒక నారాయణుని మూలమూ, మరొక నారాయణుని వ్యాఖ్యానమూ (అద్వైతంగా భావిస్తే మరీమంచిది), కలిగిన ఈ తారకమహాకావ్యం, ఈశ్వరప్రేరితమైన 'అవతారకము'తో కలిసి 'ఆ చంద్రతారకము'గా ప్రకాశించాలని నా ఆకాంక్ష. 'తథాస్తు'

సహృదయసేవకుడు

విశాఖపట్నం-13
24-3-1983

అప్పల్ల సోమేశ్వరశర్మ

ఇంటి అడ్రస్ :

డి. నెం. 50-96-8/ఎ
టి. పి. టి. కాలనీ, సీతమ్మధార
విశాఖపట్నం-13,
పిన్. నెం. (530013)

పీఠిక

శ్రీ గురుమూర్తయే నమః

ఇయ్యది "శౌరకమ్" అను పేర సంస్కృత శ్రవ్యకావ్యము. ఇందు అయిదు సర్గలు. ఒకటి రెండు తక్కువగా మూఁడువందల శ్లోకములు గలవు. జగద్విఖ్యాత యశస్కులైన శ్రీ మదజ్జాడాదిభట్ట నారాయణదాస మహాకవిశేఖరులు రచించిన దీకావ్యము.

బంగారమునకు బరిమళమబ్బినట్లు- రచయితల [illegible] ముగా నవగాహించుకొని సంస్కృతమున [illegible] వ్యాఖ్య రచించినవారు పండిత శిరోమణి; [illegible] తులగు బ్రి. శ్రీ రాంభట్ల లక్ష్మీనారాయణ [illegible]

నేటి మన కీకావ్య మపూర్వమైనది. [illegible] త్సరము నాఁటికే నాగర లిపిలో ముద్రితమై [illegible] దేశముగాఁ (క వయనించి మాక్సుబర్గు [illegible] సంస్కృత భాషా ప్రాచార్యుఁ డగు గెల్డనర్ పండితు [illegible] సర్వవిధములనంతటి మహోత్కృష్టమైన [illegible] గనులారఁ గాంచి, చదువుకొని యాశ్చర్యానంద [illegible] నిస్వార్థ బుద్ధితో శ్రీనారాయణదాసు సారస్వత [illegible] తను పూజోపహారముగా సమర్పించుకొను మహోద్యమ [illegible] కట్టిన బ్రహ్మశ్రీ కరాగ్రి ఈశ్వరరాయ మహాశయుల సంకల్ప [illegible]ము, ఆయన సఫలీకృత మనోరథు లైనారు. అది యాంధ్రుల మగు మాన యదృష్టపరిపాకము.

ఇట్టి యపూర్వ సంస్కృత శ్రవ్యకావ్యమును రచించిన రు మహాంతే ర్వాణి మహాకవి మహాగాయక శిరోరత్నము సంస్కృ తాం ధ్రాంగ్ల

పారశీ కాది బహుభాషా భాండాగారము నైన శ్రీఆదిభట్టనారాయణ దాసుగారు.

"నారాయణదాస జయంతి సందర్భమున" ఆచార్య. కళా ప్రపూర్ణ విద్వాన్ శ్రీ గంటి జోగి సోమయాజులుగారు దాసుగారిని గూర్చి వ్రాసిన వాక్యము వివిధ లోకములలో మహావిద్వాంసుఁ డెవ్వఁడు.? తెనుఁగున దిట్ట సంస్కృతమున స్రష్ట, సంగీతమున సమ్రాట్. వింత వింత నృత్యములతో విరాట్టు, కన్నడము. ఉర్దూ, ఆంగ్లము పారసీకము అరబీ భాషలలో, నేరిమి గలవాఁడు, కళాశా లాధిపుఁ డయ్యు, అఖిల భారతమున సంచరించినవాఁడు. ఒక్క మహా రాజు పోషణలో నుండియు, వివిధ రాజాస్థానములలోను పేరుండి గౌర వింపఁబడిన వాఁడును, ప్రాచీనకవులు ప్రారంభించిన ప్రాంత కావ్య ప్రక్రి యలో సిద్ధుఁడైన వాఁడును, కేవల స్వయంప్రతిభతో అపూర్వకావ్య ప్రక్రియను - సంగీతము సాహిత్యము నృత్యము మొదలైనవాని నన్ని టిని మేళవించి కల్పించినవాఁడు ఏవఁడైన నున్నాఁడా యని ప్రశ్నింప వచ్చు. ఉండినవాఁడు. శ్రీమద్ అజ్జాడ ఆదిభట్ట నారాయణదాసు. తమ కావ్యరూపమున అజరామరులైన ఇతర కవీశ్వరులవలెనే ఆంధ్రదేశ మున ఇతఁడు నేడును ఉన్నాఁడని చెప్పక తప్పదు'' అని శ్రీనారాయణ దాస మహాకవి కృతగ్రంథములు నలువదియొంటిలో ఈ "తారక" కావ్యమున కొక విశిష్టత కలదు. తక్కిన తత్కృతు లన్నియు భారత భాగవత రామాయణములకో, భక్తిప్రభావము లగు స్తోత్రగ్రంథముల కోవకో, భాషావిశేష బోధనకో, సంగీత సాహిత్య వ్యాకరణాది శాస్త్రములకో, భాషాంతరానువాదములకో సంబంధించినవి. ఇఁక నీకావ్యమో యితివృత్తము. మొదలు సర్వమును స్వకపోల కల్పిత మును, స్వదేశ స్వాతంత్ర్య సంపాద[illegible]ము నై గోచరించుచున్నది

ఈ కావ్యము 1910 సంవత్సరమున ముద్రితమైనది. అంతకు పూర్వమే రచితమై యుండవచ్చును. లేదా ఆసంవత్సరమే రచనకూడ జరిగినను జరుగవచ్చును.

అప్పటికి మన దేశము బ్రిటీషు సామ్రాజ్యము చేతిలో అస్వతంత్రముగా నున్నది, అంతకు మున్నే (శ్రీ) "దాదాభాయి, నౌరోజి" మున్నగు మహాపురుషులు కాంగ్రెసు అను పేర "జాతీయ మహాసభ" నేర్పరచి యేటేట దానిద్వారా తమ స్వాతంత్ర్య కాంక్ష బ్రిటీషు సామ్రాజ్య పాలకులకు విన్నవించుకొనుచుండిరి. లోకమాన్యతిలక్ప్రబుద్ధులు కొందఱు సంపూర్ణ స్వాతంత్ర్యము కావలె నని అతివాదు లనిపించుకొనిరి. గోక్లే ప్రభృతులు సామముచే స్వాతంత్ర్యము సంపాదింప యత్నించుచు మితవాదు లనిపించుకొనిరి. ఇది యంతయు 19-వ శతాబ్దితుదను, 20-వ శతాబ్ది మొదటను జరిగిన వ్యవహారము. తరువాత 1905 ప్రాంతమున బంగాళాదేశమును బ్రిటీషుపాలకులు రెండుగా విభజించి, ప్రజలలో పెద్దకలవరము లేవనెత్తిరి. దానినే బంగాళాదేశపు నాయకు లగు" బిపిన్ చంద్రిపాలు, అరవిందఘోషు మున్నగువారావిభాగమును ప్రతిఘటించుచు దేశము నలువంకలం దమకు జరిగిన అన్యాయమును ప్రచారముచేయ వందేమాతరమ్'అనెడి యుద్యమము లేవనెత్తి విదేశీయ వస్తుబహిష్కారము మున్నగు కార్యక్రమములు నడిపిరి. ఆగాలి సోకి ఆంధ్రిరాష్ట్రిమునంగూడ స్వాతంత్ర్యవాంఛ గల మహామహులు కొంద ఱతివాదులుగాను, పెక్కురు మితవాదులుగాను ప్రచారమునకుం దిగి, నాంటి దొరతనముచే సాఫల్యము పొందలేక అయోమయపు స్థితిలో నుండిపోయిరి.

అంతకుమున్ను మహామ్మదీయ పరిపాలనమున మహాబాధ లనుభవించిన ప్రజలు బ్రిటీషువారిపాలనమున చాపక్రింద నీరువలె ప్రాకుచున్న వైదేశిక నాగరకతకు వశులై, శాసన స్వాతంత్ర్యముతో పాటు

[illegible] దూరమై ఆకారమున మాత్రము హై
[illegible] వ్యవహారములకు, మత సంస్కా
[illegible] కోయిరి.

[illegible] యులలో అందును ఆంధ్రుల దుస్థి
[illegible] మితవాద మార్గమున వాంఛాసిద్ధి కలుగున
[illegible] లిగి కావచ్చును. [illegible] జకీయనాయకులవలెc గాక, [illegible]
కవితాశక్తిచే, దేశప్రజల నుద్బోధించి దేశ స్వాతంత్ర్య సంపాదన
నకు, నుపాయముగా, నీకావ్యము రచించినట్లు తోచుచున్నది.

ఈకావ్య నాయకుం డగు తారకుcడే నారాయణదాసుగ
చెలంచున్నదీ కీరమందలి 'అశ్రితకల్పక' మను నగ్రహారమే సువర్ణమ
నదీ తీరమందలి ఆజ్జా డాగ్రహారము, అందుండెడి మహేశ్వరుc డ
పండితుండే దాసుగారి తండ్రియగు వేంకటచయనులుగారు, ఆపండిత
భార్య పేరు చెప్పcబడకున్నను ఆమె గుణగణములకుc బ్రతిబింబమై
నరసమాంబయే తారకునితల్లి. తనభర్త నిత్యము పురాణము చె
చుండ వినుచు నవి యెల్లరకు వారల బోధించుచు 'చదువులవ్వ
[illegible] విజ్ఞాన [illegible] తీర్థగల యాదంపతుల కనిష్ఠపుత
[illegible] రన్న పాట. తారకుcడు మాతృగర్భస్థు
[illegible] cదలు వచ్చి దేవకీ గర్భస్థుcడైన కృష్ణ
[illegible] కుcడు పుట్టిన వెంటనే దేవతలువ
[illegible] ట్లు మాత్రము మార్పcబడినది. న
[illegible] ప్రీతిపాత్రము. దాసుగారు గర్భస్థు
[illegible] కృష్ణపరమాత్మను స్తుతించిన ఘట్ట
[illegible] చేతనో, పునఃపునః భర్తవలన విని
[illegible] డెడివి యని ధ్వనిత మగుచున్నది. లేక

తారకుఁడు పుట్టగనే దేవతలు స్తుతించుట సుసంగతము గా దనిపించు చున్నది.

"తారకుఁ" డన 1 తరింపఁజేయువాఁడు, కర్ణధారుఁడు 2 ఆపదల నుండి తరింపఁ జేయువాఁడు. అని అర్థము. దుఃఖమయమైన యస్వతంత్రమగు భరతదేశమును తరింపఁజేయ బూనిన దాసుగారికి సూర్యనారాయణ నామము సరిపడినది. "తరణి" యన సూర్యుఁడు "తరం త్యనేన సంసారమ్ తరణిః" అనియు తరణి ర్ద్యుమణౌ పుంసి కుమారీ నౌకయోః స్త్రియాం అని యుండుటచేత తరణి, తారక శబ్దములు పర్యాయపదము లైనవి. వేంకటాచయనులుగారు సూర్యమంత్రోపాసకులును, శ్రీ నరసమాంబ, అరసవిల్లి క్షేత్రమున వెలసిన సూర్యదేవుని నారాధించు నది, కావున సూర్యనారాయణుఁ డని నామకరణ మొనర్చిరట, దాసుగారు కూడ అరసవిల్లి సూర్యనారాయణ శతకముఁ జెప్పియున్నారు.

త్రిమూర్త్యాత్మకుఁడును, వేదత్రయస్వరూపుఁడు నగు సూర్యదేవుఁడే దాసుగారు– అని నా యాశయము.

పుట్టిన పిదప తారకుని బాల్యచేష్టలు తదుభయుల భావి జీవితములకును ప్రమాదులుగా దాసుగారి భావనాబలమున స్వభావసిద్ధమానట్లు సృష్టింపఁ బడినవి.

పిదప ఉపనయనము, పౌరాణిక వతంసులగు తమ తండ్రులే గురువులుగా సకల విద్యలకును బీజావాపము జరిగినది. మేరు సమ ధీరుఁడును స్వాతంత్ర్యశక్తి గలవాఁడు నగు తారకునకు పరదేశములను చూడఁ గోర్కెఁ గలిగి "విబుధనగరము" చేరెనంట. దాసుగారును ఉపనీతులై వేదము కొంచెము నేర్చి దండ్రిగారివలన సంస్కృత సాహిత్య గ్రంథములు కొలదిపాటి చదివి విజయనగరమున న్యాయ

వాదిగా నున్న అన్నగారి యొద్దకు వెళ్లి యచట ఆంగ్లకళాశాలలో
ఎఫ్. ఏ. పర్యంతము పఠించుట మున్నగునవి ధ్రువములగుచున్నవి.
అచ్చట మేధావి యగు తారకుఁడును సకల విద్యలను గురువుల యపేక్ష
లేకయే గ్రహించినాఁడట. ఆ పట్టణమునందలి జ్ఞానవృద్ధుఁ డగు నొక
వయోవృద్ధునివలన అంతకు పూర్వ కా ప్రజనము నచటి భూపాలకుఁడు
నెంత ధర్మమార్గమున నుండెడివారో వివరముగాఁ దెలిసికొనెనఁట
తారకుఁ డాపట్టణ మంతయుఁ డాసాంగాంచి, యానాఁటికి నెట్లు మాఱి
పోయినవో తెలిసికొని పరితాపము నొందినాఁడఁట. నాల్గు వర్ణముల
వారును స్వధర్మ దూరులై కన్యా శుల్కాది దురాచార పరాయణులై
పోయిరే యనుకొనుచు, రాజోద్యానము చేరి నాఁటి దేశదుస్థితి నొక
గేయముగా రచించి, యొక చెట్టుక్రిందఁ గూర్చుండి గొంతెత్తి పాడి
నాఁడు. అచ్చటికి సమీపముననే రాజప్రాసాదమున నున్న విబుధపుర
రాజకుమారుఁ డాగానమునకును, కవిత్వమునకును పరవశుఁడై తార
కుని తన భవనమునకు వచ్చుటకు సేవకులచే గుఱ్ఱము నంపెను. తార
కుఁ డాగుఱ్ఱము నెక్కి రాజకుమారుని కలిసికొని యతని ప్రేరణమున
మహారాజును దర్శించెనఁట.

ఈసందర్భము - దాసుగారు సంగీత సాహిత్యములందు నిష్ణా
తుఁడై హరికథా కథన నైపుణ్యముచే నాంధ్రదేశమందే కాక కర్ణాట
దేశ మైసూరు చేరి యచటి మహారాజుగారి యాదరణ ప్రత్యేక సకల
సన్మానములకు భాజనులైన కథ కిది స్మారకముగా నీవాక్యమున ఘటిం
పఁబడినది. రాజపుత్రునిచే మహారాజసన్నిధికిఁ గొంపోబడిన తారకుఁడు
తన సకల విద్యాపాటవమున సత్కృతుఁడై యువరాజుతో బద్ధమైత్రి
గలవాఁడయ్యెను. దేశముయొక్క పారతంత్ర్యమును గూర్చి యిరువు
రును సుదీర్ఘముగాఁ జర్చించుకొని, చంద్రద్వీపమున నున్న సార్వభౌ
ముని దర్శించి స్వదేశమునకు స్వాతంత్ర్యము సంపాదించవలె నని దృఢ
నిశ్చయు లైరి.

ఇంతదాఁక - ఆ త్మాశ్రయముగా నీవృత్తాంతము ధ్వనించుచు నెంతయో రమ్యతరముగా నున్నది. తారక రాజపుత్త్రుల యీసంక ల్పము నాఁటి మితవాద నాయకుల తీవ్రయత్నములకు సూచకంగాఁ గనపడుచున్నది. అతివాదులును విప్లవవాదులు నగు లోకమాన్య వ్రభృతులును సావర్కారు సోదరులును బ్రిటీషువారి నెదిరించి, వడ కాని శిక్షలకు పాలై యేమియు సాధింపఁ జాలక పోవుట చూచి కావచ్చును. దేశాభిమాన పూరిత హృదయు లగు దాసుగారు భంగ్యంతర ముగా మితవాద మార్గమునకొకసుగమమగు మార్గమును చూపఁ దలఁచి తారక రాజపుత్త్రుల విదేశయాత్ర ముందుగా కల్పించిరి. బ్రిటీషుచక్రవర్తిని దర్శింప ఇంగ్లాండునకు వెళ్ళవలెను గదా దానికై ముందుగా నౌకాయాత్ర కల్పింప నెంచినారు. ఆయన యేదే నొకసంద ర్భమున ఓడప్రయాణము చేసినారో లేదో తెలియదు. కాని మహాకవి గావున చూచినట్లే వర్ణించినారు.

సంతపాల నృసింహా . . త . కవివర్ణ రసాయనమున సత్కవులఁ గూర్చి యిట్లు చెప్పెను.

చ. మనమునఁ గొన్న నెవ్వగ . . మాన్ప ఘటింతురు కావ్యసమ్మదం
బనఘ కథాముఖంబున హితాహిత బోధ మొనర్తు రింపుగా
గనుఁగొనుకంటె నద్భుతముగా నెఱింగింతు రతీంద్రియార్థముల్
ఘనమతు-లెల్లవారికి నకారణబంధులుగారె సత్కవుల్.

అని దాసుగారు ఘనమతులు గావున నిందియములకుఁ గోచరింపని పదార్థములను గూడఁ జూచి . . . కంటె నద్భుతముగా వర్ణించినారని నాయూహ.

తారక రాజపుత్త్రులు నౌక నెక్కిరి. ఆయోడ తెలుఁగువారి యోడ కాదు. అది స్టీమరు. ముందుగా కోడివలె కూఁత వేసినది. అది

విని యాత్రికు లందఱును నోడ నెక్కిరి. ఓడ బయలు దేరినది. పొగ చిమ్ముచున్నది యాత్రికులకు పరదేశ మెప్పుడు చూతుమా అని యాత్రము కలిగినది. నౌక వేగముగా నడచుచున్నది. ఓడవాండ్రును ప్రయాణికులును హాయిగా నున్నారు. తిమింగిలాదిజంతువులు కనఁబడు చుండెను. నీటిని చీల్చుకొని నౌక వెళ్ళుచుండ సముద్రము రెండు పాయ లైనట్లుండెను. యాత్రికులు భోజనాదికము తలఁచుకొనుచు నౌకరితో నౌకరు చెప్పుకొనుచుండిరి.

దికలు మాఱి నట్లయ్యెనట. త్రాగుటకు దెచ్చుకొనిన మంచినీరు నేయివలె అతి మితముగా వాడుకొనుచుండిరి. యాత్రికులు రుచి నెంచక యన్నమును దినుచుండిరి. అంతట భయంకర మైన యెదురుగాలి వీవ దొడఁగెను. నావికుఁడు గాలికి భయపడుచున్న యాత్రికులను ఇంటి యరుగున నుండెడి కోళ్ళగూటిలోనికి కోళ్ళను ప్రవేశపెట్టినట్లు ఓడలో పలి భాగమున ప్రవేశపెట్టెఁనట. క్రమముగా కొంతసేపటికి గాలి తగ్గెను. ప్రమాదము తప్పి నౌక పూర్వమువలె వేగముగా పోవుచుండెను. యాత్రికులు సంపదలఁ గాంచిన దరిద్రులవలె, ఆరోగ్యము పొందిన రోగుల వలె నిర్భయులై నారు. అంత నౌకనాఁడు ప్రాతఃకాలమునకు గమ్యస్థానము కనఁబడ, తారకుఁడును రాజపుత్రుఁడును, ధూమనౌక (స్టీమరు) నుండి యొక పెద్ద పడవ నెక్కి యాత్రికులతో పాటు ఒడ్డెక్కిరి. ఇది నౌకాయాత్రఁ స్వానుభవ మున్నవారై నను దాసుగారివలె ఏచిన్న యంశమును విడువ కుండఁ జెప్పఁగలరా! అవర్ణనము నిరుపమానము అసవ్యసాధ్యము.

తరువాత నాచంద్రపట్టణ వాసుల యుత్తమోత్తమమైన యాచార వ్యవహారములు, వారి యాదరమును బహువిధముల వర్ణింపఁబడెను. ప్రజల మెచ్చికచే ఆచంద్రద్వీపమునందలి సార్వభౌముని వలన తారక రాజకుమారులు అమితాదరము నొందినారు. "మీ సామ్రాజ్యములోని

మా దేశమునకు స్వాతంత్ర్యము - కావలెనని కోరుటకే తాము వచ్చి నట్లు విన్నవించిరి. తారక రాజపుత్రులు శౌర్య ధైర్య సాహసములకును వారి సకలవిద్యా పాటవమునకును మెచ్చుకొని, రాజసభా ముఖమున వారిద్దఱను సేనాధిపతులుగా సార్వభౌముడు నియోగించెను. అప్పటికి నా సార్వభౌముని సోదరుడు శత్రువుచే చెఱబట్టబడినట్లు చెప్పుటయే తడవుగా వా రిద్దఱును సేనలతో వెడలి ... యుద్ధపరికరములు అనగా జలాంతర్గాములు తుపాకులు ... బాంబులు మున్నగు వానిని గొని శత్రుసైన్యము నాశనము చేసి బంధితుడై యున్న శత్రువులతో పోరాడి క్షతగాత్రుడై ... నున్న సార్వభౌముని సోదరుని జేరిరి. తారకుడు గాయమునకు ... కట్టు కట్టి తెలివి తెలిపించి, పథ్య పానాదులచే స్వాస్థ్యము కలిగించెను. ఆ సందర్భమున శరీర శాస్త్ర మంతయు వర్ణింపబడెను. అది ... ఆయుర్వేద విజ్ఞానము నకు కరదీపికగా వెలసినది.

తరువాత తారక రాజకుమారులు చక్రవర్తి సోదరుని వెంట బెట్టుకొని చంద్రద్వీపమునకు వచ్చి చక్రవర్తిని ... దర్శించిరి. ఆ సందర్భమున దుర్భిణీయంత్రము వర్ణింపబడెను. సార్వభౌముడు తన సోదరుని వలన వారి ... చాకచక్యము ... మెచ్చుకొని, వారి కభీష్టమైన భారతదేశమునకు స్వాతంత్ర్య ... వర మొసంగెను. మరియు నా దేశమునకు పాలకుడుగ ... రాజకుమారునే నిర్ణ యించెను. తారక రాజపుత్రులు ... అంతట చక్ర వర్తి పెండ్లికి సిద్ధముగానున్న తన ... రాజకుమారునకిచ్చి పెండ్లి చేసెను. పెద్ద వి...మానముమీద ... దఱను ... సాయ మిచ్చి విబుధపురమునకు పంపెను. సార్వభౌముని సోదరుడును రాజ కుమారుని భారత రాజ్య పాలకుడుగా పట్టాభిషేకము చేసెను. అంతట తారకుడు సంతోష ... రాజకు ... తన ... కిరీటము

నెలకొల్పి దీవించెను. దేశమునకు స్వాతంత్ర్యము వచ్చెఁగదా అని తృప్తిపడెను. సార్వభౌముని తమ్ముఁడు స్వదేశమున కేఁగెను.

తారకుఁడును సకల సౌభాగ్య లక్షణవతి యగు నొక యుత్తమ బ్రాహ్మణ కన్యను పెండ్లాడి, ఆ భారతనాయకునివలన మహోన్నతములగు పారితోషికములఁ గొనుచు - ప్రాణపద మగు మిత్రుఁడై స్వతంత్రుఁడై సుఖముగా నుండెను. ఇది తారక కావ్యమునందలి యితివృత్త సంగ్రహము. ఆ యితివృత్తమంతయు శ్రీ లక్ష్మీనారాయణ శాస్త్రిగారు వ్యాఖ్యానించియే యున్నారు. కావున దాసుగారి కావ్య రచనమునకు కారణముగా నా చెప్పిన దేశస్వాతంత్ర్య పిపాసకు ద్యోతకములగు దాసుగారి రచన నుండియే తెలిపెదను.

తారకుఁడు అనఁగా - దాసుగారే కదా! ఆతఁడు మొట్టమొదట

శ్లో॥ "అమల లలితరూపః సర్వవేదః, ప్రశాంతః
సకలజనసమానః సర్వతంత్ర స్వతంత్రః.
విజిత సమవయస్కః నిత్యయా సద్యశస్కః ఉ-
ద్భ్వలమత వా[illegible] కా[illegible]నం [illegible] తు[illegible]

[illegible]డైన తారకుఁడు - సాటిలేని రూపముగలవాఁడు, స[illegible]సినవాఁడు, - శాంతస్వభావుఁడు - అందఱియందు సమ[illegible]. సర్వతంత్రములందు స్వతంత్రుఁడు, విద్యచే తన [illegible] స[illegible]ఁడు. పేరొందినవాఁడునై పరదేశములన [illegible] వా[illegible]ెను.

[illegible] విడిచి విబుధపురి [illegible] - [illegible] క్షోభించుచు [illegible]—

[illegible] దేవం [illegible]
[illegible] వత్త[illegible]

శకాధీశ్వరో భారతవైశ్వర్య మావత్,
జగో నాన్యదుఃఖం వినైవస్య సౌఖ్యం.

అనఁగా - శకాధీశ్వరుఁడు (తురుష్క ప్రభువో, ఆట్టివాఁడో) కులస్త్రీలను ఎత్తికొనిపోవుచు, బ్రాహ్మణులను నిందించుచు. దేవాలయములను గూల్చివేయుచు, పట్టణములు కాల్చివేయుచు, ప్రభుత్వము సాగించుచున్నాఁడఁట ప్రజలు సౌఖ్యము నెఱుఁగక సర్వదా దుఃఖమును పొందుచున్నారఁట. ఇది బహుశః ఆనాటి ఉత్తరహిందూస్థాన దుఃస్థితి కావచ్చును.

విబుధపురము చేరినపిదప అచటి వృద్ధులవలన ఆంధ్రదేశము, అందును ఆవిబుధపురరాజుల పరిపాలనమున ప్రజలుపొందిన సౌఖ్యము ధర్మము, సత్యము, వర్ణాశ్రమ ధర్మనియతి, పూర్వమెట్లుండెడిదో విని తారకుఁ డెంతయో మొదట ఆనందించెను.

శ్లో॥ శ్రుతి నిగదిత మార్గం నాజహో న్నిర్విశేషం
దృఢ మిహ పరపద్యాం న హ్యవాలంబ తాఽయం
అనుమతి బహు దుఃఖం నో సుఖం మానవోఽద్యా
పకృత మపకతం దుర్వృత్త ఉన్మత్త చిత్తః-" 4-82

అచ్చట జనుఁడు వేదవిహిత మార్గమును పూర్తిగావిడువలేదు పూర్తిగా విదేశీయుల మార్గము నవలంబింపలేదు. దుర్వ్యాపారములలో, పిచ్చివానివలె నైపోయి ఏదిసుఖమో ఏదిదుఃఖమో కూడ తెలిసికో లేకున్నారు. అప్పటి దేశస్థితియన్నమాట. వారినిజూచి జగత్తంతయు నిట్లే యున్నది. కావున నెట్లయినను యుపకారముచేసి యుద్ధరింపవలెనని ఉదారుఁడగు తారకుఁ డనుకొనినట్లు "స జగ దుపచికీర్షు స్తర్కయన్ న్నమ్యుదారః" అని చెప్పఁబడెను. అప్పుడు కర్మభూమియను మన దేశమునుద్దేశించి-

శ్లో॥ జనని! తవ జనోఽ తిక్రమ్య వేదోపదేశం
ప్రతిదిన మచరత్ స్వచ్ఛంద హీనో హతాశః

ఇతి ముహు ర్భరత స్త్వం సుప్తు రోరుద్యమానా
ద్విజ నివద నిలాపైః సంధ్యయోః కర్మభూమే.

అమ్మా! ఓ కర్మభూమి! నీవు ద్విజులు వేదోపదేశము విడనాడి "స్వేచ్ఛ యెందును లేనివారై తమ కడుగంట సర్వదా ప్రవర్తించుచున్నారు." అని రెండు సంధ్యలయందును కూసెడి పక్షులకూత లనెడి యేడ్పులచే మాటి మాటికీ గట్టిగా విలపించుచున్నావు"-

అనుచు బహు గుణ లలితముగా వాగ్గేయకారుడు కావున పెద్దగా పాడినాడు.

శ్లో. అభినవ రుచిరోహా ప్రతిభా కావ్య సృష్టే. రపి సకల జనానాం
మోహకృద్ గానశక్తిః" 4-53

క్రొత్త క్రొత్తవి యైన యూహలతో కవిత్వము చెప్పుట వలనకంటె గానశక్తి వలన సకల జనులకును మోహమును కల్గించెను. తరువాత "పా... ..." అని చక్రవాకపక్షి దేశాభిమాని వలె పరిశోధించెను ... వెల్లడించెను.

పిదప విబు నగర రాజప్రముఖుని స్నేహము మహారాజదర్శనము జరిగినపిదప ఆ రాజకుమారుడు తా రనుకొనెను-

"ముహు రఖిలజన యోగక్షేమ మాలోచయంతౌ" 4-56 తన జన్మదేశముయొక్క యోగక్షేమములను మిక్కిలిగా ఆలోచించినారు. తుదకు-

శ్లో॥ జగదధిపతి మద్యా గోపాయతుం స్వే
బహుళ ... దేవదేవం,
న ముఖ ... మంతరేణ
వ ధిశి ... ధామనాశాం" 4-58

మిగుల జ్ఞానవంతులగు నాయుద్దలు యువకులును, తమ్ము వెంట నంటి యుండి రక్షించుకొలుకున్న జగదీశ్వరుఁడైన దేవదేవుని పునస్మృతందు ప్రార్థించి దేశమునకు స్వాతంత్ర్యము లేనిదే సుఖము కలుగదని దృఢ నిశ్చయము కలవారై, తత్సంపాదనార్థము పొగరౌడ (చిన్న దేవును) చేరిరి-

ఈ శ్లోకములందు కవితాచమత్కృతి కొట్టవచ్చినట్లు సర్వత్ర కనఁబడుచున్నను అంతర్వాహినిగా దేశ స్వాతంత్ర్య సంపాదనకై యుపాయాన్వేషము ముఖ్యముగా తోచును-

ఇది యానాఁటి రాజకీయముల ముచ్చట, ఇవ్వు డట్టి బాధలు దొలఁగినవి. దైవకృపవలన స్వరాజ్యము వచ్చినది, కావున ఆ రాజ కీయ వ్యవహారముల చింతనము కట్టిపెట్టి మహాకవి, మహాగాయకుఁడు, భాషామహాపండితుఁడు, హరికథా పితామహుఁడగు నారాయణదాస మహాశయుని సంస్కృత కవితాసరస్వతికి రత్నకిరీటమైన తారకకావ్య మునఁ గల శబ్దార్థ రామణీయకము హృదయముచే నాస్వాదింతము-

తారకము పంచసర్గ పరిమిత మగు సంస్కృత శ్రవ్యకావ్యము అని ముందుగానే చెప్పియున్నాము 1, 2 హెచ్చో తగ్గో - మూఁడు పందల శ్లోకములు గలవు. కావ్యాదర్శమున దండిమహాకవి.

"సర్గై రనతి విస్తీర్ణైః శ్రావ్యవృత్తైః సుసంధిభిః
సర్వత్ర భిన్నవృత్తాంతై రుపేతం లోకరంజనమ్"

అని కావ్యాదర్శమున కావ్యమందలి అవాంతర విభాగములైన సర్గ ములు అతివిస్తారముగా నుండరాదు. అందలి వృత్తములు శ్రావ్యము లుగా నుండవలెను. ఇతివృత్తము విడిపోకుండ సర్గములన్నిటియందును కలసి వచ్చుచుండవలెను. ప్రతిసర్గాంతమునను వేఱువృత్త ముండవలెను:

అని చెప్పిన నియమమున కీతారక కావ్యము సరిపడియే యున్నది. కాని యీ సర్గముల సంయోజనమున దాసుగారి ప్రత్యేకత యొకటి లేకపో లేదు. ఆదికావ్యమైన వాల్మీకి రామాయణము మొదలు, కాళిదాస, భారవి, మాఘ, నైషధాది సకలకావ్యములందును వెనుకటిసర్గాంతిమ శ్లోకమునను, అనంతర సర్గాది శ్లోకములను, ఛందోవిషయమున సంబంధము కానరాదు. కాని యీకావ్యమున నొక వైలక్షణ్యము కనం బడును.

1) సర్గమున :- అన్నియు ఉపజాతివృత్తములు, తుదిని మాలినీ వృత్తము

2) సర్గమున :- అన్నియు మాలినీవృత్తములు- సర్గాంతమున అనుష్టుప్ఛందము.

3) సర్గమున,-అన్నియు అనుష్టుప్పులే. తుదిని ఉపజాతివృత్తము

4) సర్గమున :- నానావిధ వృత్తములు తుదిని ప్రహర్షిణీ వృత్తము

5) సర్గమున - అన్నియు ప్రహర్షిణీ వృత్తములే- తుదిని శార్దూల విక్రీడిత వృత్తము - చక్రబంధము (బంధకవిత్వముతో సమాప్తి.

ఒక్క నాల్గవసర్గమాత్రము విడిచి అన్నిసర్గములును ఆద్యంత శ్లోకములు శృంఖలాబద్ధము లగుట అపూర్వ సృష్టి.

చతుర్విధ కవిత్వములలో నొకటిగా నెన్నంబడు బంధకవిత్వము ప్రాచీనులైన భారవి మాఘ మహాకవుల కావ్యములందును, అర్వాచీనుడగు వేంకటాధ్వరి కృతమగు లక్ష్మీసహస్రకావ్యమునను కనంబడు చున్నవి. ఆంధ్ర కావ్యములందు పారిజాతాపహరణము, సరసభూపాలీయము మున్నగు వానియందు హెచ్చుగా గనంబడును. దాసుగారు ఆశ్రితను గూడ తమ వైశిష్ట్యము చూపినారు-

ఇక శబ్దార్థా మూర్తి రాఖ్యాతౌ - కావ్యసంపదః” అని కావ్యమునకు “శబ్దము, అర్థము” రెండును శరీర మనినారు లాక్షణికులు- అర్థము మాట యటుండ దాసుగారు శబ్దముమీద చేసిన సాము గరిడీలు అత్యద్భుతము- కావ్యారంభమున-

“స్వభావ పాండిత్యబలేన కుర్వే కావ్యం, - పతత్రి సహసేవనీడం” అని ప్రతిజ్ఞ చేసినారు. పక్షి స్వశక్తిచేత (ఇతరు లెవ్వరు నేర్పకయే) తన గూఁటిని వలెనే- నేను స్వభావసిద్ధమగు పాండిత్యశక్తిచేత నీకావ్యమును చేసికొనుచున్నాను - అని భావము.

ఇందు “సహసా, కుర్వే.’ అను రెండు పదములును అసామాన్యములు- “సహసా, అనునది” అతర్కితము- అను నర్థముగల అవ్యయము కాదు, ద్రవిణం తరః సహో బల శౌర్యాణి స్థామ శుష్మంచ అను కోశమును బట్టి ‘శక్తి’ అను నర్థముగల సకారాంతమగు ‘సహస్’ శబ్ద తృతీయైకవచన రూపము- “స్వశక్తిచేత” అని దాని కర్థము- “కుర్వే” అను క్రియాపదము - ఆత్మనేపదము- క్రియాఫలము కర్తృగామి యగుచో ఆత్మనేపదము ప్రయోజ్యము- అని సూచించుటకే ఆత్మనేపద రూపము ‘కుర్వే’ ప్రయుక్తమైనది- ఇట్టి రహస్యము లందందు కనఁబడుచుండును.

కావ్యరచనా రంభమున నాయన చేసిన ప్రతిజ్ఞావచనములలో- “ఈ తారక మనెడి గ్రంథమున నున్న శ్లోకములందు పాదపూరణమే ప్రయోజనముగాఁ గల “తు-హి-చ-స్మ-హ-వై” అను పదము లుండవు. ఒకటి రెండు మూడు సర్గములందు వరుసగా లుఙ్, లఙ్, లిట్ క్రియాపదము లుపయోగింపఁబడినవి. రెండు మూడు సర్గములందు భూత కాలమును బోధింపని క్రియాపదములు లేవు. ఈ కావ్యము వైదికములు గానట్టి పాణినీయ సూత్రముల కుదాహరణములు” అను

భావము గల దానుగారి సంస్కృత కావ్యములకు రాంభట్ల పండితుల వారి అనువాదము.

ఈ విషయమునకు చేరువగా శ్రీ లక్ష్మీనారాయణశాస్త్రిగారు సంస్కృతవ్యాఖ్యయును, ఆంధ్రవివరణమునందును ప్రదర్శించుచునే వచ్చినారు. మొదటిశ్లోకమున సంస్కృత భాషా ప్రాశస్త్యము వర్ణింపఁబడెను. అందు తమ యుద్దిష్టార్థము తెలుపుటకు మరొక ధాతువు ప్రయోగింపవచ్చును. కాని "పరిష్కరోతి" అను క్రియాపదమునఁ గల చిన్నవిశేషము చూపఁబడినది. "పరి+కరోతి" అను నెడ "సంపరిభ్యాం కరోతౌ భూషణే" అను సూత్రముచే కృధాతువునకు సుడాగమము కలిగి "పరిష్కరోతి" అనురూప నిష్పత్తిని తెలుపుటకే ప్రయుక్తమైనది.

4-వ శ్లోకమున :- "అవాత్సీత్" అను పదము 'వస' ధాతు లుఙ్ ప్రథమపురుషైకవచనరూపము. "వస" ధాతువునందలి సకారము తకారముగా మారుట నొక వైచిత్రి "(సః స్యార్ధధాతుకే" సస్య తః స్యాత్సాదావార్ధధాతుకే" అను పాణినీయము దాని కాధారము.

2-వ శ్లోకము :- "ఉత్తపతే" అని ప్రయుక్తము దానికి 'ఉజ్జ్వలశోభాం కరోతి' అని వ్యాఖ్యానింపఁబడినది. "తప" ధాతువు భ్వాది దివాది చురాది గణముల మూడింటను వరుసగా 'వరుసగా దాహే, ఐశ్వర్యే, సంతాపే' అను నర్థములతో పరస్మైపదముగా నున్నది. ఆ తపధాతువే 'ఉద్విభ్యాం తపః" అను సూత్రముచే - ఉత్ వి' అను ఉపసర్గములకంటె పరమందున్న "తప" ధాతువు "ఆత్మనేపదము" అగుటయు ఉపసర్గబలముచే దాహాద్యర్థములు పోయి ప్రకాశించు అనెడి అన్యార్థము గూడ పొందినది.

2-వ సర్గము :- 'అసుఖ్యత్' అని కలదు. అది యొక విచిత్రమైన ధాతువు. "సుఖ దుఃఖ తత్క్రియాయాం" అను ధాతువులై.

కంఠాన్ గణపతిముని గారు "కంఠాద్ఘో [illegible]తో [illegible] సూత్రి
ముచే యాదాగమము వచ్చి సుఖ్యా, దుఃఖ్యా [illegible] ఘాతు[illegible]యను. దాని
అందలి 'సు..' అను దానికి 'లజ్' లో '[illegible]సుఖ్యాత్' [illegible] ప్రథమపురుష
పైః వచనమునకు గలిగిన రూపము.

మఱియు నా యూధాతువులపై విశేషార్థములను దెలుపు సన్, క్యచ్, యఙ్, యఙ్లుక్, క్విప్, మున్నగు ప్రత్యయములు వచ్చి, ఎట్టి పరిణామమొందునో, అందుచే కర్తృభావార్థములం దెట్టి పరిణామమొందునో యట్టి విశిష్టరూపము లీ కావ్యమున నించుమించుగా ప్రతిశ్లోకమునం గనంబడును మన్ననకై నాచేత నైనంతలో వ్యక్తీకరణ చేసినచో [illegible] బ్రహ్మశ్రీ లక్ష్మీనారాయణశాస్త్రిగారు వ్రాసిన వ్యాఖ్యయందు చెప్పి చూపిన యెడ- ఆ వ్యాఖ్యకు వ్యాఖ్య చేయవలసివచ్చును. [illegible] శ్రీ శాస్త్రి గారు రేఖామాత్రముగా నన్నిటిజంతరూప విశేషములను చూపుచు[illegible] వచ్చినారు.

1-వ స. 45. 'అతు 'పూర్వక' ఘా[illegible] [illegible] జ్ లో (భృశార్థమున)చేసి- కర్త్రర్థమున- "లుజ్"తో [illegible] 'న[illegible] భూయి' అను రూపము కూర్పంబడెను [illegible] - [illegible]బుధితాం' 'బుధ అవగమనే' అను ధాతువుపై [illegible] లుజ్‌లో ప్రథమపురుష ద్వివచనాంతమైన రూప[illegible], [illegible] బోభూయాం బభూవే, వితూంచ కాత్రతే. [illegible] వచ్చుంది, మున్నగు అపూర్వములగు క్రియా[illegible] తెలిసికొందగినవి. యిందు శోకాల్లు. సంధిక[illegible]మున - నోకచిత్రము చూపబడినది.

4-వ సర్గము 34-వ శ్లోకము :- ([illegible]) అష్టాంశ [illegible]క్షౌహిణీం [illegible]మిసేనాం హత్వా [illegible] సాదరం [illegible] [illegible] అభ్యాంక [illegible] స్యాత్ ర దో[illegible] కిం "కిమ్యు[illegible]" [illegible] ధర్మస్య [illegible] "అనగా కురు[illegible] యెనిమిది యక్షౌహి[illegible]

[illegible] ను వధించి, నా రాజ్యమును [illegible] పీ రిద్దఱు [illegible] వీరిని మేము ప్రత్యుపచార మేమి చేయవలెనో, సభ్యు [illegible] యొక్క ధర్మశాస్త్రము లే మేమి చెప్పుచున్నవో తెలు [illegible] భావము.

[illegible] ద్విసర్గ, ప్రార్వ[illegible] వాదిసంధులు సామాన్యము [illegible] కిమ్ముక్తం' అనెడి సంధి కార్యమునఁ గల చమత్కా [illegible] కిమ్ + కిమ్ + [illegible] + ఉక్తమ్! అను వీనిలో రెండ [illegible] మకారమునకు పరమైన 'ఉకారము' వితర్కార్థమ [illegible] కాన 'ఓ[illegible] ప్రాజీనాజ్' అను సూత్రముచే [illegible] సంజ్ఞ నొందినది. కావున 'ప్లుత ప్రగృహ్యా అచి [illegible] సూత్రముచే ప్రకృతిభావము అనఁగా సంధి లేకుం [illegible] కిమ + ఉక్తమ్ = 'కిముఉక్తమ్' అని యొక్కరూపమ [illegible] నున్నది. దానికి వికల్పముగా బాధకమై 'మఞ ఉ[illegible]' అను సూత్రముచే కిమ్ శబ్ద మకారమునకు పరముగా [illegible] ఉపకారమునకు ఉక్తమ్' అను దానిలోని ఉకారమ [illegible] ఆఉకారమునకు వకారము వికల్పముగా నాదేశమై కిమ్ + [illegible] + ఉక్తం = 'కిమ్వుక్తమ్' అనియు - వెనుకటి ప్రకృతిభావమ ([illegible]) చే 'కిముఉక్తమ్' అనియుఁగూడ నుండును.

[illegible] రహస్యము తెలుపవలె ననియే పాణినీయమున [illegible] యీవిశిష్ట సంధిలోని పదబంధమును ప్రకరణోచితముగ నమకూర్చినట్లు కూర్చినారు.

"[illegible] 1 శ్లోకమునః- వేదద్రష్ట్రాపిసేవ్యా" అని ప్రయుక్త [illegible]. వేదద్రష్ట్ర + ఋషిసేవ్యా = వేదద్రష్ట్రాపిసేవ్యా అని సవర్ణ దీర్ఘ సంధియే కాని 'పిత్రాణము'' అనునట్టి వొకట రెంటం దక్క [illegible] అ, ఇ, ఉ. ల సవర్ణదీర్ఘ సంధివలె ఈ ఋకార సవర్ణదీర్ఘసంధి

అంత పరిచురము కాకపోవుటచే చూడఁగనే ఏదియో యొక చింత స్ఫురించును.

4. 47 శ్లోకము-"పాణౌకృత్య జయార్థం రక్షన్తౌ వ్రతవాం మా
భూభర్తార మాపేతాం వత్సోదర్య యుగే ది" అని

కలదు. దీని వ్యాఖ్యానమున "జయార్థం = జయలక్ష్మిం అనునది కల్యా దపఠితము అనుకొందును. అచట "జయర్ధిం" అని కవిపాఠమై యుం డును. "జయ + ఋద్ధిః" సూర్యారాయాంధ్ర నిఘంటువున "ఋద్ధి" శబ్దమునకు 1 సమృద్ధి 2 పార్వతి 3 లక్ష్మి అనియు మేదినీ నిఘంటు వున "ఋద్ధిః స్యా దావధీభేదే సమృద్ధా వపి యోషితి" అనియు నుండుటచే జయర్ధిం = జయసమృద్ధిని, లేక జయలక్ష్మిని" అనుకో వచ్చును. "పాణౌకృత్య = వరిణీయ" అనెడి వ్యాఖ్యయు నుసంగత మగుచున్నది. ఇది "పాణౌకృత్య అనునది నిత్యం హస్తే పాణా వుపయమనే" అను పాణినీయముచే జయలక్ష్మిని పెండ్లాడి అనఁగా సంపూర్ణ విజయము పొంది అను అర్థము స్పష్ట మగుచున్నది ఈ "పాణౌకృత్య" అను సమాసమునందలి చమత్కారము చూపక నించియే దాసుగారు చక్కఁగ కూర్చినారు. హస్తేకృత్య, పాణౌ కృత్య, అని చూపఁబడిన సమాసములందలి హస్తే పాణౌ అనునవి ఏకారాంతములైన అవ్యయములు. వానికి హస్తే పాణౌ అర్థము అని వ్యాఖ్యానింపఁబడెను. "పాణౌ+కృత్వా" అను వాక్యము సమాసము చేయఁబోవ-సమాసేఽ నఞ్ పూర్వే క్త్వో ల్యప్ అను సూత్రముచే కృత్వా అనుదానిలోని 'క్త్వా' ప్రత్యయమునకు ల్యబాదేశము. మాదే శమై పాణౌకృత్య "అనురూపము నొందినది ఇది యొక చిన్నమైన మార్పు కాదా?

1 సర్గము 16 శ్లోకమున సకల మఖ స్వర్గమున అనుద్ధమున సర్వం దివం అని దాసుగారు ప్రయోగించిరి. దివ్ శబ్దమునకు స్వర్గము 2 ఆకాశము. అని అర్థములు గలవు. ఆరెండర్థములందును ఆ శబ్దము

స్త్రీలింగము, "సురలోకోద్యో దివౌ ద్వే స్త్రియామ్" అనియు, 'ద్యో దివౌ ద్వేస్త్రియా మభ్రమ్' అనియు అమరకోశమున స్పష్టముగా నున్నది- దాసుగారు నపుంసక లింగముగా నెట్లు ప్రయోగించిరి? అని చూడఁగా అమరవ్యాఖ్య యగు సుధయందు - "ద్యౌః స్త్రీ స్వర్గేచ గగనే దివం క్లీబం తయోః స్మృతం" అని యేనిఘంటువులోనిదో కాని చూపఁబడెను - ఆరూప ప్రకటనమునకే దాసుగారు సర్వం, దివం అని నపుంసకలింగముగా ప్రయోగించినారు-

5-వ స 18 శ్లోకమున - తిష్ఠమానా అని ప్రయుక్తము 'ష్ఠా' ధాతువు పరస్మైపదము దానికి లిడర్థమున శతృప్రత్యయము వచ్చి పుంలిగమున తిష్ఠన్ అనియు స్త్రీలింగమున తిష్ఠంతీ అనియు రూపము లొందును. అట్టియెడ తిష్ఠమానా యని ఆత్మనేపదమునకు రాఁదగిన శానచ్ ప్రత్యయమెట్లువచ్చెను? అనినచో 'ప్రకాశన స్థేయాఖ్యయోశ్చ' అను సూత్రమునచే ప్రకాశనార్థమునను, స్థేయార్థమునను ఆ ష్ఠా, ధాతువే ఆత్మనేపదమగును, శాన శాన జంతమైనది. ఈశ్లోకమున సార్వభౌమ నిస్పృతికి రాజపుత్రుని కొఱకై అనురాగ ప్రకాశనము చేయుచున్నది. అనుకూలమున ప్రకృతమునకు చక్కగా కుదిరినది. దీని కుపష్టంభకముగ భట్టికావ్యమున - శూర్పణఖ భార్యాయము కుఁడగు రాముని విడిచిపెట్టి "తస్థే సౌమిత్రయే సకా 'అని ఆత్మనేపదమున తస్థే అని ప్రయుక్తమైనది, 'రామం భార్యార్థం అవజ్ఞాయ, సౌమిత్రయే శ్లాఘ హ్నుఙ్ ఇత్యాదినా సంప్రదాన సంజ్ఞా, తస్థే స్వాభిప్రాయం మైథునాయ ఆవిష్కృతవతీ ప్రకాశన స్థేయాఖ్యయోశ్చ ఇతి ప్రకాశనే తఙ్' అని వ్యాఖ్యానింపఁబడెను. లక్ష్మణునికొఱకై తెలియునట్లు తన భోగేచ్ఛ ప్రకటించినది అను నర్థమున తస్థే అని ఆత్మనేపదరూపము ప్రయుక్తమైనట్లే యిచటను తిష్ఠమానా అనః ఆత్మనేపదమున వచ్చు శానజంత రూపము దాసుగారు ప్రయోగించుట యెంతయు శ్లాఘ్యము

5-48 శ్లోకమున తిష్ఠద్గు పదప్రయోగము గలదు. అది అవ్యయీభావ సమాసము పాణినీయమును 'తిష్ఠద్గు ప్రభృతీని చ' అని విన

రింపఁ బడినది "తిష్ఠద్గు" అనగా ! దోహనకాలము. ఆవులను పాలు పితుకు వేళ. దీనిని బట్టి మహాకవి 'ఆతిష్ఠద్గు జపన్ సంధ్యాం ప్రక్రాన్తా మాయతీగవం ప్రాతస్తరాం 'పతత్రిభ్యః ప్రబుద్ధః ప్రణమన్ రవిం' అను శ్లోకమున భట్టికావ్యము, 4-18 లో ప్రయోగించెను. సంధ్యాం సంధ్యాకాలం అధికరణం, దేవ "అత్యంత సంయోగే ద్వితీయా ! ప్రక్రాంతాం. ఆయతీగవం, ఆయత్యః ఆయాంత్యో భవంతి యస్మిన్ కాలే గావః, అస్మిన్ ఆయతీగవం, ఆరబ్ధాం. ఆఙ్పూర్వా దిణః శతరి, "ఇణో యణి" ఇతి యణి, జీపి చ రూపం, ఆయతీతి, గావోపి గోచ రాత్ గోష్ఠ మాయాంతి దివస స్యార్ధనాడికావశేషే. సంధ్యాపి తదైవ వర్తతే.

"కియంత మేవం జపన్" ఇత్యాదా- 'ఆతిష్ఠద్గు' ఇతి తిష్ఠంతి గావోయస్మిన్ కాలే దోహాయ-. గావో హి రాత్రిప్రథమ యామస్య వాడికాయా మతీతాయాం విశ్రాంతాః సత్యః, ఉద్ధావ్య దుహ్యంతే ఇత్యాదిగా వ్యాఖ్యానింపఁబడెను. "గోవులు పచ్చిక బయళ్ళనుండి పగలంతయు కడుపునిండ మేసి అరగడియ పొద్దుండఁగా తమ గోష్ఠమునను (గోవులుండుచోటు) వచ్చును" రాత్రి ప్రథమయామము మొదటి గడియ దాఁటుదాఁక, అనఁగా రాత్రిఒకగడియకాలము విశ్రమించిన తరువాత - లేవఁబడి- నిలిచిన యప్పుడు పాలు పిదుకఁబడును-' అని అదియే తిష్ఠద్గు "కాలము దానుగా రీరహస్యము నెఱిఁగినవారు గావుననే - దానిని ప్రకరణోచితముగా ప్రయోగింపఁగలిగినారు- ఆయన యేశబ్దమును ప్రయోగించినను ఎంతెంత విచారణ మొనర్చి యుండిరో తెలియుటకే నాయీ చాదస్తము గాని యన్యము కాదని ప్రాజ్ఞులకు నా విన్నపము.

4-వ స. 29 శ్లోకము:- "దోషాభూతం" అని కలదు. 'అభ్యూచ్వౌ" అను సూత్రముచే బ్రహ్మీభూతం' మున్నగువానివలె "దోషీభూతం" కావలసి యున్నను - దోషా= రాత్రి యను నర్థమున- అవ్య

యోగము కాన "అవ్యయస్య చ్వ్యాదీత్వం నేతి వాచ్యం" అను వార్తికముచే ఈకారాదేశము కలుగ - "దోషాభూతం" అని యైనది.

4-వ స. 51-వ శ్లోకము:- 'మహాబ్రిహ్మాం నత్వా' అనికలదు. బ్రహ్మన్ శబ్దము నకారాంతము పుంలింగము, కాన 'మహాబ్రహ్మాణం అని కావలసియుండ టచ్ ప్రత్యయము 'కుమహద్భ్యా మన్యతరస్యాం' అను సూత్రముచే వచ్చి బ్రహ్మన్ శబ్దము 'బ్రహ్మః' అని అకారాంతమైనది పిదప "అన్మహతః" ఇత్యాది సూత్రముచే "మహత్" 'మహా' యై - మహాబ్రహ్మః- అని యైనది. దాని ద్వితీయాంతమే 'మహా బ్రహ్మం' అను విశిష్టరూపము. 3-వ స. 6 వ శ్లోకములో - భేదం భేదం - ఖావం ఖావం - దారం దారం- అని కలదు.

ఇవి భిద్, ఖన, దౄ- ధాతువులపై 'భిత్వా ఖనిత్వా, దరిత్వా' అను క్త్వార్థకరూపములకు "అత్యంతము" అనునర్థమున (అభీక్ష్ణ మసకృ త్సమా అని అమరము) 'ణముల్' ప్రత్యయము రాఁగా భేదం భేదం ఇత్యాది రూపములు సిద్ధించినవి. ఆభీక్ష్ణ్యే ణముల్ చ" అను సూత్రము వలని చకారముచే క్త్వాంతరూపములుగూడ నుండును. భిత్వా భిత్వా అని కాని భేదం భేదం అని కాని రెండు విధముల నుండు నన్నమాట.

ఇంతను వ్యాకరణముచే సిద్ధించు చిత్రవిచిత్రము లగు శబ్దములు ఈ కావ్యమున బహుళముగా కనఁబడును.

ఉదమనాయంతే "అగురూయంతే, ఉపశ్లోకయంతే" అను ణిజంతములు వ్యాఖ్యలో (శ్రీ) శాస్త్రిగారు చక్కఁగా వివరించి యున్నారు. ఇట్టివి యెన్ని యని యెత్తి చూపఁగలను! పాఠజ్ఞులదృష్టి లోనికి దెచ్చుటకు దాసుగారి అపురూపపు ప్రయోగములు కొన్నిమాత్రము చూపెదను. న్యవీవృతత్, అన్వసార్దీత్, అనాయి, (చిణ్ణంతము) అభ్రాజి, అవతరత్, అనూనశమ్, (ఊనయది- ఊనపరిహాణే చురాది) అచ్, న+ ఉరేవమ్, స్వార్థే కన్- అని అమరసుధ)- అబోబుధతాం (బుధధాతో ర్లుఙ్ంతా లుఙి ద్వివచనమ్) అభ్యలసత, చేవత్రాము, చేమిథం, అవ్వబోభూయి, అపీవతత్ అపోపుషివ, అశిశత్, అతితిరాయి

సమ్యాచిచత్, అపూర్ణచంద్రాత్, అన్యబోధాయాం బధూవ సంగాయ సమ్ పూర్వకగా ధాతు ల్యబంతము) సంతీర్య (సం+తీర్యా) అభాక్షీత్ ముద్నగు విచిత్ర ప్రకియగలవి కల్పించిన నెమిలిఫించమువలె నమితముగా నిందు కనబడునని చూపితిని.

కావ్యమీమాంసయందు రాజశేఖరపండితుడు, శాస్త్రకవి కావ్యకవి ఉభయకవి అనికవులు మూడువిధములనెను. శ్యామదేవుడను శాస్త్రవేత్త ఆముగ్గురలో ఉత్తరోత్తరులు శ్రేష్ఠులన నటు రాజశేఖరుడు స్వవిషయమున ముగ్గురును గొప్పవారే అగుదురని - రాజహంస వెన్నెలను తాగలేదు, వెన్నెలను త్రాగు చకోరము నీళ్ళనుండి పాలను వేఱుచేయజాలదు! అట్లే శాస్త్రకవి శాస్త్రవిషయములను చక్కగా నిరూపించును. కాని రససంపదను విచ్ఛిన్న మొనర్చును. కావ్యకవి తర్కకర్కశమైన శాస్త్రవిషయమునైనను ఉక్తివైచిత్రిచే సరళము (సరసము) నొనర్చును. ఉభయకవి యారెండిటను ప్రవీణుడై నచో ఆయిరువురకంటెను గొప్పవాడు అనవచ్చును అవి ప్రకృతమున దాసుగారు తారకకావ్యమునుబట్టి శాస్త్రకవి. హరికథామృతమునుబట్టి కావ్యకవి. ఇతరములగు సకలవిధములైనవి, వివిధభాషామయము లైనవియునగు రచనలనుబట్టి ఉభయకవి అని విభజించి చెప్పవచ్చును. కాని - 'సర్వయోగే మహాకవిః' అనిన యా రాజశేఖరుని తుదితీర్పు ప్రకారము, మహాకవి అని ఘంటాఘోషముగా చెప్పవచ్చును.

సర్వగుణములనగా, చమత్కార జీవకములగు శబ్దార్థములు లోకన్యాయములు, పదునాలుగువిద్యలు, చతుష్షష్టికళలను కవిత్వమునకంగములుగా కూర్పగ గలిగినవాడే కవి. అదికావ్యము, అగునా కవిమీద నెంతభారమున్నదో - అనెడిభావముగల "న, స, శబ్దో న సన్యాయో న, సా విద్యా న, సా కళా, జాయతే యన్న కావ్యాంగ మహో భారో మహాన్ కవేః" అనుసూక్తికి లక్షణమైన దాసుగారే

రాజశేఖరుఁ డనినట్టి సర్వగుణయోగి యాటచే మహాకవి యనుటకు శంకయేమేలి!

'ప్రతిభావ్యుత్పత్తిమాంశ్చ కవిః అని రాజశేఖరుఁ డనిన ప్రతిభకును వ్యుత్పత్తికిని - రెండుదాహరణము లాయన యితర రచనల నుండి చూపెదను:-

ప్రతిభ" యనిన నవనవోన్మేషము గల బుద్ధి కదా :-

కవిర్మనీషీ పరిభూః స్వయంభూః। అని యీశావా స్యోపనిష త్తున పరబ్రహ్మపక్షముగాఁ జెప్పిన యర్థమే కవికిని సరిపోవునని వ్యాఖ్యానింపఁబడెను - అందలి పరిభూః। అనెడిపదములకు 'యశో ప్రతిభవతి' అని భాష్యము, పరి అనగా ఉన్నది యసి (ఛాందసము) యు- సర్వమునకు ఊపిరి. పాండిత్యము, సర్వతంత్ర స్వతంత్రుఁడు, ధీరుఁడు, వీరుఁడు స్వచ్ఛందుఁడు సత్యసంధుఁడు, హరికథా పితామహుఁడు శిష్య కోటికి సంగీత సాహిత్య విద్యాప్రదానమున కులపతి-అట్టివాఁడు అంత వాఁడు ఆదిభట్ల నారాయణదాసుఁడు.

అట్టి మహాపురుషుఁ డున్నకాలమునఁబుట్టి ఆయన భాగవతము నొకటి రెండు మాటలు గ్రోలుభాగ్యము నొందుటే కాదు. రవంత పరిచయభాగ్యము కూడ గలవాడ నగుటచే-ఆయనయందు నాకుఁ గల ప్రత్యేక గౌరవభావమున-నాయన రచనయగు సీతారకకావ్యమునకు ఉపోద్ఘాతమని నేను వ్రాయసిద్ధమైతిని. అనన్యసాధ్య మగు నీకావ్య మునఁగల విశేషములన్నియు వెల్లడింప నాకుఁ గాదుగదా! సాక్షాత్తు సరస్వతికి కూడ నసాధ్యమేమో యని జంకుచునే బ్రాహ్మీభూషణ కాంభట్ల లక్ష్మీనారాయణ శాస్త్రులవారి సంస్కృతాంధ్ర వివరణముల సాహాయ్యముచేతను, విజ్ఞాననిధులగు శ్రీ కర్రి ఈశ్వరరావుగారి ప్రేరణముచేతను - దాసభారతీపూజకొక పుష్పముగా నర్పించుకొంద మని యీ పీఠిక వ్రాయఁదలంచితిని - నాసాహసమును పండితులు మన్నింతురుగాక యని వేడుచు సెలవుగైకొనుచున్నాను.

ఇట్లు

వెంపరాల సూర్యనారాయణశాస్త్రి.

హృదయోల్లాసము

"వ్యాఖ్యాతే కావ్యవిఖ్యాతే సమీక్షాయాం చ వేద చ
యత్రస్మృభాతి పండేఒహం నారాయణ చతుష్టయమ్"

ఈ లోకములోయొక్క స్వభావమును అర్థం చేసుకొనుట యనగా సం పూర్ణముగా భగవంతుని అర్థము చేసికొనుట కాలము ఎన్నెన్ని విచిత్ర సన్నివేశములను కల్పించునో!

"పతి జీవన్తమానందం దోనరం వర్షశతాదపి"

వాల్మీకి శ్రీ సూక్తి నాకు ఈశ్వర అనుగ్రహమువల్ల ఆ ఏక మహాకావ్యమును చదివి హృదయోల్లాసము అనుభవించుకొను అవకా శము లభించినది. ఇది గొప్ప అదృష్టమే! ఇది వాల్మీకి వచనమునకు అర్థమేమో!

వ్రాయవలెనన్న ఉబలాటము ఉండవచ్చునుగాని వ్రాయుటెట్లు? వ్రాయుటకుసామర్థ్యము కావలయునుగదా! దానికై వెదకుచున్నాను, చీకటిలో వెదకినట్లేయున్నది. "అటకెక్కినదాని పట్టివాని కొడవెం తన్నట్లు"గా నారాయణదాస వాఙ్మయముతో బాటుగా నేనుకూ పెరగ వలసి వచ్చుచున్నది. నాకంతశక్తియేదీ?

కాని నా హృదయోల్లాసమును నివేదింపక తప్పదు. ఇది శ్రీ ఈశ్వరరాయ హృదయము. నిర్వ్యాజమైత్రి. నన్నీ యిటుకు నెట్టి నవి. గురువుల అనుగ్రహము వ్రాయింపవలయునుసు.

నారాయణదాస వాఙ్మయమును మొత్తమును మథించి, శోధించి బహుళ్రిమలకోర్చి, బహువ్యయమునకోర్చి శ్రీ ఈశ్వరరావుగారు బహు విధ వ్యాసరచనా విశారదులైన వారిచే నుసీకల్పముగా నారాయణ దాస సారస్వత నీరాజనమును వ్రాయించి ప్రకటించినారు. అ ప్రకటన విజయసారథి శ్రీ జోగారావుగారు.

మానవులు కొన్ని కొన్ని దశలలో కొన్ని కొన్ని అనుభవముల [illegible] క్షిప్తముగాను యాదృచ్ఛికముగాను అనుభవించుచుందురు. వం [illegible] ఒకే అనుభవమును అనుభవించినపుడు [illegible] నుభ [illegible] ఏ ఒక్కడో చెప్పగలిగిన చెప్పగలుగును [illegible] వేం [illegible] ఒకడు తన అనుభవమును వినువారికి తెలియునట్లు చెప్పగ [illegible] కోటిమందిలో ఒకడు తన అనుభవము [illegible] [illegible] కెట్టునట్లు చెప్పగలుగును. ఇట్లు చెప్పగలిగిన వా [illegible] కవి అన్న పేరుతో లోకము వ్యవహరించుచున్నది [illegible] తానను భవించిన అనుభవమును తన కావ్యమును చదివ [illegible] ధికమైన ఆనందము పొందునట్లు [illegible] చేయుట [illegible] [illegible] చేయుట [illegible] ఈ జగత్తులో [illegible] లోకమునకు సంబంధించిన పాంచభౌతిక సర్వ [illegible] [illegible] బుద్ధియై అన్ని ధర్మములందు సమతా [illegible] బ్రహ్మచారియై రసానందమును లోకమునకు పంచిపెట్టు వాడు ఉచ్చమైన కవి,

కావ్య పఠనముచే [illegible] ఆనందమును అను [illegible] సహృదయుడు.

"[illegible] సర్వం కవి సహృదయాఖ్యం విజయతే"

[illegible] అభినవగుప్త పాదాచార్య సిద్ధాంతము. ఈ [illegible] ఈ తారకము. కవిత్వము సహృదయత్వము [illegible] [illegible] నానావిధ కళా సమాహారము, [illegible] గారు. కావున తత్కృతమైన దేనిని గాని సంపూర్ణ [illegible] యని చెప్పవచ్చును. లోకములో [illegible] గౌరవమును సంపాదించి పెట్టిన [illegible] నాటకమా! రావణుని సభలో ఆంజనేయుడు చెప్పిన [illegible] తోలగా దాసపదముతో నారంభమగుట.

"దాసోఽహం కోసలేంద్రస్య రామస్య క్లిష్టకర్మణః"

ఈ సూక్తి శ్రీ [illegible] దశ్లోకమునకు. దాశరథి సంఘటనకు [illegible] కాదు [illegible] ఎందరెందరినో దాసులనుజేసి [illegible] జేసి [illegible] కొనుటకు నేటి లోకము చక్కగా నెరుగు[illegible] వ [illegible] త్యాగము వైశిష్ట్యమున్నను పరవశించిపోతి [illegible] లి [illegible] కూడ దాసుగారి అసాధారణ [illegible] ఒ[illegible] విధముగా దండకావ్యములు [illegible] జన్మైన నన్నయ్యగారి [illegible].

"[illegible] వేద భాషాభిమతా స్సంతః [illegible]" ఈ వన్నయభట్ట వచనమునకు పరమోదాహరణము దాసుగారు [illegible] వ[illegible] దాసు [illegible] మహా సముద్రమునుండి ఈ తారక [illegible] మము పుట్టినది. ఎంత మథనము జరిగినదో!

[illegible] దేశభక్తి ప్రధానమైనది. స్వస్థానమును స్వవేద మును [illegible] నాటి సంరక్షించుకొనక పోయినచో [illegible] అవ [illegible] ? [illegible] పైన వారు చాలమంది [illegible] సిన [illegible] వారందరు పై యుపరాగమునకు స్థానమైన వా[illegible]! [illegible] ధరించెడి [illegible] ఈ తారక నిర్మాణహేతువు.

[illegible] దాసు తుషార సంభవమునందు పార్వతీవర్ణనమున "[illegible] దిరే [illegible] ద్యాః" అన్నాడు కదా! ఆ వచనము అప్పటి నుండి ఇప్పటివరకు ఎక్కడో ఒకచోట ఏదో రూపముగా విద్వాంసు యము[illegible] సార్థకతను పొందుచునే ఉన్నది. ఇప్పుడు ఈ సూక్తి [illegible] ముగా సార్థకత్వము కలిగించినవారు దాసుగారు. ఆ విషయము [illegible] మనము [illegible] మేమో అని పాపము! ఆయనయే స్వభావసిద్ధమైన నా పాండిత్యబలముతో నేను ఈ తారకమును వ్రాయుచున్నానన్నారు.

అద్భుతమైన ప్రతిభాలక్షణమూ మొదటి శ్లోకమున నిర్వహించిన అలంకా రము చేతనే తెలియుచున్నది. ప్రథమ శ్లోకమున నిరూపితమైన దృష్టాం తములో బింబ ప్రతిబింబ లక్షణము సుస్పష్టమగుచున్నది. అనగా కవి యొక్క హృదయము కు ఈ కావ్యము ప్రతిబింబము. ప్రథమము కవి యొక్క యూహ, దానిచేత సంభావింపబడిన సంభావన. అది లోకము నందు ప్రతిబింబితమై దృష్టాంతమగుచున్నది. ఒక అలంకారము స్వభావము నందుటకు ప్రాణము పొందెదిసి కళాభేదములు నానావిధ ములైన సంస్కారములతో భాసించినట్లే దేశగతమైన హృదయ పరి వర్తనాదులకు లౌకికములైన అలౌకికములైన హృదయ సంస్కారము లను ఈ కావ్యము స్పష్ట మేగునుగా చెప్పుచున్నది.

అట్లే బింబము నానా విధి నాగమైన హృదయము ప్రతిబింబ మగుచున్నది. సంస్కృతమైన హృదయముయొక్క సంస్కారము లను బింబములు కాని లౌకికములైన ఆచారాదులు ప్రతిబిం బములగుచున్నవి. ఈ విధముగా బింబ ప్రతిబింబ భావావృత్తి దృష్టాంత మునకు బీజము కావున ఈ కావ్యము బింబమై యూహవ్యాపారమును ప్రతిబింబ చేయుచున్నది. ఈ తేజము కావ్యమునందు నిబద్ధులైన ఒక రాజపుత్రులలో నాయకుడైన తారకుడు నాయకుడుగా ప్రతి బింబము, ఈ ప్రతిబింబిత కావ్యమునందలి సర్గబంధమును అన్ని ఘట్ట ములు మందము నిసర్గ మధుకముగా అదికియున్నది.

ప్రథమ శ్లోక నిబద్ధమైన దృష్టాంతము ఇంత విశేషము నిచ్చు చున్నది. ఈ అంశముబట్టి సహృదయుని సంస్కారమునుబట్టి సమన్వితములగును. చిన్న అద్దమున కొండలు ప్రతిఫలించినట్లే, చిన్న మనస్సున దైవము ప్రతిఫలించినట్లే, ఈ కావ్యమున ఈ ద్వీపమే కాక ద్వీపాంతరములు కూడ ప్రతిఫలించుట విశేషము.

నిజముగా కవి శబ్దమునకు నారాయణదాసుగారు అర్థమని నా తాత్పర్యము. ఇతరులు కారని నేను వివాదమునకు పోను. దాస సాహితియందు సమస్త కలాసమాహారము నారుపోసినట్లుగా ఉబికి వచ్చుట సహృదయులకు అగోచరముకాదు. ఈ కావ్యకన్య ఒక విధముగా భట్టి కావ్యమునకు సహోదరి.

మూడవసర్గ లిడధికారమువందు

"తత్సౌందర్యం తదౌన్నత్యం తత్తేజ స్తత్పరాక్రమః
తత్తారుణ్యం తత్ప్రతిభా ముమోష జన మానసమ్"

ఇందలి తచ్ఛబ్దముతో సమసించిన సౌందర్య ఔన్నత్య తేజః పరాక్రమ తారుణ్య ప్రతిభలు దృష్ట్రజన మానసమును. అపహరించినవి, కాదు, కౌంగిలించినవి. అపహరణమనగా బలత్కారముగా తన ముందున్న వస్తువును లాగికొనిపోవుట దొంగిలించుటయనగా తనకు తెలియకుండ గైకొనుట. ఈ విషయమును దాస భారతి మనోహరముగా వర్ణించుట మాత్రమే కాదు వ్యస్తమైన రచనచేత ఆవారియందలి గుణావైవిధ్యము ఆ గుణములయొక్క సర్వోత్కృష్టత సారాలంకారమును ధ్వనింపజేయు చున్నది.

వీరిట్లు సర్వజన మానస హరణమునందు ఇంత కృతహస్తులగుటకు కారణము పైనచెప్పినవారి గుణములు. ఆ గుణములింత తేలికగా కౌంగిలింపగలవా? అన్నచో పై శ్లోకము

"సమున్నతో తావాజాను
బాహూ సర్వాంగ సుందరౌ
బహు తేజస్వినౌ దృష్ట్వా
ముమోహ నగరీ జనః"

ఈ శ్లోకమునందలి చమత్కారమేమనగా ఒకవర్యాయము "నగరీజనః" అని సమస్తముగాను, మఱొక పర్యాయమున నగరీ జనః

అని వ్యస్తముగాను సమన్వయించినచో వారి ఆ సర్వాంగ సౌంద ర్యాది గుణ విశేషములు చైతన్యవంతమైన జనముకేగాక అచేతనమైన నగరిని కూడ మోహపెట్టినవి. మోహ మనగా సర్వేంద్రియ జ్ఞాన విమూఢత. అట్టి సమయమున మనస్సులను దొంగిలించుట సులభము. వీరు కేవల రూపమాత్రమైన వైభవము కలవారు మాత్రమే కాదు, అందలి శాస్త్రపండితులను, మీమాంసా పండితులను, వైయాకరణులను తార్కికులను పలు - మనుష్య వైద్య శాస్త్రజ్ఞులను అవలీలగా గెల్చి నారు.ఆవారిని చూచుటయందు నగరిజనము,నగరముజనమునుఎంతయో కోరుకొన్నది. ఈలిట్లు ఇచ్ఛా విశేషబోధకమగుటచే క్రియాప్రయో గమునందు కవియొక్క కృతహస్తత ఎంతగానో స్పష్టమగుచున్నది.

సాధారణముగా సామాన్యకవులు అలంకారములను ప్రధాన ముగా భావింతురు. ప్రసిద్ధాలంకారములలోని ఉపమ, రూపక, ఉత్ప్రేక్ష సమాసోక్తులలో ఏ ఒకటి రెండు అలంకారములనో చక్కగా నిర్వ హించుటచేత కృతార్థులమైతి మనుకొందురు. కాని అవి శరీరాలంకా రము వంటివి, సహజసిద్ధమైన ప్రాణశక్తి, సహజసుందరమైన అవయవ సన్నివేశము లేనిచో ఈ అలంకారాదులు ఎంతవరకు ప్రయోజకములు కాగలవు! వాల్మీకి రామాయణమునందు వెదకిన ఎన్ని అలంకారములు మనకు గోచరించును! కవి కుల గురువులైన కాళిదాసు తన కావ్యము లలో ఎన్ని అలంకారములను తీర్చినాడు! ఈ విశేషములు రససిద్ధులైన కవులకు పాటికిరావు. యాదృచ్ఛికముగా ఏదేని ఒక అలంకారచ్ఛాయ తోచును. "ఉపమా కాళిదాసస్య" అన్నమాట కర్థము 'ఉపమైక శరణాః కవయః' అను దానికి అపవాదమువంటిది అగును. ఈఉపమా లంకార ప్రపంచము ఎంత విస్తృతమో తదాశ్రయణముచే కవిప్రతిభ ఏవిధముగా తళతళలీనునో కాళిదాసు దిఙ్మాత్రముగా సూచించినాడు కాని దానినే ఆశ్రయించినాడనుట తగవుకాదు.

మరొక విశేషము. ఎవ్వడేని ఎక్కడనేని కాళిదాసు ఉపమను నిర్వహించినచో ఆ ఉపమయందు లాక్షణికుల తాత్పర్య విషయీభూతమైన అతిలోక చమత్కారమేదయో గోచరించి తీరును. ఇంకొక విశేషము. అప్రత్యక్ష విషయములతో ప్రత్యక్ష విషయములను ప్రత్యక్ష విషయములతో అప్రత్యక్ష విషయములను పోల్చుట అతని ప్రత్యేకత, ఆవిద్యను కాళిదాసునకు వాల్మీకి చక్కగా నేర్పినాడు- "శ్రుతేరివార్థం స్మృతిరన్వగచ్ఛత్" ఈ విధముగా అలంకారమును నిర్వహించు నేర్పు నారాయణదాసుగారి కంతగా కలదు. ఇదిగో ఈ ఉపమాలంకారమును పరికింపుడు.

"క్వచిత్కేశాకేశి వ్యథిత చికురో భిక్షుక ఇవ
క్వచిన్ముష్టీ ముష్టీవ హాత దశనో౽ విత్తదశమీ।
క్వచిద్బాహా బాహి ప్రశమిత బలో వాతకి సమః
క్వచిద్దండాదండి ద్విడ స్సృగమితో రోచన ఇవ"

ఇందలి నాలుగు పాదములందును నాలుగు విధములైన యుద్ధములను వర్ణించినాడు- ఆ వర్ణనములోని వైచిత్రి యేమనగా కొందరు భిక్షువులవలెయుద్ధమును చేసినారు- ఈ ఉపమయందు కార్య కారణభావము వివక్షితమైనది- బలహీనులైనవారు వాత రోగులవలె బాహుయుద్ధము చేసినారు దంతహీనులైన కొందరు వృద్ధత కారణముగా ముష్టియుద్ధమునే చేసినారు- కొందరు భిక్షుకులు కేశభార పీడితులు కావున కేశాకేశియుద్ధమును చేసినారు- ఇట్టివి రామాయణ యుద్ధ వర్ణనములనందలి శ్లోకములకు ప్రతికలు- ఇవియును కారణములు కావు- స్వతసిద్ధములే ఇట్టి-

క్రౌంచపద వృత్తము :-

''వ్యాకులయుద్ధే పరస్పరమేవ
ఛేకర రివవ ఉపసిముహూర తుదన్ ...

దాగ్ధుత శేషా మహోభయ కంపితా
శ్శరణమయ రథికరణ జయినామ్
భావాంగణాహిం వ్రజం చరణోత్కరోరు
కమఠ పరికర మసిత శిరో
రుట్చయ శైవాల సంచయ మస్పృతం
రుధిర జలమభవ దమిత సరః"

ఇంతు భుజ భుజంగములకు పాదకచ్ఛపములకు అవిరలకేశ శైవాల
లకు శోణిత జలములకు అభేదము వివక్షింపబడినది. కావున ఆ యు
ద్ధరంగము అమితమైన సరోవరము అయినది- యుద్ధరంగ సరోవరము
అభేదము పై అవయవములతో అభేదమును పొందినది కావున స
యవ రూపము-

దాసుగారికి ఈ విధముగా అలంకారములను నిర్వహించుట
గలనేర్పు ఆశ్చర్యమునే కలిగించుచున్నది- ఇంతేకాక ఈ మహా
మహోక విశేషమును కూడ ఈ కావ్యమునందు నిరూపించినాడు-
సమయమున కేవృత్తము రసభావ విలసితమగునో, తదభివ్యంజక మగు
ఆ విషయము నెరిగి ఆవృత్తమును నిబంధించుట. ఇది వృత్తౌచిత్య
అన్ని విధముల సరిపడియున్నది- ఆద్యంత వృత్తములను పరిపా
కూర్చుట విలక్షణత- ముక్తపదగ్రస్తమునకు ఒక లక్షణము చెప్పి
నారు కాని దాసుగారి ఈ కావ్యమును చూచిన పిమ్మట ముక్తవృత్త
గ్రస్తము అను లక్షణము నేర్పరచుట సమంజసము.

ఇట్టి కావ్యమునకు వ్యాఖ్యానము రచించు యోగ్యత, అధి
రము, అవకాశము, బ్రహ్మశ్రీ తాంభట్ల లక్ష్మీనారాయణశాస్త్రి చరణ
లకు దక్కినది. వీరు శాస్త్రిశ్మా భూషణులు- ఈ బిరుదమున కర్థము
రెండు విధములు శాస్త్రిశ్మా కి భూషణమైనవారు శాస్త్రిశ్మాయే భూష
ముగా కలవారు- ఈ రెండు విధములైన అర్థములను వీరియెడ కుదు

పడినవి- నాది రెండవపక్షము వీరు అద్వైత వేదాంత విద్యావిశారదులు కావున వాసుదేవ మనన నిష్ణాతులు కావున. వీరు పౌరాణికశిరోమణులు. కావునవిశాఖపట్టణమెల్ల వీరిపురాణప్రసంగములతో పులకరించుచున్నది. వీరి ఉపన్యాస ధారాధోరణి సముద్ర తరంగ నిస్వానమును మూదలించుట నేనెరుగుదును. అలంకార శాస్త్రపాథోధి కుంభ సంభవులు. ఈ వీరు వ్యాఖ్యానముచేయుట తెలుగువారికి అదృష్టము పండినట్లే. వ్యాఖ్యానమునకు, వ్యాఖ్యాతకు కావలసిన సంపత్తి అంతయు భావార్థ దీపికయందు ప్రదీప్త మగుచున్నది.

"నా మూలం లిఖ్యతే కించిన్నాన పేక్షిత ముచ్యతే"

అని మల్లినాథుని ప్రతిజ్ఞకదా! ఆ ప్రతిజ్ఞ వీరు చేయకున్నను చేసినట్లే చక్కగా నిర్వహించుట బహుధా ప్రశంసనీయము.

సహృదయ శిరోమణులయిన శ్రీ కర్రా ఈశ్వరరాయ మహోదయులు దాసభారతి ప్రచురణ కర్తలు. అపూర్వము అపారమునైన శ్రమకోర్చి దాసవాఙ్మయమును ఆంధ్రలోకమున కందించుచున్నారు. ఒక విధముగా ఆంధ్రలోకము శ్రీ ఈశ్వరరావుగారికి ఋణపడుచున్న దనవచ్చును. ఏ విధమైన యోగ్యత లేకున్నను ఈశ్వరరావుగారు నాయందలి అవ్యాజప్రేమతో గ్రంథవ్యాఖ్యాన తాత్పర్యములను చదివెడి అవకాశమును కల్పించినారు. ఇది నా అదృష్టము. నాహృదయమునకు కలిగిన ఉల్లాసమును చేతనైనంతవరకిట్లు ప్రకటించుకొంటిని. వ్యాకరణ సార్వభౌమ బ్రహ్మశ్రీ వేరి సూర్యనారాయణశాస్త్రిపాదుల కంటెను బ్రహ్మశ్రీ కవితాభూషణ వెంపరాల సూర్యనారాయణశాస్త్రి చరణుల కంటెను బ్రహ్మశ్రీ అప్పల్ల సోమేశ్వరశర్మ చరణులకంటెను నేను అర్హుడను కాను, ఇది ఈశ్వరానుగ్రహము.

సెలవు

ఇట్లు

కోగంటి సీతారామాచార్యులు

వ్యాఖ్యాత

(శ్రీ లక్ష్మీనారాయణశాస్త్రి) గురించి శ్రీ యస్వీ. జోగారావుగారి

పద్యము.



అంతర్వాణి వరేణ్యుఁ డార్యజన మర్యాదా మహోదాత్త మా
నాంతస్స్వాంతుఁ డనారతా ధ్యయనసాధ్య బ్రహ్మవిద్యా ప్రబు
ద్ధాంతే వాసి ఘనాంతరంగుఁడు శివైక్యస్నిగ్ధ చిత్తుం డయ
స్కాంత ప్రజ్ఞుఁడు రామభట్లగురుఁ పూజార్హుం బ్రశంసింపరదన్-

యస్వీ



వ్యాఖ్యాతా : బ్రాహ్మీభూషణ శ్రీరాంభట్ల లక్ష్మీనారాయణశాస్త్రి

ఆంధ్ర శ్రీమల్లినాథస్య కైకేం పద్యాంత యోఽగ్రహీత్

వ్యాఖ్యాతా తారకపద్యాస్య లక్ష్మీనారాయణస్స్వయమ్.

విజ్ఞాపన

కవిత్వముఁ జెప్పుట యొకప్రక్రియ. కథలను వ్రాయుట మఱియొక ప్రక్రియ. అనువదించుట యొకవిధము. వ్యాఖ్యానించుట యింకొక విధము. దేని విశిష్టత దానిదే. దేని క్లేశము దానిదే. అన్ని యును బ్రతిభాసాధ్యములే. కాని వీనిలో వ్యాఖ్యానించుట కష్టతర మనిపించును. మూలమును బాగుగా గ్రహించి, యన్వయక్రమమును విడువక, కవియాంతరము నితరులు సులభముగ గ్రహించునట్లు వివరించుట సులభసాధ్యముకాదు. ఆకీర్తి వ్యాఖ్యాతృమూర్ధన్యుఁడైన మల్లినాథ మనీషికే లభించినది.

నారాయణదాస మహాకవి సహజపాండిత్య ప్రతిభా ప్రాభవములుగల మహామనీషి. సరస్వతీ స్వరూపుఁడు. ఆతని సంస్కృత గ్రంథములో, "తారకము - ఉమరఖయామ్" అను రెండు కావ్యములును రెండనర్ఘరత్నములు, భాషాజటిలములు, భావగంభీరములు. అందు మొదటిదీ తారకకావ్యము. దీనిని వ్యాఖ్యానించుటకుఁ బూనుకొనుట సాహసైక కార్యము.

శ్రీ కర్రా ఈశ్వర రావుగారు సహృదయులు, నాకు గురుపుత్రులు. దాససాహితిని బహుముఖములఁ బ్రకటించి లోకులకందించుచున్న సారస్వతప్రియులు. వారి యాదేశమైనది. ఈశ్వరాజ్ఞ. కాదనలేక సిద్ధపడితిని. యథాశక్తి వ్యాఖ్యానించితిని. ఎంతవఱకుఁ గృతకృత్యుఁడనయి

తినో పండితులే ప్రమాణము. "హేమ్నస్సం లక్ష్యతేఽగ్నౌహి విశు

శ్శ్యామికాపివా,"

నా వ్యాఖ్యానముపై నమూల్యమైన యభిప్రాయము నొసంగి "కళాప్రపూర్ణ - విద్వత్కవిశేఖర" శ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి మహోదయులకు నా హృదయపూర్వక నమోవాకములు. ఈ వ్యాఖ్యను సమగ్రముగఁ బరిశీలించి, నా కన్నివిధములఁ దోడ్పడిన నా మిత్రులు - బంధువులు - సతీర్థ్యులునగు "వ్యాకరణసార్వభౌమ" శ్రీ పేరి సూర్యనారాయణశాస్త్రిగారికి .. "వ్యాకరణాలంకార చక్రవర్తి" శ్రీ అప్పల్ల సోమేశ్వరశర్మగారికి నా హృదయపూర్వక ధన్యవాదములు.

ఇట్టి యవకాశమును నాకుఁ గల్పించిన, గురుసమానులు శ్రీ కర్రా ఈశ్వరరావుగారికి మనఃపూర్వకాశీర్వాదములు.

ఇట్లు.

వ్యాఖ్యాత.

తారకే ప్రథమస్సర్గః

భూతేఽధికారః

-: ఉపజాతిః :-

1. సా దేవభాషాఽఖిలలోకమాన్యా
ప్రసాధయామ్యద్య తయా మదూహామ్
హర్షాయ లోకస్య పరిష్కరోతి
తనుం జనోఽనుత్తమభూషయైవ.

వ్యాఖ్యానమ్ - సా దేవభాషేతి :- సా లోకప్రసిద్ధా, దేవభాషా సంస్కృతభాషా, అఖిలలోకమాన్యా సర్వజన సమ్మాన్యా, లోకశబ్దస్సుజన ఇత్యర్థః. "లోకస్తు భువనే జనే" ఇత్యమరః. తయా ప్రసిద్ధయా గైర్వాణ్యా వాణ్యా, మదూహాం మమభావనాం ప్రసాధయామి అలఙ్కరోమి. ఇదానీం సంస్కృతభాషయా కావ్యం కరోమీతి భావః. జనః మానవః, తనుం స్వదేహం, లోకస్య జనస్తోమస్య, హర్షాయ ఆనన్దాయ, నవిద్యతే ఉత్తమా యస్యాస్సా అనుత్తమా, సర్వోత్కృష్టేత్యర్థః తయా భూషయా భూషణేన, పరిష్కరోమి అలఙ్కరోమి

లోకే మానవః శ్రేష్ఠాన్యాభరణాని ధృత్వా స్వయం సన్తుష్య పరా నానన్దయతి, ఏవమేవాఽహమప్యద్య గైర్వాణ్యా వాణ్యా కావ్యం విరచ్య లోకానానన్దపరవశాన్కరోమీతి భావః.

దృష్టాన్తాలఙ్కారః

వృత్తముపజాతిః. సర్గేఽస్మిన్సర్వాణ్యప్యుపజాతి వృత్తాన్యేవ సర్గాన్తే తు మాలినీ వృత్తముపని బద్ధమ్. వృత్తలక్షణమ్.

"స్యాదిన్ద్రవజ్రా యది తౌజగౌ గః
ఉపేన్ద్రవజ్రా జతజాస్తతో గౌ,
అనన్తరోదీరిత లక్ష్మభాజౌ

పాదా యదీయా వుపజాతయస్తాః" ఇతి.
త-త-జ-గణైః గురుద్వయేన చ ఇన్ద్రవజ్రా భవతి.
పాదే యతిః. జ-త-జ-గణైః గురుద్వయేన చ
ఉపేన్ద్రవజ్రా భవతి. పాదే యతిః. ఏతయో రవ్యవహిత కథనే
ఉపజాతిర్భవతి.

తాత్పర్యము :- సంస్కృతభాష సుప్రసిద్ధమైనది. అది దేవభాష, సర్వజన సంపూజిత. కావున నా సంస్కృతభాషచేతనే నా భావము నలంకరింతును. ప్రతిమానవుడును లోకోత్తరములగు నాభరణములను ధరించి యితరులను సంతోషపరచునుగదా ! లోకానందము కొఱకే యీతారకమను కావ్యమును వ్రాయుచుంటినని కవియాశయము

2. స్వభావపాణ్డిత్య బలేన కుర్వే
కావ్యం పతత్రీ వహసేవ నీడమ్,
సదోష మవ్యుత్తపతే కవిత్వరి
యథా కళఙ్కాఙ్కిత మిన్దు బిమ్బమ్,

వ్యా :- స్వభావేతి :- అహమిత్యధ్యాహారః. అహం, స్వభావే నిసర్గేణ సిద్ధం యత్పాణ్డిత్యం ప్రజ్ఞాపాటవం తస్యబలేన శక్త్యా, సహజ పాణ్డిత్య ప్రతిభయేతి భావః. కావ్యం తారకాఖ్యం గ్రంథం, పతత్రీ విహగః, సహసా స్వశక్త్యా, నీడ మివ కులాయ మివ, కుర్వే కరోమి కావ్యం గ్రన్థః, సదోషమపి కావ్యదోషై రుపేత మపి, కలఙ్కాఙ్కితం అఙ్కసహితం ఇన్దుబిమ్బం యథా చన్ద్రమండల మివ. ఉత్తపతే ఉజ్జ్వల శోభాం కరోతి, ఉద్యోతతే.

యథా పక్షీ, స్వశక్తి మనుసృత్య కులాయం నిర్మాతి తథా అహ మపి సహజపాణ్డిత్య ప్రతిభయా కావ్యం రచయామి. పతత్రిణో నహి వ్యుపదేష్టాఽస్తి. కిన్తు స్వబుద్ధ్యైవ నీడం నిర్మాతి. అహమపి పక్షీవ

సహజపాణ్డిత్యధురీణ ఇతి స్వాతిశయం ప్రకటయతి మహాకవిః. ఉప మాలఙ్కారః.

కలఙ్క దోషదూషితమపి చన్ద్రమండలం యథా పూర్ణిమాయా ముజ్జ్వలతయా ప్రకాశతే తథా కావ్యం దోషజుష్టమపి సుష్ఠు విరాజత ఏవ. మదీయే కావ్యే దోషా న సన్త్యేవ. యది ప్రమాదవశేన దోషః కశ్చి దాపతే చ్చేత్తేన మత్కావ్యస్య నకాచిదపి హాని. రితి కవే రాశయః. ఉపమాన గర్భితేన దృష్టాన్తేన పూర్వార్థం సమర్థయామాస.

తా॥ పక్షి సహజమైన తన బుద్ధిశక్తి నాధారముగఁ జేసికొని గూడును నిర్మించును. ఇట్లుకట్టవలె నట్లు కట్టరాదని దానికిఁ జెప్పువా రెవ్వరునులేరు. అట్లే నేనుఁగూడ నాప్రతిభ నాధారముగ నీ కావ్య మును రచించుచున్నాను. దోషములులేని కావ్యమెల్లప్పుడును రాణిం చును. అందావంతయును సందియము లేదు. ఒకనొకవేళ దోషము లున్నను గావ్యము రాణించును. మచ్చతోనున్నను బున్నమచంద్రుఁడు రాణింపలేదా?

పెక్కు గుణములున్నప్పు డొక్క దోషమున్నను నాకావ్యము నకుఁ గొఱంతరాదు. "ఏకోహిదోషో గుణసన్నిపాతే నిమజ్జతీన్దోః కిరణే ష్వివాఙ్కః" అను మహాకవి కాళిదాసుని వచనమును సహజమని నిరూపించి, కాంతి యెక్కువేయగునని చెప్పి యాతని మించెను.

3\. స దేవతాధీన మనః ప్రవృత్తిః
స్వాతన్త్ర్య పఙ్క్లృప్త చారుకావ్యః,
దయార్ద్రచిత్తోఽఙ్చిత పత్యవాక్యః
కలాచణ స్సత్కవిరేవ నాన్యః.

వ్యా:- సఇతి:- కవేర్లక్షణ మాహ దా నిరూపయతి అత్ర తచ్ఛబ్దో యచ్ఛబ్ద మపేక్షతే. యత్తదోర్నిత్య సమ్బన్ధాత్. యః మను జః, దేవతాధీనాం సరస్వత్యాదీనాం. -ధీనా ఆయత్తా, మనసః ప్రవృ

_త్తిః మనోవ్యాపారః యస్య సః. స్వాత_న్త్ర్యేణ స్వేచ్ఛయా, సఙ్క ల్పిత మభ్యూహితం, చారు మనోహారం, కావ్యం గ్రన్థః యస్యసః, దయయా కరుణయా, ఆర్ద్రం స్విన్నం చి_త్తం మనః యస్యసః, అఞ్చితం అలఙ్కృతం. సత్యవాక్యం సత్యవచనం యస్య సః, కలాభిః విద్యాభిః చతుష్షష్టి కలాభిర్వా, వి_త్తః సమర్థః కలాచణః, "తేన వి_త్తశ్చుఞ్చు ప్చణపౌ" ఇతి పాణినిః. సఏవ సత్కవిః, సఏవ వో_త్తమకవిః, అన్యః పూర్వో_క్తలక్షణ విహీనః, న, సత్కవిర్న భవతి.

ఆరాధితదేవతామూ_ర్తిః స్వతంత్రప్రతిభా సమన్వితః దయాలుః సత్యవచనః సకలవిద్యావిశారదః మానవ ఏవ సత్కవిర్భవితు మర్హతి. నాన్యఇతి కవే రాశయః ఏతేన సత్కవిలక్షణం సర్వమపి స్వస్మిన్న_స్తీతి సూచితమ్.

తా॥ ఎవ్వఁడు నిత్యము దేవతల నారాధించునో, యెవ్వఁడు స్వతంత్రముగ నూహింప శ_క్తిగలిగియుండునో, యెవ్వఁడు కరుణార్ద్ర హృదయుఁడో. యెవఁడు నిత్యసత్యవచనుఁడో, యెవ్వఁడు సకలకలా పరిపూర్ణుఁడో, వాఁడే సత్కవియగును. ఏతల్లక్షణ విరహితుఁ డేనాఁ టను సత్కవి కానేరఁడు. దీనినిఁ బట్టి యీ లక్షణములన్నియుఁ దన యందున్నట్లు సూచింపఁబడెను.

4\. విన్ధ్యప్రదేశే క్వచిద_స్తి చఞ్చు
న్నదీతటే సంశ్రితకల్పనామా,
గ్రామఃపురా తత్ర మహేశ్వరాఖ్య
స్తపోధనో బ్రాహ్మణరాడవాత్సీత్.

వ్యా :- విన్ధ్యప్రదేశ ఇతి :- పురా పూర్వకాలే, విన్ధ్యస్య విన్ధ్య నామ్నః పర్వతస్య ప్రదేశే స్థలే, విన్ధ్యపర్వత ప్రా_న్తదేశ ఇత్యర్థః, చఞ్చన్నామ్నీ నదీ కాచన సరిత్, తస్యాఃతటే తీరే, క్వచిత్ కుత్ర చిద్భాగే, సంశ్రితానాం ఆశ్రితానాం జనానాం కల్పతరు రితి గ్రామః

సంవసథః అస్తి, తత్ర తస్మిన్గ్రామే, తప ఏవధనం విత్తం యస్యసః తపస్వీ, మహేశ్వర ఇతి ఆఖ్యా నామధేయం యస్యసః, "ఆఖ్యాహ్వే అభిధానంచ నామధేయంచ నామచ" ఇత్యమరః. బ్రాహ్మణానాం రాట్ రాజా, బ్రాహ్మణ ప్రభురిత్యర్థః. అవాత్సీత్ ఉవాస. వస నివాసే ఇతి ధాతోర్లుజ్.

పురా విన్ధ్యపర్వత ప్రదేశే చఞ్చన్నదీతీరే సంశ్రితకల్ప ఇతి నామ్నా ప్రసిద్ధః కశ్చి ద్గ్రామ ఆసీత్. తత్ర తపోధనో మహేశ్వ రాఖ్యః బ్రాహ్మణ ప్రభు రువాస.

తా॥ వింధ్యపర్వత ప్రాంతమునం జంచన్నది యను పేర నొక నది కలదు. వానియొద్దున నొకచోట సంశ్రితకల్పమను పేరుగల గ్రామ మున్నది. అందుం దపోధనుండైన మహేశ్వరుండను బ్రాహ్మణ ప్రభువు నివసించుచుండెను.

5. యథార్థవా క్సన్నుత దివ్యతేజా
నక్తం దివం పూజిత దేవ దేవః,
పౌరాణికః పూతయశా వదాన్య
స్స దేవభాషా నిపుణః కవీన్ద్రః.

వ్యా:- యథార్థేతి:- సః మహేశ్వరః, యథార్థవాక్ యథా తథవచనః, సత్యవాదీత్యర్థః. సన్నుతం సద్భిః స్తుతం దివ్య ముత్తమం తేజః మహిమా యస్యసః, సజ్జనస్తుతమహిమేత్యర్థః. నక్తంచ దివాచ నక్తం దివం అహర్నిశం, "అచతుర విచతురేత్యాదినా అచ్ప్రత్య యాన్తో నిపాతః, పూజితః ఆరాధితః దేవదేవో మహాదేవో యేన సః. సన్తతశివారాధన తత్పర ఇత్యర్థః, పౌరాణికః పురాణ ప్రవచపటుః, "పురాణం వేత్తి అధీతేవేత్యర్థః. "ఆఖ్యానా[illegible]కేతిహాస పురాణే భ్యశ్చ" ఇతిఠక్ ప్రత్యయః. పూతం,పవిత్రం [illegible]రిః యస్యసః, పుణ్యశ్లోక ఇత్యర్థః. వదాన్యః దాతా, వితరణ [illegible]ర్థః. దేవభాషా యాం అమరభారత్యాం, నిపుణః కుశలః, కవీన్ద్రః కవిశ్రేష్ఠః అభూత్.

తా॥ ఆ మహేశ్వర పండితుఁడు నిత్యసత్యవచనుఁడు సజ్జన సంస్తుత మహిమోపేతుఁడు. సంతత శివారాధన తత్పరుఁడు, చక్కఁగఁ బురాణముల నెఱింగి ప్రవచించు శక్తికలవాఁడు. మంచిదాత, పుణ్యకీర్తి, సంస్కృత భాషలో నిష్ణాతుఁడు. కవులలో శ్రేష్ఠుఁడు

6. ముదా యథాశక్త్యతిథీ నతర్పీత్
సదాఽఽత్మ శిష్యా నశిష త్స్వధర్మమ్
వ్యవీవృతద్రాగపథా ద్విమూఢాన్
స పణ్డిత స్సాధుజనా నభాక్షీత్.

వ్యా:- ముదేతి :- సః- పణ్డితః సుధీర్మహేశ్వరః యథాశక్తి శక్తిమనతిక్రమ్య, ముదా ప్రీత్యా, అతిథీ నాగన్తూన్ అతర్పీత్ అన్నదానాదినా తృప్తానకార్షీత్. "తృప ప్రీణనే" ఇతిధాతోర్లుఙ్, ప్రీణనం తృప్తిః తర్పణాచ, సదా సన్తతం ఆత్మశిష్యాన్ స్వచ్ఛాత్రాన్, స్వధర్మం ఆత్మధర్మం అశిషత్ ఉపదిదేశ శాసు అనుశిష్టౌ ఇతిధాతోర్లుఙ్ "సర్తి శాస్తీత్యఙ్, శాస ఇదఙ్హలోరితీత్వమ్, శాసివసీతి షత్వంచ, విమూఢాన్ మోహాత్మకాన్, అజ్ఞానావృత చిత్తానిత్యర్థః రాగపథాత్ రాగద్వేషాది దుష్టప్రవృత్తిమార్గాత్ వ్యవీవృతత్, నివర్తయామాస, నిపూర్వాత్ వృతువర్తనే ఇతిధాతోర్ణిచిలుఙ్. సాధుజనాన్ సత్పురుషాన్ అభాక్షీత్ అభజత. అసేవతేత్యర్థః, భజ సేవాయామితి ధాతోర్లుఙ్.

తా॥ ఆ మహేశ్వర పండితుఁడు తన శక్తికొలఁది అతిథుల నాదరించి సంతృప్తులఁ గావించుచుండెను, తన శిష్యుల కాత్మధర్మముల నుపదేశించుచుండెను, మూఢులను రాగద్వేషాది దుష్ప్రవృత్తులనుండి మరలించుచుండెను, సజ్జనుల నభిమానించి సేవించుచుండెను,

7. బాల్యం గురో రధ్యయనేన తస్య
స్వభార్యయా యౌవన మిద్ధకీర్తేః,
అవాయి సద్బ్రాహ్మణ శేఖరస్య
వృద్ధత్వ మత్తం తపసా సమస్తమ్,

వ్యా :- బాల్యమితి:- ఇద్ధా ప్రకాశమానా కీర్తిః యశః యస్య తస్య, ప్రసిద్ధ యశస ఇత్యర్థః. సద్బ్రాహ్మణ శేఖరస్య బ్రాహ్మణోత్తమ శిరోమణేః తస్య, మహేశ్వరస్య, సమస్తం బాల్యం వయః సర్వం బాల్య రూపం వయః, గురోః ఆచార్యస్య సకాశాత్ అధ్యయనేన విద్యాభ్యాసేన, సమస్తం యౌవనం వయః. సర్వం తారుణ్యరూపం వయః, స్వభార్యయా స్వకలత్రేణ, సమస్తం వృద్ధత్వం వయః, సర్వం వార్ధక రూపం వయః, తపసా తపోఽనుష్ఠానేన, అన్త మనాయి అన్తమనీయత, నీ ప్రాపణే ఇతి ధాతోః కర్మణి లుఙ్.

స మహేశ్వర పణ్డితః విద్యాభ్యసనేన సర్వం బాల్యం, స్వభార్యా సుఖానుభవేన సర్వం యౌవనం, తపోఽనుష్ఠానేన సర్వం వార్ధకం వయశ్చ అన్తమనైషీత్.

తా॥ ఆ మహేశ్వర పండితుడు, గురువులకడ విద్యాభ్యాసము చేతనే బాల్యమును గడపెను. తన భార్యవలన సుఖముల ననుభవించుచు యౌవనమునంతను దాటించెను. తపమును గావించుకొనుచు ముసలి తనమును వెళ్ళించెను. తన వయస్సునంత నతఁడీ తీరున గడపెను.

8. తం తస్య పత్నీ సుదతీ ప్రశాన్తా
మహాకులీనా కమనీయనేత్రా
సమ్పూర్ణ జైవాతృక బిమ్బవక్త్రా
శతహ్రదా మేఘ మివాన్వసార్షీత్.

వ్యా :- తమితి :- శోభనాః దన్తాః యస్యాస్సా సుదతీ, తరుణీ త్యర్థః "వయసి దన్తస్యదతృ" ఇత్యనేన బహువ్రీహౌ దన్తశబ్దస్య దతృ ఆదేశః, ప్రశాన్తా శాన్తస్వభావా, మహాకులీనా ఉత్తమవంశసఞ్జాతా, కమనీయనేత్రా సున్దరనయనా, సమ్పూర్ణం యత్ జైవాతృకస్య చన్ద్రస్య బిమ్బం మణ్డలం తద్వత్ వక్త్రం ముఖం యస్యాస్సా, "అబ్జో జైవాతృకస్సోమ" ఇత్యమరః. తస్య మహేశ్వరస్య పత్నీ భార్యా, శతహ్రదా విద్యుత్, "శమ్పాశతహ్రదా హ్రాదినీ" త్యమరః మేఘమివ

ఉమ్బుదమివ, తం పతిం మహేశ్వరం అన్వసార్షీత్ అనుససార. సృ గతావితి ధాతోర్లుఙ్. ఉపమాలఙ్కారః.

యథా విద్యుదమ్బుదమనుసరతి తథా సా సుదతీ స్వభర్తా రమనుససారేతి భావః.

తా॥ ఆ మహేశ్వర పండితుని భార్య మిక్కిలి చక్కని పలువరుసగల యువతి. శాంతస్వభావ. సత్కులమున బుట్టినది. అందమైన కన్నులతోడ బున్నమచందురుని వంటి మోమునొప్పుచు నామె మేఘముననుసరించి మెఱుపుతీగ యున్నట్లు, నిత్యము తన పతి ననుసరించియే యుండును.

9. భర్త్రా యథా సా కథితం పురాణం
శ్రుత్వైకశ్చ్ఛ్చైక తథైవ వక్తుమ్
ప్రశస్త బుద్ధి స్తపనీయ గాత్రా
ప్రియంవదా సజ్జన కీర్తనీయా.

వ్యా :- భర్త్రేతి :- ప్రశస్తా శ్లాఘ్యా బుద్ధిః మతిః యస్యాస్సా సూక్ష్మబుద్ధిరిత్యర్థః తపనీయం కాఞ్చనమివ గాత్రం శరీరం యస్యాస్సా కనకాంగీత్యర్థః. "తపనీయం జాతరూపం గాఙ్గేయం భర్మకర్బుర" మి త్యమరః. ప్రియంవదతీతి ప్రియంవదా మధురభాషిణీ. సజ్జనైః సత్పురుషైః కీర్తనీయా స్తవనీయా, సా మహేశ్వరపత్నీ, భర్త్రా స్వపతినా యథా యద్వత్, కథితం ఉక్తం, పురాణం శ్రుత్వా తథైవ, తద్వత్ ద్రాక్ వక్తుం కథితుం, అశకత్ సమర్థా అభవత్, శక మర్షణ ఇతిధాతోః పుషాదిత్వాత్, పుషాదిద్యుతాదీత్యాదినా అఙ్. అథవా శక్లృ ఇత్యస్మా ద్గణపఠితాత్ లుఙ్. ఇరిదిత్వాదఙ్.

సా మహేశ్వరపత్నీ స్వభర్త్రా కథితం పురాణం శ్రుత్వా యథా భర్తా అకథయత్ తథైవ పునః శీఘ్రం వక్తుం సమర్థా బభూవ. తేనాస్యాః సూక్ష్మబుద్ధిత్వం సూచ్యతే.

తా॥ ఆ మహేశ్వర పండితుని భార్య మంచి బుద్ధిమంతురాలు. బంగారువంటి దేహచ్ఛాయగలది. ప్రియంవద. సత్పురుషులామె యోగ్యతను గొనియాడుచుందురు. ఆమె తనభర్త చెప్పు పురాణ శ్రవణము విని. యుక్తి మారల నా పురాణము నతివేగముగఁ జెప్పఁజాలును. ఆమె సూక్ష్మగ్రాహిణి.

10. తౌ దమ్పతీ నిర్మలశీలయుక్తౌ
పృవృద్ధ సన్తాన యశో విశాలౌ,
సుఖేషు దుఃఖేషు సమానచిత్తౌ
వభ్రాజి తాభ్యాం ధరణీ చిరాయ.

వ్యా:- తావితి :- తౌ దమ్పతీ జాయాపతీ, నిర్మలేన రాగద్వేషాదిమలశూన్యేన శీలేన స్వభావేన, యుక్తౌ సహితౌ, పృవృద్ధాభ్యాం సన్తాన యశోభ్యాం అపత్యకీర్తిభ్యాం విశాలౌ పరిపూర్ణౌ, సుఖేషు దుఃఖేషు సుఖదుఃఖాద్యవస్థాసు సమానం తుల్యం చిత్తంస్వాన్తం యయోస్తౌ, తుల్యశీలా విత్యర్థః. ఆస్తామ్. తాభ్యాం తాదృశ దమ్పతీభ్యాం, ధరణీ ధరిత్రీ, చిరాయ చిరంకాలం, "చిరాయ, చిరరాత్రాయ చిరస్యాద్యాశ్చిరార్థకాః" ఇత్యమరః అభ్రాజి ప్రకాశితాబభూవ. తౌ చిరంతస్థతు రితి భావః.

తా॥ ఆ భార్యాభర్త లిరువురును నిర్మలచిత్తులు. వారి సంతానము వారి కీర్తియును దినదినాభివృద్ధి నందుచుండెను. వారిరువురును సుఖదుఃఖాద్యవస్థలందేకచిత్తులై మెలఁగుచుండిరి. వారిచేఁ జిరకాలము భూమి యలంకరింపఁబడెను. చిరకాలము భూమండలమున కలంకారముగ వారు జీవించిరని భావము.

11. పుణ్యాత్మనో స్సద్గృహిణో స్తయోరు
తథాత్మనిష్ఠః పరదేవతాంశః,

పుత్రేషు తం బాలకవేషయుక్తం
ముదా దివౌకోనివహోఽవవర్ణత్.

వ్యా:- పుణాత్మనోరితి :- పుణ్యౌ పవిత్రౌ ఆత్మా మనః యయో స్తయోః, సద్గృహిణోః సత్కుటుమ్బినోః. తయో ర్దమ్పత్యోః, పుత్త్రేషు సూనుషు, కనిష్ఠః అన్తిమః పుత్త్రః, పరదేవతాయాః పర మాత్మనః, అంశః భాగస్సన్, ఉదభూత్ సమజని. బాలకవేషయుక్తం శిశుత్వమాపన్నం, తం మహేశ్వరకుమారం ద్యౌః స్వర్గః ఓకః నివాస స్థానం యేషాం తే దివౌకసః, దేవాః, తేషాం నివహాః సమూహాః, ముదా ప్రీత్యా అవవర్ణత్ వర్ణయామాస, వర్ణ వర్ణక్రియా విస్తారగుణ వచనేష్వితిధాతోః శ్చురాదిణ్యన్తాల్లఙ్.

తా॥ పుణ్యాత్ములు నాదర్శగృహస్థులు నగు నా దంపతుల పుత్త్రులలోఁ జివరివాఁడు పరదేవతాంశచే జన్మించెను, బాలక రూప ముతోనున్న యా భగవంతునిఁ గాంచి, దేవగణము పరమానంద భరి తమై స్తుతింపనారంభించెను.

12. ప్రభో మహాదేవ దయామయేశ
త్వం లీలయేత్థం జగతీం తనిత్వా,
శ్రుత్వా భణిత్వాఽఖిలభూతకర్మ
స్వమాయయా క్రీడసి నిర్గుణోఽపి.

వ్యా :- ప్రభో ఇతి :- ప్రభవతీతి ప్రభుః తత్సమ్బుద్ధౌ హే ప్రభో సర్వసమర్థ! మహాదేవ దేవతావరిష్ఠ! దయామయ దయాస్వ రూప! ఈశ పరమేశ్వర! త్వం భవాన్, నిర్గుణోపి సత్త్వాదిగుణరహి తోఽపి, లీలయా విలాసరూపయా, స్వమాయయా భవన్మాయాశక్త్యా, ఇత్థం ఏవం, జగతీం భూమిం తనిత్వా విస్తృతాం కృత్వా, శ్రుత్వా వేదాది విద్యయా, అఖిలభూతకర్మ సర్వప్రాణి సాధారణం కర్మవిశేషం భణిత్వా ఉక్త్వా, క్రీడసి ఖేలసి.

